15-08Pg1fB VJA_15-08Pg1fB.qxd 8/14/2025 11:58 PM Page 1




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ

: fb.com/vaartha Digital




Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

15-8-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 195 పేజీలు: 12 వెల: 6.50



15-08pg2exHMNWJQERC_15-08pg2exHMNWJQERC.qxd 8/15/2025 12:35 AM Page 1





రంగురంగుల విద్యుత్తు దీపాలంకరణతో వెలుగిపోతున్న సచివాలయ భవనాలు

## విద్యుత్తు దీపాలంకరణతో దేదీప్యమానంగా వెలిగిపోతున్న సచివాలయం, అసెంబ్లీ భవనాలు

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అమరావతిలోని సచివాలయం, శాసన,శాసనమండలి భవనాలు రంగు రంగుల దీపాల అలంకరించారు. అలంకరణతో దేదీప్యమానంగా వెలిగిపోతున్నాయి.శుక్రవారం అసెంబ్లీ ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నారు.ఈ శాసనసభ ప్రాంగణం వద్ద స్పీకరు అయ్యన్నపాత్రుడు, శాసనమండలి ప్రాంగణం వద్ద మండలి చైర్మన్ మోషన్‌రాజు జాతీయ పతాకాలను ఆవిష్కరిస్తారు.

## ఆ 65 లక్షల మంది ఓటర్ల జాబితా వెల్లడించండి

**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** బీహార్‌లో ఓటర్ల ప్రత్యేక సవరణకు సంబంధించిన వివాదంపై ఎన్నికల కమిషన్ సుప్రీంకోర్టుకు గురువారం తన వాదలను సమర్పించింది. నిర్ణయాలు తీసుకునే అధికారం తమకు ఉందని ఇసి పేర్కొంది. చనిపోయిన, వలస వచ్చిన, బదిలీ అయిన ఓటర్ల జాబితాను సుప్రీంకోర్టుతో పంచుకునేందుకు ఇసి అంగీకరించింది. ఈ సందర్భంగా ఈ నెల 19 వరకు ఓటర్ల జాబితా నుంచి తొలగించబడిన 65లక్షల మంది ఓటర్ల గుర్తింపును బహిర్గతం చేయాలని సుప్రీంకోర్టు ఇసి ఆదేశించింది. ఈనెల 22 నాటికి సమ్మతి నివేదికను సమర్పించాలని సూచించింది. విచారణ సందర్భంగా రాజకీయ ద్వేషపూరిత వాతావరణంలో పని చేస్తున్నప్పటికీ వివాదాస్పదం కానీ నిర్ణయం ఏదీ లేదని ఇసి పేర్కొంది. రాజకీయ పార్టీల మధ్య సంఘర్షణలో చిక్కుకున్నామని వారు గెలిస్తే ఈవీఎంలు మంచివని అంటారని లేకపోతే నిందలు వేస్తారని ఆరోపించింది.

ఓటర్ల ప్రత్యేక సవరణ నేపథ్యంలో బీహార్‌లో దాదాపు 6.5కోట్ల మంది ఎలాంటి పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని ఎన్నికల సంఘం తెలిపింది. అయితే, చనిపోయిన, వలసవచ్చిన, బదిలీ ఓటర్ల వివరాలను ఎందుకు చెప్పడం లేదని ఇసిని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. డిస్ప్లే బోర్డులు, వెబ్‌సైట్‌లో ఈ పేర్లను ఎందుకు అందుబాటులో ఉంచలేదని నిలదీసింది. దాంతో బాధితులు 30 రోజుల్లో దిద్దుబాటు చర్యలు తీసుకునేందుకు వీలుంటుందని చనిపోయిన, బదిలీ అయిన, వలస వెళ్లిన వ్యక్తుల జాబితాను రాజకీయ పార్టీలకు ఇచ్చామని ఈసీ సర్వోన్నత న్యాయసానికి తెలిపింది. దీనికి న్యాయస్థానం స్పందిస్తూ పౌరుల హక్కులు రాజకీయ పార్టీల కార్యకర్తలపై ఆధారపడి ఉండకూడదని తాము కోరుకుంటున్నామని పేర్కొంది. డిస్ప్లే బోర్డులు, వెబ్‌సైట్‌లో పేర్లను ప్రదర్శించడం వల్ల అనుకోకుండా జరిగిన తప్పులను సరిదిద్దుకునే అవకాశం లభిస్తుందని.. ఈ విషయంలో సదరు ఓటర్ల కోసం పబ్లిక్ నోటీసు జారీ చేసే విషయాన్ని పరిశీలించాలని ఇసికి సూచించింది.

## రాష్ట్రపతి పోలీసు మెడల్‌కు ఎంపికైన సీమ రైల్వే ఎఎస్‌సి రాజగోపాల్‌రెడ్డి



**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 14,ప్రభాతవార్త:** రాయలసీమకే తలమానికమైన గుంతకల్లు డివిజన్ పరిధిలోని రేణిగుంట రైల్వేరక్షక దళం సహాయ సెక్యూరిటీ కమిషనరుగా పనిచేస్తున్న కె రాజగోపాల్‌రెడ్డి విశిష్ట సేవలకు గుర్తింపుగా ప్రతిష్టాత్మకమైన రాష్ట్రపతి పోలీసు మెడలకు ఎంపికయ్యారు. భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో సమర్థవంతంగా, అంకితభావంతో పనిచేస్తున్న ఆయన అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా కేంద్రప్రభుత్వం రాష్ట్రపతి పోలీసు మెడల్‌కు ఎంపిక చేసింది. కోసావో, దక్షిణ సూడాన్‌లలో ఐక్యరాజ్య సమితి శాంతి స్థాపన యంత్రాంగానికి భారతదేశం నుంచి పోలీసు సలహాదారుగా ప్రాతినిధ్యం వహించారు. 2012లోసైతం ప్రతిభావంతమైన విశిష్ట సేవలందించినందుకు ఇండియన్ పోలీసు మెడల్‌తో పాటు ఐక్యరాజ్యసమితి నుండి 4శాంతి స్థాపన పతకాలు, రైల్వే మంత్రి, ఆర్‌పిఎఫ్ డైరెక్టర్ జనరల్, జనరల్ మేనేజర్ ప్రతిభా పురస్కారాలను ఆయన అందుకున్నారు.

## 'ఆపరేషన్ సిందూర్' చరిత్రాత్మకం

>> సామర్థంతో సరిహద్దు ఆవల ఉన్న ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాయి. ఉగ్రవాదంపై మానవాళి చేస్తున్న పోరాటంలో ఆపరేషన్ సిందూర్ చరిత్రలో నిలిచిపోతుందని రాష్ట్రపతి వివరించారు. భారత్ తన పౌరుల రక్షణ విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ వెనుకాడబోదని ఆమె తేల్చిచెప్పారు. మేము ఎప్పుడూ దురాక్రమణకు పాల్పడము, కానీ మా పౌరులను కాపాడుకోవడానికి, ప్రతీకారం తీర్చుకోవడానికి ఏమాత్రం వెనుకాడబోమన్న ధృఢనిర్ణయాన్ని ప్రపంచం గుర్తించిందని ముర్ము పేర్కొన్నారు. ఈ విషయాన్ని వివిధ దేశాలకు వివరించడంలో పార్లమెంటరీ ప్రతినిధి బృందాలు కీలక పాత్ర పోషించాయని, ఇది దేశ ఐక్యతకు నిదర్శనమని ప్రశంసించారు. రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' సాధించిన పురోగతికి ఆపరేషన్ సిందూర్ ఒక పరీక్షలా నిలిచిందని రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. దేశంలో తయారీ రంగం కీలక స్థాయికి చేరుకుంది. భద్రతా అవసరాల్లో చాలా వరకు మనం స్వయం సమృద్ధి సాధించామని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రస్తావిస్తూ, డిజిటల్ చెల్లింపులు, పట్టణ మౌలిక వసతులు, వ్యవసాయ సంస్కరణల్లో దేశం సాధించిన ప్రగతిని అభినందించారు. అమృత్ వంటి పథకాలు, 4జీ కనెక్టివిటీ విస్తరణ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజల జీవితాలను మెరుగుపరిచాయని అన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, భూమి, నదులు, పర్వతాలు, జీవరాశులతో మన సంబంధాన్ని పునర్నిర్వచించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రసంగం చివరలో సైనికులు, పోలీసులు, ప్రభుత్వ ఉద్యోగులు, న్యాయవ్యవస్థ సభ్యులు, దౌత్యవేత్తలు, ప్రవాస భారతీయులకు ఆమె స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముంచెత్తిన వాన

>> దంతో నాలుగు ఇళ్లు దెబ్బతిన్నాయి. ఇల్లు కూలిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. కొండ ప్రాంతంలో శ్రీనివాసరావు అనే వ్యక్తి ఇల్లు రక్షణ గోడ కూలడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ పరిణామాల నడుమ రాగల 24 గంటల్లో తూర్పు గోదావరి, గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలు మరియు యానాం ప్రాంతాలల్లో ఆకస్మిక వరదల ప్రమాద సూచికను భారత వాతావరణ శాఖ సూచిస్తోంది. బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం రేపు బలపడి అల్పపీడనంగా మారే అవకాశం కనిపిస్తోంది. ప్రస్తుతం పశ్చిమ మధ్య వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం స్థిరంగా కొనసాగుతోంది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా ఉత్తరాంధ్ర ఒడిశా వైపు కదిలి అవకాశం ఉందని విశాఖ వాతావరణ శాఖ అధికారి జగన్నాథ కుమార్ చెప్పున్నారు. రాగల వారం పాటు కోస్తాంధ్రలో వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పున్నారు. ఈ రోజు శ్రీకాకుళం, మన్యం, అల్లూరి, విజయనగరం, నంద్యాల, పల్నాడులకు ఎల్లో ఎలెర్ట్ జారీ చేసారు. గడిచిన 24 గంటల్లో ఏలూరులో 22 సెం.మీ, ముమ్మిడివరం 18, అమలాపురంలో 13 సెం.మీ అత్యధిక వర్షపాతం నమోదైంది. కళింగపట్నం, విశాఖ, కాకినాడ, మచిలీపట్నం పోర్టుల్లో స్థానిక ప్రమాద సూచిక ఎగురవేసినట్లు చెప్పారు. దక్షిణ ఒడిశాఉత్తర ఆంధ్రప్రదేశ్ మీదుగా పశ్చిమవాయువ్య దిశగా కదిలే అవకాశం ఉంది. సగటు సముద్ర మట్టం వద్ద రుతుపవన ద్రోణి బికనీర్, బనస్థలి, గుణ, దామోలి, బిలాస్‌పూర్, కళింగపట్నం గుండా వెళుతుంది. దీని ప్రభావంతో ఉత్తర కోస్తా, యానాం, దక్షిణ కోస్తా ప్రాంతాలలో భారీ నుండి అతి భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. రాయలసీమలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉంది. మరోవైపు అల్పపీడనం గమనం దిశగా రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ సన్నాహాలు చేసుకుంటుంది. పొన్నూరు నియోజకవర్గంలోనూ వర్షం వణికించింది. పొన్నూరు ఆర్టీసీ డిపో వద్ద మోకాళ్ల లోతు నీరు నిలిచింది. నారాకోడూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిసరాలు నీట మునిగాయి. వర్షాలకు యంత్రాంగమంతా అప్రమత్తంగా ఉండాలని, పంట నష్టం నివేదికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి టెలీ కాన్ఫరెన్స్‌లో అధికారులను ఆదేశించారు.

బాపట్ల జిల్లాలోనూ విస్తారంగావర్షాలు కురిశాయి. చీరాల, వేటపాలెం, చినగంజాం, పర్చూరు, కారంచేడుల్లో రెండ్రోజులుగా వానలు దంచికొడుతున్నాయి. చీరాలలో ప్రధాన రహదారులు జలమయమై చిరువ్యాపారులు, వాహనదారులు ఇబ్బందిపడ్డారు. కారంచేడులో లోతట్టు కాలనీల్లోకి నీరు చేరింది. భట్టిప్రోలు, కొల్లూరు, వేమూరు మండలాల్లో పొలాలు చెరువులుగా మారాయి. కొమ్మమూరు కాల్వకు భారీగా వరద వచ్చింది. మరో రెండ్రోజులు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ హెచ్చరికతో బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి హై అలర్ట్ ప్రకటించారు. పల్నాడు జిల్లాలోనూ కుండపోత వాన కుమ్మేసింది. గురజాల నియోజకవర్గంలో నక్కల వాగు పోటెత్తుతోంది. పెదకూరపాడు నియోజకవర్గంలో వాగులు, వంకలు పొంగి పొర్లాయి. పరసగుంటూరు మార్గంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సత్తెనపల్లిఅమరావతి మార్గంలో రాకపోకలకు ఇబ్బంది కలిగింది. పెదకూరపాడుఅబ్బరాజుపాలెం మధ్య కోల్డ్ స్టోరేజ్ సమీపంలో నీటి ప్రవాహానికి బైక్‌పై వెళ్తున్న ఇద్దరు యువకులు కొట్టుకుపోగా పోలీసులు కాపాడారు.

విజయవాడలోనూ వర్షం బీభత్సం సృష్టించింది. అనేక రహదారులపై వరద పారింది. కొన్నిచోట్ల ద్విచక్రవాహనాలు మునిగాయి. 2 అడుగులకుపైగా నీరు నిలిచి వాహనదారులు ఇబ్బందిపడ్డారు. కొంతమంది వాహనాలను తోసుకుంటూ వెళ్లాల్సి వచ్చింది. ముంపు ప్రాంతాల్లో విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర పర్యటించారు. వరద నీటిని ఎప్పటికప్పుడూ క్లియర్ చేయాలని సిబ్బందికి ఆదేశాలిచ్చారు.

ఎన్టీఆర్ జిల్లా నందిగామ రెవెన్యూ డివిజన పరిధిలోని 7 మండలాల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు పడుతున్నాయి. రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో సహాయ చర్యల కోసం ఆర్డీవో బాలకృష్ణ కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. కృష్ణా నది పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు. జగ్గయ్యపేట, చందర్లపాడు, కంచికచర్ల మండలాల పరిధిలో అధికారులు అప్రమత్తమయ్యారు. నందిగామ మండలం దాములూరు వద్ద వైరా ఏరు పోటెత్తింది. దీంతో రాకపోకలు నిలిపివేశారు. మునేరు పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. భారీ వర్షాలకు రాజధాని కోసం కొత్తగా ఆమోదించిన పెద్దమద్దూరు, ప్రతిపాదిత మోతడక, నిడుముక్కల ప్రాంతాల్లో వాగులు పొంగుతున్నాయి. జాతీయ రహదారిపై కాజ టోల్‌గేట్ వద్ద నీరు నిలిచి రాకపోకలు తీవ్ర అంతరాయం కలిగింది. ఉండవల్లిలో వరిపొలాలు నీటమునిగాయి. కుంచనపల్లి వద్ద పొలాల్లోపెద్దఎత్తున నీరు నిలిచి ఆకుకూరలు, పంటలు దెబ్బతినే ప్రమాదం ఉంది. అమరావతి రాజధాని నగరంలో జిఎడి టవర్ల ర్యాఫ్టుల్లో రెండు వర్షపునీటితో నిండాయి.



ముప్వన్నెల జెండా రంగుల విద్యుత్ కాంతులతో పరుగులు తీస్తున్న కృష్ణమ్మ

## విద్యుత్ కాంతులతో కళకళలాడుతున్న నాగార్జునసాగర్

### 26 క్రస్టు గేట్ల ద్వారా నీరు దిగువకు విడుదల

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఆగస్టు 14:** నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతుంది ఈ అద్భుత దృశ్యాలను చూసేందుకు సందర్శకులు భారీగా తరలివస్తున్నారు,గురువారం రాత్రి ప్రాజెక్టుకు ముప్వన్నెల జెండా రంగుల విద్యుత్ కాంతుల వెలుగుల్లో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది,ఈ అద్భుత దృశ్యాలను చూసి తిలకిస్తున్న పర్యాటకులు సాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది,ఇన్ ఫ్లో 172590క్యూసెక్కులుగా ఉంది,ప్రాజెక్ట్ అధికారులు ప్రధాన డ్యాం26 రేడియల్ క్రస్ట్ ఐదు అడుగుల మేర ఎత్తి 2,02,956 క్యూసెక్కుల నీటిని దిగువకు విడదలచేస్తున్నారు.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,కాగా ప్రస్తుత నీటిమట్టం 587.20 అడుగులకు చేరుకుంది.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 305.6838,టీఎంసీల నీరు నిల్వ ఉంది.సాగర్ నుంచి కుడికాల్వ ద్వారా 1,540,క్యూసెక్కులు,మెయిన్ పవర్ హౌస్ ద్వారా29,516 క్యూసెక్కులు,క్రస్ట్ గేట్లు ద్వారా20,3502 క్యూసెక్కులుఎస్ఎల్‌బీసీద్వారా2,400 క్యూసెక్కులు మొత్తం నీటి విడుదల 2,35,925 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టు నుంచి దివ్వకు విడుదలవుతుంది.

## పులివెందుల, ఒంటిమిట్ట టిడిపికే

>> 7638 ఓట్లు పోలుకాగ టిడిపి అభ్యర్థి మారెడ్డి లతారెడ్డికి 6716 ఓట్లు దక్కగా వైఎస్సార్సీ అభ్యర్థి హేమంత్‌రెడ్డికి కేవలం 683 ఓట్లు మాత్రమే దక్కాయి. ఒంటిమిట్టలో టిడిపి అభ్యర్థి 6267 ఓట్ల మెజార్టీతో విజయం సాధించగా టిడిపి అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డికి 12780, వైసిపి అభ్యర్థి ఇరగంరెడ్డి సుబ్బారెడ్డికి 6513 ఓట్లు వచ్చాయి. ఇదొక సాధారణ ఎన్నికల కంటే ముందు జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటిసారి పులివెందులలో టిడిపి మెజార్టీ వచ్చాయి. అయితే వైఎస్సార్సీ పెద్దగా పట్టించుకోలేదు. అనంతరం జరిగిన శాసనసభ ఎన్నికల్లో కడప జిల్లాలో 7 స్థానాల్లో టిడిపి విజయం సాధించగా, 3 సీట్లతో వైఎస్సార్సీ సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ప్రస్తుతం జరిగిన జడ్‌పిటిసి ఉప ఎన్నికల్లో తెలుగుదేశం రెండు చోట్ల గెలుపొందడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలేస్తోంది. ఒంటిమిట్టలో 30 ఏళ్ల చరిత్రకు తిరగరాశారు. ఇక్కడి ఎన్నికను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఒంటిమిట్టను ఒంటిచేత్తో గెలిపించారు. వైఎస్సార్సీ కోటను బద్దలు కొట్టి దేశం జెండాను ఎగురవేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి ఓడిపోయినప్పటికి నియోజకవర్గంలో వైఎస్సార్సీకి గెట్టి పట్టున్న ఒంటిమిట్టలో పాగా వేసి మంత్రి మండిపల్లి తన సత్తా చాటారు. 2014, 2019 మధ్యలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కూడా పులివెందుల నియోజకవర్గంలో అన్ని జడ్‌పిటిసి, ఎంపిపి స్థానాలను ఆ పార్టీ గెలుచుకుని పట్టు నిలుపుకుంది. ఈసారి మాత్రం ఫలితాలు అందుకు భిన్నంగా రావడంతో వైకాపా నేతలు ఢీలా పడ్డారు. ఎన్నికలు ఏకపక్షంగా జరిగాయని ముఖ్యంగా పోలీసులు టిడిపికి కొమ్ము కాశారని సాక్షాత్తు డిఐజి కోయ ప్రవీణ్‌పైనే జగన్‌మోహన్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. గత వైఎస్సార్సీ జమానాలో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఏ విధంగా జరిగాయో ఒకసారి గుర్తుతెచ్చుకోవాలని మంత్రులు సవిత, రాంప్రసాద్‌రెడ్డిలు జగన్‌కు కౌంటర్ ఇచ్చారు.

## పోలీసు అధికారులకు రాష్ట్రపతి పతకాలు

>> కృష్ణ గండెం,హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు బొడ్డు.,ఎస్ఐ సీతారామరాజు, ఎఎస్ఐ చంద్రశేఖర్ పెద్దిరెడ్డి,ఎఎస్ఐ నాగమల్లేశ్వరరావు విస్సారపు, ఎఎస్ఐ వెంకట రామశర్మ బుర్రా,ఎఎస్ఐ ఉస్మాన్‌ఘనీఖాన్ నయిబ్, ఎస్ఐలు గోపాల్ కరువా, కోటేశ్ కట్టకోట, ఎఎస్ఐలు నాగేశ్వరరావు దొమ్మేటి, సీతారామంజనేయులు పామర్తి, నాగబాబు కొప్పిశెట్టి,హెడ్ కానిస్టేబుళ్ళు గోపాలకృష్ణ గుబ్బాల, సురేష్‌కుమార్ మురుగేషన్,ధనం గడ్డలకు ఉత్తమ ప్రతిభా సేవ పతకాలు లభించాయి. కరెక్షనల్ సర్వీసు పతకాలు డిప్యూటీ డీఐజీ డాక్టర్ వరప్రసాద్ మామిళ్ళపల్లి. చీఫ్ హెడ్ వార్డెర్ రవికుమార్ కరణం,హెడ్ వార్డర్ వీరవెంకటసత్యనారాయణ తలపర్తికి లభించాయి.

## మహిళలకు 'ఉచిత బస్సు' నేటినుంచి ఆరంభం

**విజయవాడఆగస్టు 14,ప్రభాతవార్తప్రతినిధి:** సూపర్ సిక్స్ పథకాల అమలు కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం పరిపూర్ణం చేస్తోంది. ఈ క్రమంలో మరో సూపర్ సిక్స్ పథకం అమలుకు సిద్ధమైంది. స్వాతంత్ర్య దినోత్సవం నాడు మహిళలకు ప్రయాణ ఖర్చుల భారం నుంచి విముక్తి కల్పిస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించే పథకాన్ని స్త్రీ శక్తి పేరుతో ఆగస్టు 15న ప్రారంభిస్తోంది. ఈమేరకు శుక్రవారం స్త్రీ శక్తి పథకాన్ని సిఎం చంద్రబాబు విజయవాడ పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లో కూటమి నేతలతో కలిసి ప్రారంభించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐదు రకాల బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి అనుమతిస్తూ ఈ పథకాన్ని ప్రారంభించడం ద్వారా సూపర్ సిక్స్ పథకంలోని మరో ముఖ్యమైన పథకాన్ని అమల్లోకి తెచ్చినట్టు అవుతుంది. ఈ మేరకు రవాణ శాఖ, ఆర్టీసీ సిద్ధమైంది. బస్సుల్లో ప్రయాణించే మహిళలకు జీరో ఫేర్ టిక్కెట్లు ఇవ్వడానికి అవసరమైన సాఫ్ట్ వేర్ కూడా సిద్ధం చేసింది. పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్, మెట్రో ఎక్స్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసే వెసులుబాటు మహిళలకు ప్రభుత్వం కల్పించింది. ఉచిత బస్సు ప్రయాణాన్ని రాష్ట్రంలోని సుమారు 2.62 కోట్లమంది మహిళలు వినియోగించుకోవచ్చు. ఆర్టీసీ పరిధిలో మొత్తంగా 11,449 బస్సులు ఉంటే.. అందులో 74శాతం బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. ఈ ఉచిత ప్రయాణాన్ని ట్రాన్స్ జెండర్లకు కూడా వర్తింప చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

**మహిళలకు తగ్గనున్న ప్రయాణ ఖర్చులు..**

ప్రభుత్వ అంచనా ప్రకారం మహిళలు వివిధ బస్సుల్లో వారానికి నాలుగు సార్లు సరాసరి ప్రయాణిస్తారు. ఇక ఉద్యోగాలు చేసే మహిళలైతే రోజు వారీ ప్రయాణిస్తారు. దీని నిమిత్తం నెలకు ఒక్కో మహిళకు సుమారుగా రూ.1000 నుంచి రూ.3000 వరకు ఖర్చు అవుతుంది. ముందుగా కేవలం సిటీ, పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు బస్సుల్లో మాత్రమే స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేయాలనే ప్రతిపాదనలు వచ్చినా.. బస్సులో ప్రయాణించే ప్రతి పేద, మధ్య తరగతి, సామాన్య మహిళకు ప్రయాణ ఖర్చు తగ్గించాలి, దూర ప్రయాణాలకు అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో కూడా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం కోసం సుమారుగా రూ. 1942 కోట్ల భారం రాష్ట్ర ప్రభుత్వంపై పడనుంది. ఈ మొత్తాన్ని ప్రభుత్వం ఆర్టీసికి చెల్లిస్తుంది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో ఈ మొత్తం భరించడం కష్టమే అయినా.. మహిళలకు ఆర్థికంగా కొంత వెసులుబాటు కల్గించేలా ఉంటుందని ప్రభుత్వం ఈ పథకం అమలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీని ద్వారా ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో కీలకమైన హామీని నెరవేర్చినట్టు అయింది. ప్రయాణికులు రాష్ట్ర వాసులు అయ్యుండాలి. ఓటర్ ఐడీ, ఆధార్, రేషన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్ సహా ఇలాంటివి కండక్టర్లకు చూపించి ఉచిత ప్రయాణం చెయ్యవచ్చు. నాన్‌స్టాప్‌లు, సూపర్ లగ్జరీలు, ఏసీ బస్సులు, ఘాట్ రూట్లలో తిరిగే సర్వీసుల్లో ఉచిత ప్రయాణం వర్తించదు.

## పులివెందుల, ఒంటిమిట్టలో జడ్పిటిసి ఉపఎన్నికల రీపోలింగ్‌పై దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** పులివెందుల, ఒంటిమిట్టలో జడ్పీటీసీ ఉప ఎన్నికలకు సంబంధించిన వైఎస్సార్సీ దాఖలు చేసిన లంచ్‌మోషన్ పిటిషన్‌ను గురువారం హైకోర్టు కొట్టి వేసింది. పులివెందులలో15, ఒంటిమిట్టలోని30 జడ్పీటీసీ పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ నిర్వహించాలంటూ ఏపీ హైకోర్టులో వైసీపీ పిటిషన్ దాఖలు చేసిది. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. ఆ పిటిషన్‌ను కొట్టివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉపఎన్నిక రీపోలింగ్ అంశంపై ఎన్నికల సంఘం (ఇసి) నిర్ణయం తీసుకుంటుందని స్పష్టంచేసింది. అయితే ఇసి నిర్ణయాల్లో తాము జోక్యం చేసుకోలేమని పేర్కొంది. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీలకు ఉపఎన్నికను ఆగస్టు 12వ తేదీన నిర్వహించారు. ఈ ఎన్నికల్లో పులివెందుల టీడీపీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి 6,035 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అలాగే ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి 6,267 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు.

## స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన డి. సిఎం పవన్

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** స్వాతంత్ర్య దినోత్సవానికి సన్నద్ధమైన దేశ ప్రజలందరికీ డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగాల పునాదులపై నిర్మితమైన స్వతంత్ర ప్రజాస్వామ్య సౌధం మన దేశమని కొనియాడారు. మువ్వన్నెల జెండా సగర్వంగా రెపరెపలాడుతోందంటే ఆ త్యాగధనుల ఆత్మార్పణల ఫలితమే అని గుర్తు చేశారు. ఆ మేరకు ఆయన కార్యాలయం నుంచి ఒక ప్రకటన వెలువడింది.దేశ ఐక్యత, శాంతిసౌభాగ్యాల సాధనలో ప్రతిఒక్కరం భాగస్వాములం కావాలని పవన్ సూచించారు. నుదిటి సింధూరం చూసి కాల్చి చంపేసే ఉగ్రమూకలను తుదముట్టించామని తెలిపారు. వారిని పెంచి పోషిస్తున్న ముష్కరులను అన్ని విధాలుగా కట్టడి చేసే శక్తి సామర్థ్యాలు మనకు ఉన్నాయని ధీమా వ్యక్తం చేశారు.

## విజయవాడలో నేడు ట్రాఫిక్ మళ్లింపు

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సందర్భంగా విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ముస్తాబవుతోంది. వేడుకల సందర్భంగా నగరంలో శుక్రవారం ట్రాఫిక్ మళ్లింపులు చేసినట్లు సీపీ రాజశేఖర్ బాబు తెలిపారు. ఆగస్టు 15న ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయన్నారు. ఉదయం 7 గంటల తర్వాత కంట్రోల్ రూమ్ నుంచి బెంజ్ సర్కిల్ వైపునకు వెళ్ల అన్నీ వాహనములను ఆర్టీసీ వై జంక్షన్ నుంచి ఏలూరు రోడ్ మీదుగా స్వర్ణ ప్యాలస్, దీప్తి సెంటర్ చుట్టుగుంట, గుణదల, రామవరప్పాడు రింగ్ మీదుగా బెంజ్ సర్కిల్ వైపునకు మళ్లిస్తామన్నారు. బెంజ్ సర్కిల్ వైపు నుంచి బందర్ రోడ్ లోనికి వచ్చే వాహనాలను ఫకీర్ గూడెం, స్క్యూ బ్రిడ్జ్, నేతాజీ బ్రిడ్జ్, బస్టాండ్ వైపుకి మళ్లిస్తామని విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు వెల్లడించారు. రెడ్ సర్కిల్ నుంచి ఆర్.టీ.ఏ జంక్షన్, శిఖామణి సెంటర్ నుంచి వెటరినరీ జంక్షన్ వరకు ఏ విధమైన వాహనాలు అనుమతించబడవని స్పష్టం చేశారు. బెంజ్ సర్కిల్ నుంచి డీ.సీ.పీ. బంగ్లా కూడలి వరకు (యం.జీ. రోడ్ నందు )ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆహ్వానితులను మాత్రమే అనుమతిస్తామన్నారు. అలాగే ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆర్.టీ.సీ "వై" జంక్షను నుంచి బెంజ్ సర్కిల్ వైపునకు ఆర్.టీ.సీ బస్సులు అనుమతించబడవని స్పష్టం చేశారు. ఆర్.టీ.సీ. 'వై' జంక్షను నుంచి బందరు రోడ్డు, రూట్ .నెం.5 లో వెళ్లు ఆర్టీసీ సిటీ బస్సులు ఏలూరు రోడ్డు మీదుగా రామవరప్పాడు రింగ్ వరకు వెళ్లి అక్కడనుంచి బెంజ్ సర్కిలు వైపునకు వెళ్తాయని సీపీ రాజశేఖర బాబు తెలిపారు. ఎఎ పాస్ కలిగిన వారు గేట్ నం.3 (ఫుడ్ కోర్ట్) నుంచి ప్రవేశించి అక్కడే నిర్దేశించబడిన స్థలములో వాహనాలు పార్కింగ్ చేయాలనీ సూచించారు.ఏ1, ఏ2 పాస్ కలిగిన వారు గేట్ నం. 4 (మీ సేవ వద్ద ఉన్నది) ద్వారా లోపలికి ప్రవేశించి వారి వాహనములను హ్యాండ్ బాల్ గ్రౌండ్ లో పార్కింగ్ చేసుకోవాలన్నారు. బి1, బి2 పురస్కార గ్రహీతలు వారి కుటుంబ సభ్యులు, పాస్ కలిగిన వారు గేట్ నం. 2 ద్వారా ప్రవేశించి ఫుట్ బాల్ గ్రౌండ్ నందు లేదా స్టేడియంకు ఎదురుగా వున్న ఆర్మ్ డ్ రిజర్వ్ గ్రౌండ్‌లో పార్క్ చేసుకోవాలన్నారు. స్కూల్ విద్యార్థులు, ఇతర ఆహ్వానితులు వాటర్ ట్యాంక్ రోడ్డులోని గేటు నెం.6, 7 ద్వారా ప్రవేశించాలని తెలిపారు. మీడియా, పాత్రికేయులు గేట్ నెం.2 ద్వారా స్టేడియం లోపలికి అనుమతిస్తామన్నారు. వీరు తప్పనిసరిగా ఫోటో, అక్రిడేషన్ కార్డు, ఫోటో ఐడి కలిగిన కార్డ్‌నీ ధరించవలసినదిగా విజ్ఞప్తి చేశారు. పాసులు కలిగిన ఆహ్వానితులు ఉదయం 8 గంటలలోపు స్టేడియం వద్దకు చేరుకోవాలని విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు స్పష్టం చేశారు.

### వారం - వర్జ్యం

15-08-2025,శుక్రవారం
(స్వాతంత్ర్య దినోత్సవం, శ్రీకృష్ణాష్టమి)
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
సప్తమి రా.11.50
అశ్వని ఉ.7.36
వర్జ్యం : సా.4.36-6.06
దు.ఉ.8.24-9.15, 2) మ.12.38-1.29
రాహుకాలం - ఉ.10.30-12.00

### వార్తాఫలం

**మేషం :** ఉద్యోగాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**వృషభం :** రాజకీయ, పారిశ్రామిక రంగాలలోని వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**మిథునం:** ఆకస్మిక ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**కర్కాటకం :** బంధువులు, సోదరులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. వస్తు సేకరణ.

**సింహం:** మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**కన్య :** నూతన పెట్టుబడులకు తగిన ఫలితం దక్కుతుంది. ఆస్తి విషయంలో ఒప్పందాలు కుదురుతాయి.

**తుల :** ఉద్యోగులకు పదోన్నతులు పొందుతారు. నూతన కాంట్రాక్టులు దక్కుతాయి.

**వృశ్చికం:** రాజకీయ, కళారంగాలలోని వారికి విదేశీపర్యటన యోగం.

**ధనుస్సు:** పనులు సకాలంలో పూర్తిచేస్తారు. బంధువులనుండి శుభవార్తలు అందుకుంటారు.

**మకరం:** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ఆభరణాలు కొనుగోలుచేస్తారు.

**కుంభం:** నూతన కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా పూర్తిచేస్తారు. వాహన యోగం.

**మీనం :** సంఘసేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



కిష్టావర్‌లో వర్షబీభత్సానికి దెబ్బతిన్న కార్లు

## జమ్ము-కాశ్మీర్‌లో వర్ష బీభత్సం

>> చేపట్టింది. అలాగే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, భద్రతా దళాలు, పోలీసులు సంయుక్తంగా ఈ సహాయక చర్యలో పాల్గొన్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడించారు. అయితే ఈ వర్షాల కారణంగా మరణించిన వారి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కిష్టావర్ డిప్యూటీ కమిషనర్ పంకజ్ కుమార్ శర్మ సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. జమ్మూ కశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా స్పందించారు. భారీ వర్షాల కారణంగా 38 మంది మరణించడం పట్ల ఆయన దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలు ఆయన సానుభూతి తెలిపారు. అలాగే సహాయక చర్యలు తీసుకోవాలంటూ పౌర, పోలీస్, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ అధికారులకు ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు ఈ ఘటనపై జమ్మూ కశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా స్పందించారు. భారీ వర్షాల కారణంగా 38 మంది మరణించడం పట్ల ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే సహాయక చర్యలు యుద్ధ ప్రాతిపదికన తీసుకోవాలంటూ పౌర, పోలీస్, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ అధికారులకు ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు.

## వికసిత్‌భారత్ సందేశంతో పంద్రాగస్టు వేడుకలు

### 11వేల మందితో ఎర్రకోట చుట్టూ భారీ బందోబస్తు

**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** స్వాతంత్ర్యదినోత్సవ సంబరాలకోసం ఎర్రకోట ముస్తాబయింది. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన తర్వాత ఎర్రకోట బురుజుపైనుంచి ప్రధాని నరేంద్రమోడీ చేసే కీలక ప్రసంగంపైనే అందరూ ఆసక్తిచూపుతున్నారు. ప్రతి ఏటా స్వాతంత్ర్యదినోత్సవ ప్రసంగంలో ఏదో ఒక కొత్త ప్రతిపాదనను ప్రకటించే మోడీ ఈ సారి ఏం ప్రకటిస్తారన్న ఉత్కంఠ పెరిగింది. మొత్తం ఐదువేల మందికిపైగా విశిష్ట అతిథులు వస్తారనిఅంచనా. వీరిలో 1500 మందికి పైగా వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాలనుంచి సాంప్రదాయ వస్త్రధారణతో వస్తారని కేంద్ర సమాచారశాఖప్రకటించింది. కేంద్ర మంత్రులతో పాటు వివిధ రంగాల ప్రముఖులు కూడా హాజరవుతారు. వికసిత్ భారత్-2047, నవీనభారత్ రూపొందిద్దాం అన్న సందేశాత్మక నినాదంతో ఈసారి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుగుతున్నాయి. 2047 నాటికి స్వాతంత్ర్యం సిద్ధించి 100 ఏళ్లు అవుతున్నందున అదే సందేశంతో అభివృద్ధిదిశగా ముందుకు వెళ్లే సందేశం ఇవ్వాలని ఎన్డీయే సర్కారు నిర్ణయించింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఎర్రకోటవద్దకు వచ్చినవెంటనే రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఇతరసీనియర్ అధికారులు ఆయనకు స్వాగతం పలుకుతారు. 96 మందిసిబ్బంది ఉన్న ఉమ్మడి సాయుధ దళాల బృందం గౌరవ వందనం స్వీకరిస్తారు. ఆ తర్వాత ఫ్లాయింగ్ అధికారి రషిక శర్మ పిఎంను జాతీయ పతాకం ఎగరవేసేందుకు తోడ్కొని వెళతారు. నేషనల్ ఫ్లాగ్ గార్డ్, దేశభక్తి వందనం చేస్తుంది. ఎయిర్‌ఫోర్సెస్ బ్యాండ్, అగ్నివీర్‌వాయు సంగీతకారులు జాతీయ గీతం ఆలపిస్తారు. రెండు ఎంఐ-17 హెలికాప్టర్లు పైనుంచి పూలు జల్లుతాయి.

: fb.com/vaartha Digital
WWW.VAARTHA.COM
epaper.vaartha.com

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విజయవాడ
15-8-2025 శుక్రవారం
సంపుటి: 31 సంచిక: 195
పేజీలు: 12 వెల: 6.50



శుభాకాంక్షలు
79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు
-డా. గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

# పులివెందుల, ఒంటిమిట్ట టిడిపికే

## జెడ్పిటిసి ఉప ఎన్నికల్లో జగన్‌కు షాక్

### పులివెందుల వైఎస్సార్సీ అభ్యర్థికి డిపాజిట్ గల్లంతు



పులివెందుల టిడిపి విజేత మారెడ్డి లతా రెడ్డి



ఒంటిమిట్ట టిడిపి విజేత ముద్దు కృష్ణారెడ్డి

**కడప, ఆగస్టు 14, ప్రభాతవార్త బ్యూరో :** జడ్పిటిసి ఉప ఎన్నికల ఫలితాలు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికు షాక్ తగిలాయి. గురువారం వెలువడిన ఫలితాలు వైఎస్సార్సీకి చేదు అనుభవాన్ని మిగిల్చాయి. పులివెందుల, ఒంటిమిట్ట స్థానాలకు తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంది. పులివెందులలో వైఎస్సార్సీకి డిపాజిట్ గల్లంతైంది. ఆపార్టీ అభ్యర్థి హేమంత్‌రెడ్డికి కేవలం 683 ఓట్లు లభించాయి. దీంతో కూటమి నేతలు సంబరాలు జరుపుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించేందుకు అధికార, ప్రతిపక్ష పార్టీ నేతలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రచారంచేశారు. అయితే ఊహించనివిధంగా తెలుగుదేశం పార్టీ పులివెందులలో పాగా వేయడం చర్చనీయాంశమైంది. పులివెందులలో మొత్తం >>2



# 'ఆపరేషన్ సిందూర్' చరిత్రాత్మకం

## స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** భారత రక్షణ చరిత్రలో 'ఆపరేషన్ సిందూర్' ఒక చరిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కొనియాడారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం జాతినుద్దేశించి ఆమె ప్రసంగిస్తూ, ఉగ్రవాదంపై భారత్ అనుసరిస్తున్న కఠిన వైఖరిని స్పష్టం చేశారు. కశ్మీర్‌లోని పహల్గాంలో అమాయక యాత్రికులపై జరిగిన ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సంవత్సరం దేశం ఉగ్రవాద భూతాన్ని ఎదుర్కోవలసి వచ్చిందని రాష్ట్రపతి ఆవేదన వ్యక్తం చేశారు. పహల్గామ్‌లో అమాయకులైన పర్యాటకులపై జరిగిన దాడి పిరికిపందల చర్య, అత్యంత అమానుషమని అన్నారు. అయితే, ఈదాడికి భారత్ అత్యంత వేగంగా, నిర్ణయాత్మకంగా బదులిచ్చిందని తెలిపారు. మన సాయుధ బలగాలు స్పష్టమైన వ్యూహంతో, సాంకేతిక >>2



రాష్ట్రపతి పతకాలకు ఎంపికైన భద్రయ్య చెన్నుపాటి, రాజీవ్‌కుమార్ గోపు

## ఇద్దరు పోలీసు అధికారులకు రాష్ట్రపతి పతకాలు

### ఈగిల్ చీఫ్ రవికృష్ణ సహా 20మందికి ఉత్తమ సేవా పతకాలు

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు పోలీసు అధికారులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి పతకాలు లభించాయి.ఎస్పీగా పనిచేస్తున్న భద్రయ్య చెన్నుపాటికి, డిఎస్పీ రాజీవ్‌కుమార్ గోపుకు ఈ అవార్డులు లభించాయి.భారత ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరీ డికె ఘోష్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసారు. ఇక ఈగిల్ విభాగం డిఐజీ రవి కృష్ణ ఆకేతో సహా 20మందికి ఉత్తమ ప్రతిభా సేవ పతకాలు లభించాయి. లభించాయి. డిఎస్పీ శ్రీనివాసరావు వల్లూరి,డిఎస్పీ వీరవెంకట ప్రతాపకుమార్ తోట,అస్సిస్టెంట్ కమాండెంట్ కోదండర్శి రామచంద్రరాజు,ఇన్‌స్పెక్టర్ గోవిందరాజు మామిడి ఇన్‌స్పెక్టర్ రామ >>2

# ముంచెత్తిన వాన



## స్తంభించిన జనజీవనం, ఆరుగురి మృతి

## నీటమునిగిన పంటచేలు, ఆగిన రవాణా

## మరో 24 గంటలు అల్పపీడన ప్రభావం

అమరావతి ప్రాంతంలో వరద నీట మునిగిన పంటచేలు



విజయవాడలో కొండచరియ విరిగిపడి కూలిన ఇల్లు

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** అల్పపీడన ప్రభావంతో ఏపీలో వర్షాలు దంచికొడుతున్నాయి. పలు జిల్లాల్లో ఎడతెరిపిలేని వర్షాల కారణంగా జనజీవనం స్తంభించింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రహదారులపైకి వరద నీరు రావడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు నదులు, వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ప్రమాదకర ప్రవాహాలకు అనేక గ్రామాల మధ్య రాకపోకలు స్తంభించాయి. పంటలు నీటమునగడంతో రైతులు బావురుమంటున్నారు.అనుహ్యంగా పంట నష్టం వాటిల్లింది.గురువారం అందుబాటులోకి వచ్చిన సమాచారాన్ని అనుసరించి భారీవర్షాలు కారణంగా చోటు చేసుకున్న ప్రమాదాల్లో ఇప్పటి వరకు ఆరుగురు మరణించారు. భారీ వర్షాల దృష్ట్యా పలు జిల్లాల్లో విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది,విజయవాడ నగరంలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకి టైలర్ పేట వీరయ్య వీధిలోని కొండపైన నిర్మించిన ఇల్లు కూలింది. కింద ప్రాంతంలో ఉన్న ఇళ్లపై పడ >>2

# మేఘ విస్ఫోటం

## జమ్ము-కాశ్మీర్‌లో వర్ష బీభత్సం

### కిష్టావర్, పహల్గాంలో క్లౌడ్ బరస్ట్

### మాచైల్ యాత్ర మార్గంలో 50 మంది యాత్రికులు మృతి

### 220 మంది పైగా ఆచూకీ గల్లంతు

### హిమాచల్‌లోనూ కుంభవృష్టి

**శ్రీనగర్, ఆగస్టు 14:** జమ్మూ కాశ్మీర్ కిష్టావర్ జిల్లా పద్దార్ సబ్ డివిజన్ పరిధిలోని చిషోటీ గ్రామ పరిసర ప్రాంతంలో గురువారం మేఘ విస్ఫటనం సంభవించింది. ఆ క్రమంలో 50 మంది మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మాచైల్ మాతా యాత్ర మార్గంలో ఈ గ్రామం ఉండడంతో మృతుల సంఖ్య మరింతగా పెరగవచ్చని ప్రభుత్వ అధికారులు భావిస్తున్నారు. సుమారు 220మందికిపైగా ఆచూకీ గల్లంతయినట్లు అధికారులు చెపుతున్నారు. 70 మందిని ఇప్పటివరకూ సహాయక బృందాలు రక్షించాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న జిల్లా యంత్రాంగం ఆ ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు >>2

# ఆ 65 లక్షల మంది ఓటర్ల జాబితా వెల్లడించండి

## ఇసికి సుప్రీం కోర్టు ఆదేశం

2లో

# మహిళలకు 'ఉచిత బస్సు' నేటినుంచి ఆరంభం

## స్త్రీశక్తి పేరుతో పథకాన్ని ప్రారంభించనున్న సిఎం



79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, స్వదేశీని స్వీకరించి, స్వావలంబన భారతదేశాన్ని నిర్మించాలని ప్రతిజ్ఞ చేయండి.



ఆర్థిక స్వాతంత్ర్యం ఆక్స్‌ఫామ్ గ్లోబల్, యు.కె. మరియు మరికొన్ని ఏజెన్సీలు నిర్వహించిన ఆర్థిక స్వేచ్ఛ సర్వేలు 1765 మరియు 1900 మధ్య కాలంలో విదేశీ కంపెనీలు మరియు దురాక్రమణదారులు భారతదేశం నుండి 100 ట్రిలియన్ డాలర్లకు పైగా విలువైన ఆస్తులను దోచుకున్నాయని వెల్లడించాయి. నేటికీ, అనేకవిదేశీ కంపెనీలు వాణిజ్యం పేరుతో దేశం నుండి లక్షల కోట్ల రూపాయలను దోచుకుంటున్నాయి. ఈ దోపిడీని స్వదేశీ ద్వారా ఆపివేసి భారతదేశాన్ని ఆర్థిక సూపర్ పవర్‌గా మారుస్తామని స్వామీజీ ప్రతిజ్ఞ చేశారు. దాతృత్వానికి సంపద - పతంజలి తన లాభాలలో 100% భారత మాత సేవలో పెట్టుబడి పెడుతోంది. అది అలాగే చేసింది, చేస్తోంది కూడా మరియు అలాగే కొనసాగుతుంది. నేడు, స్వాతంత్ర్య దినోత్సవం నాడు, మాతృదేశం కోసం అమరవీరుల కలల సాఫల్యానికి 100% స్వదేశీని స్వీకరించాలని ప్రతిజ్ఞ చేద్దాం.

విద్యా స్వేచ్ఛ 1835లో మెకాలే తీసుకొచ్చిన బానిసత్వానికి దారితీసే విద్యా వ్యవస్థను కూల్చివేయండి. మీ పాఠశాలలను భారతీయ శిక్షా బోర్డు (BSB)తో అనుబంధించండి. గొప్ప వ్యక్తిత్వాలు, నాయకత్వ నైపుణ్యాలు మరియు వ్యక్తిత్వం కలిగిన యువతరాన్ని పెంచడానికి భారతమాతను బానిసత్వ విద్య నుండి విముక్తి చేయడానికి BSBతో అనుబంధించబడిన పాఠశాలల్లో మీ పిల్లలకు విద్యను అందిస్తామని ప్రతిజ్ఞ చేయండి.

వైద్య స్వేచ్ఛ పతంజలి మరియు ఆయుర్వేదాన్ని అప్రతిష్టపాలు చేయడానికి డ్రగ్ మాఫియా మరియు వైద్య మాఫియా చేసిన కుట్ర విఫలమైంది. చివరికి నిజం గెలిచింది. వ్యాధులను నిర్వహించడానికి సింథటిక్ మందులను బహిష్కరించండి. యోగా మరియు ఆయుర్వేదంతో వ్యాధులను వదిలించుకోవడానికి, దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న 10,000 కంటే ఎక్కువ పతంజలి కేంద్రాలలో వైద్య చికిత్స తీసుకోండి. పతంజలి పరిశోధన మరియు ఆధారాల ఆధారిత మందులను స్వీకరించండి. ఉచిత వైద్య సంప్రదింపుల కోసం సంప్రదించండి: 18002961111

ఉత్తమ ఇంటిగ్రేటెడ్ చికిత్స కోసం పతంజలి వెల్నెస్, యోగగ్రామ్, నిరామయంకు రండి. బుకింగ్ కోసం సంప్రదించండి: 8954666111, 8954666222 %ॐ%ఉదయం 6 నుండి రాత్రి 10 వరకు%ॆ

సైద్ధాంతిక మరియు సాంస్కృతిక స్వేచ్ఛ సనాతన ధర్మాన్ని యుగ ధర్మంగా స్థాపించడానికి పతంజలి సంస్థ మరియు వ్యవస్థలో చేరండి, శాశ్వత విలువలు, ఆదర్శాలు మరియు జీవన సూత్రాలను రూపొందించడం ద్వారా సనాతన ధర్మం ప్రతి వ్యక్తి జీవనశైలి. యోగా గురువు స్వామి రామ్‌దేవ్ జీని ప్రతిరోజూ ఉదయం 5:00 నుండి 7:30 వరకు మరియు రాత్రి 8:00 గంటలకు ఆస్థా LIVE ఛానెల్‌లో చూడండి. ఛానల్ లేదా ప్రతి ఉదయం 7:56 గంటలకు INDIA TV ఛానల్ & రాత్రి 9:00 గంటలకు संस्कार THE CHANNEL OF INDIA










దంత సంరక్షణ దేశంలోనే నంబర్ 1 టూత్‌పేస్ట్ మరియు తాజాదనం యొక్క కొత్త అవతార్ దంత్ కాంతి ఫ్రెష్ యాక్టివ్ జెల్.

కేశ సంరక్షణ ఈ ఉత్పత్తులు జుట్టు రాలడం మరియు చుండ్రు మొదలైన వాటిని ఆపడానికి మూలికల శక్తితో సహజ పోషణను అందిస్తాయి.

వ్యక్తిగత సంరక్షణ కలబంద, పసుపు, గులాబీ మొదలైన వాటి అద్భుత లక్షణాలను కలిగివున్న ఉత్పత్తులతో సహజంగా మెరిసే చర్మాన్ని పొందండి.










ఆహార ఉత్పత్తులు ఈ శ్రేణిలో దేశంలోనే నంబర్ 1 ఆవు పాల బిస్కెట్లు, ట్రాన్స్ ఫ్యాట్స్ లేని మరియు శుద్ధి చేసిన పిండి ఆరోగ్యకరమైన కుకీలు మరియు నూడుల్స్, దేశంలో నంబర్ 1 ఆవు నెయ్యి, ఆవాల నూనె, రైస్ బ్రాన్ ఆయిల్ మరియు ఇతర ఆరోగ్యకరమైన ఉత్పత్తులు ఉన్నాయి.

ఆరోగ్య సంరక్షణ పతంజలి మందులన్నింట దేనిపైనా నిషేధం లేదు. మా అన్ని మందులు పతంజలి కేంద్రాలు మరియు ప్రధాన దుకాణాలలో అందుబాటులో ఉన్నాయి.

ఇంటింట సంరక్షణ హానికరమైన రసాయనాలతో తయారు చేసిన ఉత్పత్తులను బహిష్కరించండి మరియు దేశ సేవకు దోహదపడటానికి పతంజలి స్వదేశీ మరియు సాత్విక ఉత్పత్తులను స్వీకరించండి.

వార్త

ఐహికమైన విశ్వాసాలకు, నైతిక సూత్రాలకు కట్టుబడిన వారు ఏ పార్టీలో ఉన్నా వారికి ఆ పార్టీకి కూడా క్షేమం కలగదు.

-ఆండర్సన్

# అవినీతే అసలు సమస్య!

ధర్మాధర్మాలు తెలియవని కాదు, ఒకటి ఒంట బట్టడం లేదు, మరొకటి వదిలిపెట్టడం లేదు అన్నట్లుగా ఉంది అవినీతి విషయంలో పెద్దలు వ్యవహరిస్తున్న తీరు. ఏ కోణంలో చూసినా అవినీతికి పాల్పడడం ధర్మంకాదని అందరికి తెలిసిందే. పైగా అది చట్టప్రకారం నేరం కూడా. అందులో అది సాధారణ నేరం కాదు. ప్రజల దైనందిన జీవితాలను దుర్భరం చేసే మహాపాతకం. ఆనందకరమైన, ఆరోగ్యకరమైన జీవనానికి అవసరమైన వనరులు, అవకాశాలు న్యాయం వంటి వాటిని సామాన్య జనం అందుకునే అవకాశం లేకుండా చేసే దుష్టశక్తి అది. స్వాతంత్ర్య పోరాటం తర్వాత అవినీతిని పారద్రోలేందుకు నడుం కట్టాల్సిన అవసరం ఉందని సాక్షాత్తు మహాత్ముడే ఆనాడే పిలుపునిచ్చారు. కానీఅవన్నీ మాటలకే మిగిలిపోయాయి. అవినీతికి పాల్పడేవారిసంఖ్య ప్రస్తుతం దేశంలో కోట్లల్లో ఉన్నారు. అవినీతి నిర్మూలనకు దశాబ్దాల తరబడి ప్రయత్నాలు చేస్తున్నామనిపాలక పెద్దలు చెప్పుకుంటున్నా అది అంతకంతకు పెరుగుతున్నదే తప్ప తగ్గడంలేదు. దేశ ప్రధాని నరేంద్రమోడీతో సహా అనేక మంది ముఖ్యమంత్రులు,అవినీతిపై యుద్ధమే ప్రకటించారు. అవినీతికి పాల్పడినట్లు రుజువు అయితే ఎంతటివారినైనా వదలిపెట్టే ప్రసక్తే లేదని సందర్భాలు వచ్చినప్పుడల్లా పాలకులు పదేపదే వల్లిస్తున్నారు. ఎంత మంది నేతలు ఎన్నిరకాల విన్యాసాలతో చెప్పినా, హెచ్చరికలు జారీచేసినా అవినీతి అంతకంతకు పెరిగిపోతున్నది. ముఖ్యంగా ఉన్నతస్థాయిలో ప్రధానంగా రాజకీయ అవినీతికి అడ్డుకట్టవేయలేకపోతున్నారు. కొందరు నేతలు అవినీతి కూపంలో దిగబడి కేసులతో జైళ్లపాలైనా అవినీతి మాత్రం ఆగడం లేదు. ప్రధానంగా గత మూడు, నాలుగు దశాబ్దాలుగా అవినీతి అదుపు తప్పుతుందనే చెప్పొచ్చు. ఆశయం, నైతిక విలువలు, మానవత్వం వంటివి రానురాను అడుగంటిపోతున్నాయి. ఈ అక్రమ సంపాదనలో మంచి, చెడులు పట్టించుకోవడం లేదు. అందుకే ప్రభుత్వం చేపడుతున్న అనేక పథకాలు, క్షేత్ర స్థాయిలో పూర్తిగా అమలుకు నోచుకోలేకపోతున్నాయి. ఏ పథకాన్ని అయినా తీసుకోండి. ప్రాజెక్టులైనా పరిశీలించండి. అవినీతి ఆరోపణలు అన్నీఇన్నీ కావు. ప్రభుత్వాలు మారి కొత్త ప్రభుత్వాలు వచ్చినప్పుడు అవినీతి ఆరోపణలపై విచారణ చేయించడం సర్వసాధారణమైంది. వాటిలోకూడా సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి రుజువులతో న్యాయస్థానాల ముందు దోషులుగా నిలబెట్టలేకపోతున్నారు. నిరుపేదలకు ఇచ్చే ఇళ్ల కేటాయింపులు, రేషన్ కార్డుల్లో కానీ, వృద్ధాప్య పింఛన్లు, సంక్షేమ కార్యక్రమాల్లో దేశవ్యాప్తంగా దళారులతో ఈ అవినీతి అధికారులు చేయి కలిపి ప్రజాసొమ్మును ఎలా భోంచేస్తున్నారో తెలియని విషయం కాదు. అందుకే అభివృద్ధి, అవినీతి కలిసి పయనించలేవు. అవినీతి పెరిగే కొద్దీ అభివృద్ధికి తూట్లు పడకతప్పదు. అభివృద్ధి ముందుకు నడిచే కొద్దీ అవినీతి వెనక్కి గుంజుకుంటుంది. కానీ అభివృద్ధి ఎక్కడ ఉంటుందో అవినీతి అక్కడే ఏదోఒక రూపంలో ఉంటుంది. అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి నిధులు వెచ్చించకపోతే అసలు అవినీతి తలెత్తే ప్రసక్తే ఉండదు. కానీ మనది ప్రజాసంక్షేమ ప్రభుత్వం. ప్రజల అవసరాలు, సమస్యలను పరిష్కరిస్తూ పురోగాభివృద్ధివైపు పయనించాల్సిందే. అందుకే దేశవ్యాప్తంగా లక్షలాది కోట్ల రూపాయలతో కార్యక్రమాలు చేపడుతూనే ఉన్నారు.ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణం ఒకటేమిటి? ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా ఈ అవినీతిని నియంత్రించకపోతే నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోలేరు. అవినీతిని అడ్డుకొని ప్రజాధనాన్ని కాపాడేందుకు ఏనాటినుంచో ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. అవినీతిని నియంత్రించేందుకు దాదాపు ఏడు దశాబ్దాల క్రితమే రాష్ట్రాల్లో అవినీతి నిరోధకశాఖను కేంద్రస్థాయిలో కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ)ని నెలకొల్పారు. ఇవికాక మరెన్నో నిఘా విభాగాలున్నాయి. ఎన్నో చట్టాలుచేశారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. వేలాది మంది అధికారులను వలపన్ని పట్టుకుంటున్నారు. మరెందరినో ఆదాయానికి మించిన ఆస్తులను కూడబెట్టినందుకు అరెస్టులు చేసి జైళ్లకు పంపారు. చివరకు ఆస్తులను రికవరీ చేస్తున్నారు. కానీ అవినీతి ఏమాత్రం తగ్గడం లేదు. ఒర్లిఒర్లి వారుపోతారు, వండకతిని మనం పోతాం అన్నట్లుగా అవినీతి అధికారులు వ్యవహరిస్తున్నారు. ఎన్ని చట్టాలు చేసినా, ఎంతమంది అధికారులను నియమించినా మరెంత మందిపై చర్యలు తీసుకున్నా అవినీతి ఆగడం లేదు. రోజురోజుకు విజృంభిస్తున్నది. చిన్నచిన్న అధికారులను పట్టుకున్నా వందలాది కోట్ల రూపాయలు అక్రమ ఆస్తులు కనుగొంటున్నారు. అవినీతి అధికారుల్లో భయభక్తులు లేకుండాపోతున్నది. కీలకపదవులు నిర్వహిస్తున్న కొందరు అధికారులు మరికొందరు రాజకీయ నాయకులవల్లనే ఈ పరిస్థితిఏర్పడుతున్నది.వారి రాజకీయ అధికారం ధాటికి సమర్థులైన అధికారులు సైతం నిస్సహాయంగా ఉండిపోతున్నారు. అన్నిటికంటే ముఖ్యంగా రాజకీయ అవినీతిని అరికట్టకుండా దేశంనుంచి అవినీతి పారద్రోలడం అంత సులభం కాదు. అందుకు నడుంకట్టడం అంటే గొంగడిలో కూర్చొని వెంట్రుకలు ఏరుకున్నట్లుగా ఉంటుంది. ఏదిఏమైనాఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి మరెన్నో సంస్థలను, బ్యాంకుల నుఒప్పించి,మెప్పించి దేశవ్యాప్తంగా అప్పుతెచ్చుకుంటున్న లక్షలాది కోట్లరూపాయలకు వడ్డీతోసహా ప్రతిపైసా చెల్లించాల్సింది ప్రజాధనం నుండే అనే విషయాన్ని విస్మరించరాదు.అప్పులు తెచ్చుకుంటున్న ఈ నిధులు దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.

ఇంద్రియ పరమైన విషయాలతో ఎంతగా మనిషి తెగ తెంపులు చేసుకుంటాడో, అంతగా అతడు భగవంతుని పట్ల ఆకర్షితుడవుతాడు.



రమణ మహర్షి

ఇతరుల దోషాలను చూసినట్లు తమ దోషాలను చూసుకోగలిగితే చెడు అనేది సమసిపోతుంది.



సోక్రటీస్

# స్వాతంత్ర్య ఫలాలు అందరికా! కొందరికేనా?

**ఆనాటి తరం నిస్వార్థం,త్యాగాల రాజకీయ విలువలను నిలువునా పాతరేసి, అవినీతి జాతర చేస్తూ కనిపించేదంతా మనదే అన్నట్లుంది మన నాయకుల పనితీరు. ఇలా నీతి తప్పిన ఆకలి ఎన్ని కంచాలల్లో తిన్నా కడుపు నిండదు. ఈ దురా శను కఠిన చట్టాలతో కట్టడి చేసినప్పుడే ఎన్నికల్లో గెలుపు గుర్రాల పేరిట నేరచరిత్ర,అవినీతి నేతలకు ఎన్నికల్లో అభ్య ర్థిత్వాలు కట్టబెడుతున్న పార్టీలకు పగ్గాలు పడుతాయి. కళం కిత నేతలను కట్టడి చేయకపోతే,ప్రజాధనం దోపిడి ఆగదు. అంతేకాదు. మనదేశాన్ని, వివిధ రాష్ట్రాలను పట్టిపీడిస్తున్న అనైతిక, అవినీతి రాజకీయాలు సమూలంగా నిర్మూలించ బడాలి.గుప్పెడు మంది చేతిలో ఉన్న దేశ (జాతి)సంపద సమంగా పంచబడినప్పుడే నాటి త్యాగాలకు సార్థకత చేకూరుతుంది. ఆ వైపుగా ఇక నుంచి అయినా ప్రజాస్వా మ్యాన్ని పరిరక్షి స్తూ రాజ్యాంగంపై పదవి ప్రమాణం చేసిన మేరకు ప్రజా ప్రతినిధులు రాజ్యాంగబద్ధ పాలన అందించా లి. స్వాతంత్ర్య ఫలాలు కొందరికే కాదు, అందరికీ అనేలా పాలనలో నిరూపించబడాలి. ఇదే నాటి సమరయోధుల త్యాగాలకిచ్చే నిజమైన గౌరవం అవుతుంది.**



మేకిరి దామోదం

భారత దేశంలో ముష్కర బ్రిటిష్ నిరంకుశ పాలనను అంతం చేయడానికి మన సమరయోధుల చైతన్యం, ఉత్తేజం,పోరాటం, త్యాగం అనన్య సామాన్యం. ఆ తర్వాత ప్రజాస్వామ్య పాలనలో అభివృద్ధి జరిగింది గోరంత, జరగాల్సింది కొండంత ఉంది. మన తర్వాత స్వాతంత్ర్యం పొందిన చిన్న దేశాలు అభివృద్ధిలో మనకంటే ముందు ఉన్నాయి. పాలకుల ప్రచారం చేస్తుంది నాణేము(క్రైన్)కి ఒకవైపే, మరోవైపు దేశంలో అసమానతలు, పేదరికం,అవినీతితో జాతి సంపదంతా కొద్దిమంది నాయకుల, వ్యాపార కార్పొరేట్ దిగ్గజాల చేతిలో ఇంకెన్నాళ్లు? నాటి స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో సంపదను వారి చెర నుండి విడిపించి సమంగా పంచేలా భరతజాతి నిర్లిప్తత వీడి మరో పోరాటానికి సిద్ధమవ్వాలి. దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టిన సమరయోధులు నిస్వార్థంగా వారి ఆస్తిపాస్తులను, లక్షల్లో సంపాదించే వృత్తులని వదులుకొన్నారు. ఆకలి, అవిద్య, నిరుద్యోగం, పేదరికం వంటివి నిర్మూలించబడాలని పరితపించారు. అలా భారతీయుల జీవితాల్లో స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల కోసం ప్రజాసేవకు అంకితమైన ఆనాటి నాయకులు తమ సర్వస్వం ధారపోసినారు. వారి త్యాగాలకు వెలకట్టలేం, అలా కష్టపడి సాధించిన స్వేచ్ఛా, స్వాతంత్ర్యాన్ని ఆ తర్వాత ప్రజాపాలన కాలంలో 'చీమలు పెట్టిన పుట్టలోకి పాములు దూరినట్లు' రాజకీయాల్లోకి నేరగాళ్లు, వ్యాపారులు, ప్రజాసేవ పేరుతో నాయకులై జాతి వనరుల(సంపద)ను పప్పు బెల్లాల్లా వంతుల వారీగా పంచుకు తింటున్నారు. మనదేశానికి స్వాతంత్రం సిద్ధించి 78ఏళ్లకు చేరిన ప్రజాపాలనలో సామాన్యుల ధన, మాన, ప్రాణాలకు కనీస రక్షణలేని పరిస్థితులు దాపురించాయి. స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల భావన ఢిల్లీ నుండి పల్లె దాకా ప్రతి ఇంటికి నమ్మకాన్ని నింపిందా అంటే లేదని చెప్పక తప్పదు. ఎందుకంటే? ఒకరి చేతిలో లక్షల కోట్ల సంపద ఉండగా, మరొకరి చేతిలో భిక్ష పాత్ర ఎందుకు ఉంది? విద్య, వైద్యం పేదలకు, సంపన్నులకు ఎందుకు వేరువేరుగా ఉన్నాయి.? ఆర్థిక, సామాజిక, రాజకీయ అవకాశాల్లో అంతరాలు, అసమానతలు అధికంగా ఉన్న సమాజంలో ప్రగతి ఫలాలు అందరికీ సమానంగా పంపిణీ కావట్లేదన్నది ఎవరు కాదనలేని వాస్తవం. మనం ఏర్పరుచుకున్న అత్యున్నత రాజ్యాంగంలోని నిర్దేశాలైన ఆర్థిక, సామాజిక, రాజకీయ సమన్యాయాన్ని అందించడంలో వ్యక్తి గౌరవాన్ని, స్వేచ్ఛను కాపాడడంలో రాజ్యం ఎవరి పట్ల ఎలాంటి వివక్ష చూపకూడదన్న అంశాలు నేటికీ సంపూర్ణంగా అమలుకు నోచుకోవడం లేదనేది చేదు నిజం. దేశవ్యాప్తంగా నేరగ్రస్త, స్వార్థపూరిత రాజకీయంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులపై నమోదైన అన్ని కేసుల్లోనూ ప్రజాస్వామ్య సంస్కరణల సంఘం (ఏడిఆర్) నిరుటి నివేదిక ప్రకారం దేశవ్యాప్తంగా 16మంది ఎంపీలు,135 మంది ఎమ్మెల్యేలు మహిళలపై దాష్టికాల కేసులో నిందితులుగా ఉన్నారు. ఏడీఆర్ క్రోడీకరించిన సమాచారం మేరకు 28 రాష్ట్రాలకు చెందిన1861 మంది శాసనసభ్యులు, 251మంది లోక్‌సభ ఎంపీలు వివిధ నేరాభియోగాలు నెత్తిన మోస్తు




న్నారు. ఈ ఏడాది ఆరంభం నాటికి తాజాగా,మాజీ ప్రజాప్రతినిధులపై దేశవ్యాప్తంగా 4,732 క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. అనర్హులను ఇలా అందలాలు ఎక్కిస్తున్న నేరమయ రాజకీయాలు మన ప్రజాస్వామ్యాన్ని ప్రపంచ వ్యాప్తంగా అపహాస్యం చేస్తున్నాయి. వీరిపై విచారణను వేగవంతం చేసి అపరాదులుగా తేలిన నేతలకు త్వరగా శిక్ష పడేలా చేస్తేనే నేర రాజకీయాల ధృతరాష్ట్ర కౌగిలి నుంచి దేశానికి విముక్తి లభిస్తోంది. సామాజిక అంతరాలకు అతీతంగా ప్రజలందరి బాగుకోసం విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల వృద్ధికి, ఉద్యోగ, ఉపాధి కల్పనకు, పేదరిక నిర్మూలనకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన విధానాలు ప్రజాపాలనలో చిత్తశుద్ధితో అమలు జరగాలి. అవినీతి వటా వృక్షానికి తల్లివేరు రాజకీయ అవినీతే అంటూ ఎన్నో నివేదికలు ఉటంకించినాయి. ఆ మేరకు ప్రజాపనుల్లో అక్రమాల మేటలు వేస్తూ ప్రజాపాలనా కార్యాలన్నింటిలో అవినీతి, దుర్గంధం విస్తృత దుష్ప్ర భావం చూపుతోంది. భారీస్థాయి అవినీతి భాగోతాలు జాతి నిర్మాణ కార్యక్రమాలకు ఆటంకాలవుతున్నాయి. 'పనిమంతుడు పందిరేస్తే కుక్క తోక తగిలి కూలి పోయిందట'!.అడ్డదారిలో అక్రమాలకు పాల్పడిన అవినీతి సొమ్మును తినమరిగిన అధికారులు,రాజకీయ నాయకులు ప్రజలిచ్చిన అధికారాన్ని అడ్డుపెట్టుకొని అవినీతికి పాల్పడుతున్నారు.జనం సొమ్ముతో వారు చేపడుతున్న నిర్మాణాలు ఎన్నో మూన్నాళ్లకే పేకమేడల్లా కూలిపోతున్నాయి. నాణ్యత విలువల సంగతి దేవుడెరుగు,కనీస భద్రత ప్రమాణాలను పాటించకుండా పనిచేస్తున్న కాంట్రాక్టర్ల తీరును వేడుక చూస్తున్న సర్కారు విధానాల మూలంగా సామాన్యుల ప్రాణాలు పోతున్నాయి. మనదేశంలో ప్రజాపనులన్నింటా లోపాలే. ప్రణాళికల నుంచి పర్యవేక్షణ వరకు ప్రతి దశలోనూ వైఫల్యాలే. సాధారణ మురుగు కాల్వలు మొదలు భారీ సాగునీటి ప్రాజెక్టుల దాకా ఏవి ఇందుకు అతీతం కాకపోవడమే దురదృష్టకరం. ఇలా అవినీతి వ్యవస్థాగతమైన భారతావని ప్రజా పనుల్లో అక్రమాలు అన్ని రాష్ట్రాలకు విస్తరించాయి. ప్రభుత్వాల ఉదాసీనత, పెడపోకడల వల్లే ప్రజాధనం దొంగల పాలౌతుంది. ఇలా అవినీతి గజ్జెగట్టి ఆడుతున్న విధానాలతో దేశ ప్రగతి పడకేస్తూ అసమానతలు, పేదరికం పెరుగుతోంది. మన రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్టు కూడా ఆ కోవలోకే వస్తోంది. ప్రజాస్వామ్య దేశంలో ప్రజలకు సేవ చేస్తామని పాలకులైన నాయకులు సమాజానికి ఆదర్శప్రాయులుగా ఉండాల్సినవారే, అవినీతి, నేరాలు, అరాచకత్వంతో రాజ్యమేలుతున్నారు. వ్యక్తిత్వహీనులు చట్టసభల్లోకి అడుగు పెడితే,ప్రజాప్రయోజనాలకు తీవ్ర నష్టం జరుగుతుంది. దాన్ని నివారించేందుకు ప్రజా ప్రతినిధులపై ఉన్న కేసుల విచారణకు కాలపరిమితి విధించేలా వ్యవస్థాగత సంస్కరణలు తీసుకురావాలి. ఆనాటి తరం నిస్వార్థం,త్యాగాల రాజకీయ విలువలను నిలువునా పాతరేసి, అవినీతి జాతర చేస్తూ కనిపించేదంతా మనదే అన్నట్లుంది మన నాయకుల పనితీరు. ఇలా నీతి తప్పిన ఆకలి ఎన్ని కంచాలల్లో తిన్నా కడుపు నిండదు. ఈ దురాశను కఠిన చట్టాలతో కట్టడి చేసినప్పుడే ఎన్నికల్లో గెలుపు గుర్రాల పేరిట నేరచరిత్ర,అవినీతి నేతలకు ఎన్నికల్లో అభ్యర్థిత్వాలు కట్టబెడుతున్న పార్టీలకు పగ్గాలు పడుతాయి. కళంకిత నేతలను కట్టడి చేయకపోతే,ప్రజాధనం దోపిడి ఆగదు. అంతేకాదు. మనదేశాన్ని, వివిధ రాష్ట్రాలను పట్టిపీడిస్తున్న అనైతిక, అవినీతి రాజకీయాలు సమూలంగా నిర్మూలించబడాలి.గుప్పెడు మంది చేతిలో ఉన్న దేశ (జాతి)సంపద సమంగా పంచబడినప్పుడే నాటి త్యాగాలకు సార్థకత చేకూరుతుంది. ఆ వైపుగా ఇక నుంచి అయినా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తూ రాజ్యాంగంపై పదవి ప్రమాణం చేసిన మేరకు ప్రజా ప్రతినిధులు రాజ్యాంగబద్ధ పాలన అందించాలి. స్వాతంత్ర్య ఫలాలు కొందరికే కాదు, అందరికీ అనేలా పాలనలో నిరూపించబడాలి. ఇదే నాటి సమరయోధుల త్యాగాలకిచ్చే నిజమైన గౌరవం అవుతుంది. •

# పర్యాటక రంగం అభివృద్ధికి కృషి అవసరం


ఐ.ప్రసాదరావు

క్లౌడ్ బరస్ట్‌తో మరుభూమిగా మారిన దైవభూమిగా పిలువబడే ఉత్తరాఖండ్ రాష్ట్రం మరోసారి ప్రకృతి ప్రతీకారానికి చిరునామాగా మరోసారి వార్తల్లోకి ఎక్కింది. ముఖ్యంగా గత ఇరవై ఐదు సంవత్సరాలుగా అనగా 2000 సంవత్సరం నుంచి మనదేశంలో తరచూ క్లౌడ్ బరస్ట్‌లతో, వరదలతో దేశంలో చాలా ప్రాంతాలు ఆస్తి నష్టం, ప్రాణనష్టాలతో సతమతం అవుతున్న పరిస్థితి. దీనికి ప్రధాన కారణం మానవ తప్పిదాలు. ముఖ్యంగా అడవులు నరికివేత, అక్రమ మైనింగ్,కొండలను తొలచడం, అక్రమ నిర్మాణాలు, కొండవాలు ప్రాంతాల్లో భారీ ఎత్తున నిర్మాణాలు చేపట్టడం, వాతావరణ కాలుష్యం, పెట్రోలు డిజిటల్ వాడకం పెరగడం, ప్లాస్టిక్ వ్యర్థాలు, ఈ వేస్ట్, వ్యవసాయంలో పెస్టిసైడ్ వాడకం, కొండలను తొలిచి భారీ ప్రాజెక్టులు నిర్మాణం, విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రాజెక్టులు నిర్మాణం, ఆధునికీకరణ పేరుతో చెట్లను నరకడం, రోడ్లు నిర్మాణం, ప్రకృతి వనరులు దోపిడి, పర్యాటకం అభివృద్ధి పేరుతో అడవులు కొండలు లోయలు కనుమరుగు చేస్తూ వివిధ నిర్మాణాలు చేపట్టడం, గ్లోబల్ వార్మింగ్ పెరగడం ఒకటా రెండా ఇలా అనేక విధ్వంసకరమైన నిర్ణయాల వలన తరచూ క్లౌడ్ బరస్ట్, అకస్మాత్తుగా వరదలు రావడంతో లోతట్టు ప్రాంతాలు, అక్కడ ఉన్న గ్రామాలు, ప్రజలు, ఆస్తులు క్షణాల వ్యవధిలోనే కనుమరుగవుతున్నాయి. వందల కొద్దీ, వేలకొద్దీ ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. ఇలా గత ఇరవై ఐదు సంవత్సరాలుగా పలు విపత్తులు సంభవిస్తున్నా ఎక్కడా తగ్గేదేలే అన్నట్లు ప్రభుత్వాలు, ప్రజలు, పర్యాటకులు ప్రవర్తించడంతో పలు విపత్తులు సంభవిస్తున్నాయి. ఇకనైనా మారకుంటే, భారీ మూల్యమే ఇంతకు పది రెట్లు చెల్లించుకోవాల్సి వస్తుంది అని తెలుపుటలో అతిశయోక్తి లేదు. తస్మాత్ జాగ్రత్త పౌర సమాజమా మేల్కొనండి. ఇటీవల ఉత్తరాఖండ్ రాష్ట్రంలో అకస్మాత్తుగా సంభవించిన క్లౌడ్ బరస్ట్‌తో ధరాలీ గ్రామం చూస్తుండగానే కాలగర్భంలో కలిసిపోయింది. గతంలో కేరళలో వాయినాడ్‌లో సంభవించిన క్లౌడ్ బరస్ట్, వరదలు, హిమాచల్‌ప్రదేశ్‌లో తరచూ సంభవిస్తున్న క్లౌడ్ బరస్ట్‌లు, వరదలనుంచి ఎవరూ సరైన గుణపాఠాలు నేర్చుకున్న దాఖలాలు కనిపించడం లేదు. గతంలో చెన్నైలో,ముంబైలో,బెంగళూరులో, హైదరాబాద్‌లో క్షణాల్లో కురిసిన విపరీతమైన భారీ వర్షాలకుసంభవించిన వరదలు వలన ఎంత భారీ నష్టం జరిగిందో మన అందరికీ తెలియనిదికాదు. గత ఏడాది బుడమేరు, తదితర వాగులు పొంగడం,కృష్ణానది వలన దాదాపు నెల రోజుల పాటు విజయవాడ నగరం, పరిసర ప్రాంతాలు వరద నీటిలో చిక్కుకుని విలవిలలాడిన పరిస్థితి మన కళ్లముందే కదలాడుతుంది. అయినా ప్రకృతిపరిరక్షణ కోసం పరితపించే పరిస్థితి కనిపించడం లేదు.ఇటీవల కాలంలో తరచూ హైదరాబాద్ నగరం వరద నీటిలో మునుగుతూ తేలుతూఉంది. కేవలం కొన్నిగంటల వ్యవధిలో పదులసంఖ్యలో సెంటీమీటర్ల వర్షపాతం నమోదవుతూ మహానగ రాలు ముంపునకు గురవుతున్నాయి. దీనికిప్రధాన కారణం మానవ తప్పిదాలు, వాతావరణ మార్పులు.పర్యావరణ పరిరక్షణకు ఇకనైనా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వాలు కఠినమైన నిబంధనలు నిర్ణయాలుతీసుకోవాలి. సక్రమంగా చట్టాలు అమలు చేయాలి.అభివృద్ధిపేరుతోపర్యావరణాన్ని పాడుచేయరాదు. పర్యాటక రంగం అభివృద్ధికి, ప్రభుత్వాలు ఆదాయంకొరకు పచ్చని చెట్లను,అడవులను నిర్మూలన చేస్తే అంతిమంగా ప్రకృతి ప్రకోపానికి మనం అందరం బలికాక తప్పదు. •

# భారత్ స్వాతంత్ర్య స్ఫూర్తికి దర్పణం గాంధీజీ

డా॥ విజయకుమార్

భారత స్వాతంత్ర్య పోరాట సంగ్రామ చరిత్రకు ముఖచిత్రం మన మహాత్మాగాంధీనే! ఇది వివాదరహితం! స్వాతంత్ర్య పోరాట ఫల పుష్పాలు వికసించిన తరుణంలో, దేశమంత సంబరపడుతున్న సమయాన, ఒక మత విద్వేషి జరిపిన కాల్పుల్లో మన మహాత్ముడు నేలకొరగడం చరిత్రలో చెరగని విషాధ ఘట్టం. 1948 జనవరి 30వ తారీఖు సాయంత్రం 5.17 గం॥లకు బాపూజీ న్యూఢిల్లీలోని బిర్లా మందిరంలో సర్వమత ప్రార్థనచేస్తున్న సమయంలో నాథూరాం వినాయక్ గాడ్సే అనే హిందూఛాందస వ్యక్తి పాయింట్ బ్లాంక్ రేంజిలో మూడు రౌండ్లు గాంధీ ఛాతీపై కాల్చాడు. జాతిపిత ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఆకాశం నల్లబడింది, దేశ జన హృదయాల్లో కన్నీటి కలకలంసముద్రమై ఉప్పొంగింది. ఆ ఘటన నేటికీ ప్రజల హృదయాల్ని ఘోష పెడుతూనే వుంది. ఆ మహనీయుడిని ఒకసారి స్మరించుకొంటూ రెండు కన్నీటి బొట్లతో తర్పణం వదలుదాం. 75 సం॥ నిండినా ఆ మహనీయుని స్ఫూర్తి ప్రపంచ దేశాలెన్నింటిలోనో ఆదర్శంగా నిలుస్తున్నది. ఏయే దేశం వెళ్లినా ఆయన విగ్రహం మనకు కన్పిస్తుంది. ప్రపంచ మంతటా వందలాది విగ్రహాలు, గాంధీ బోధనలు స్మరణకు తెస్తూనే వున్నాయి. అమెరికా దేశంలో ఏ రాష్ట్రానికి వెళ్ళినా మనకు ఆయన విగ్రహం దర్శమిస్తుంది. మహాత్ముని చరిత్రకు ఎలాంటి సంబంధం లేకపోయినా, ఆ దేశంలో ఆయన పర్యటించక పోయినా ఆయన విగ్రహాలు మాత్రం కనిపిస్తుంటాయి. ఈ దేశంలో 30కిపైగా ఆయన విగ్రహాలు నెలకొల్పబడ్డాయి. భారతదేశానికి ఆవల ప్రపంచంలో ఎక్కువగా మహాత్మా గాంధీ విగ్రహాలు నెలకొన్న దేశం అమెరికా కావడం చాలా గొప్ప విషయమే! న్యూయార్క్‌ని స్క్వేర్ పార్క్‌లో 1986లో మొట్టమొదటి బాపూ విగ్రహాన్ని నెలకొల్పారు. మొట్టమొదటి సారిగా వాషింగ్టన్ డి.సి.లో ఆరంభించిన గాంధీ స్మారక సెంటర్ ఈ రోజుకు కూడా ఎంతో చురుకుగా పని చేస్తుండడం విశేషం. స్క్వేర్ పార్క్‌లో అనేక మంది స్వాతంత్ర్యయోధుల విగ్రహాలు నెలకొని వుంటాయి. శ్రీ రజ్‌డమ్ అధ్యక్షతన అట్లాంటా కేంద్రంగా ఏర్పడ్డ అమెరికా గాంధీ ఫౌండేషన్ దేశమంతటా అనేక విగ్రహాలు నెలకొల్పేందుకు దోహదపడింది. ఈ కృషికే రజమ్ 2013లో కేంద్రం ప్రవాసీ భారతీయ సమ్మాన్ అవార్డ్ కూడా ఇచ్చింది.మానవ హక్కుల కోసం ఎంతో పోరాటం చేసిన మార్టిన్ లూథర్కు, ఒబామాకు కూడా గాంధీ ఆదర్శవంతంగా నిలిచాడు. 2000 సం॥ సెప్టెంబర్ 16వ తేదీన వాషింగ్టన్ డి.సి. దౌత్య కార్యాలయానికి ఎదురుగా ఏర్పరిచిన మహాత్మాగాంధీ విగ్రహాన్ని వాజ్పేయి,బిల్ క్లింటన్‌తో కలిపి అవిష్కరించారు. తర్వాత కాలిఫోర్నియా, మసాచూట్స్, శాన్ఫ్రాన్సిస్కో, చికాగో, టెక్సాస్‌లలో కూడా గాంధీ విగ్రహాలు నెలకొల్పారు. 2012 లో ఫ్లోరిడాలో ఏర్పరచిన 7 అడుగుల గాంధీజీ కాంశ్య విగ్రాహాన్ని అబ్దుల్ కలాంగారు ఆవిష్కరించారు. అమెరికాలో విగ్రహాలు నెలకొల్పడం అంత సులువు కాదు. పట్టుదల, కృషి, అంకిత భావం అన్నీకావాలి. అక్కడ విగ్రహాల సంస్కృతి చాలా తక్కువ, మనలాగా ఎక్కడ పడితే అక్కడ వీధి వీధుల్లోనూ విగ్రహాలు నెలకొల్పేందుకు



మహాత్మాగాంధీ

అనుమతించరు. రకరకాల అనుమతులు అవసరం అవుతాయి. నిర్వాహకులే నిర్మాణ వ్యయాన్ని భరించాలి. అలా ఎంతో శ్రమతో, అంకిత భావంతో పట్టుదలతో దాదాపు 5 ఏళ్ల కృషితో టెక్సాస్లో మహాత్మా గాంధీ విగ్రహాన్ని నెలకొల్పింది గాంధీ ఫౌండేషన్ సంస్థ. ఈ సంస్థకు అధ్యక్షులు తోటకూర ప్రసాద్. నిలువెత్తుగాంధీ విగ్రహం స్థాపన వెనుక శ్రమ, వ్యధ కూడా దాగి వుంది. 2010లో ఒకానొక రోజు ప్రసాద్‌కు మహాత్మా గాంధీ విగ్రహాన్ని టెక్సాస్లో నెలకొల్పాలన్న ఆలోచనా భావం కల్గింది. ఇదే విషయాన్ని ఈయన ఇండియన్ అమెరికన్ కౌన్సిల్లో లేవనెత్తారు. ఈ ఆలోచనను కౌన్సిల్లో అందరూ బలపరిచారు. వెంటవెంటనే విగ్రహ స్థాపన కోసం ప్రసాద్ అధ్యక్షతన ఒకస్టీరింగ్ కమిటీ, ఫండ్ రైజింగ్ కమిటీలు కూడా ఏర్పాటు అయ్యాయి. ఈ విగ్రహ ప్రతిపాదనను ప్రసాద్ ఇర్వింగ్ సిటీ అధికార్ల ముందుకు తీసుకెళ్ళారు. విగ్రహాల సంస్కృతి ఇక్కడ లేదని, అనుమతులివ్వడం కుదరదని విచారం వ్యక్తం చేశారు. అసలు ఆయన పేరుతో నెలకొల్పిన పార్కులో ఆ జఫర్సన్ విగ్రహం కూడా మేము నెలకొల్పలేదన్నారు. ఇతర రాష్ట్రాలలో ఎక్కడైనా గాంధీ విగ్రహాలు నెలకొల్పి వుంటే వాటి బైలాస్ కూడా చూపమన్నారు. పట్టువదలని ప్రసాద్ అతి కష్టం మీద అన్ని ప్రాంతాల్లో శోధించి అక్కడి బైలాస్ తెప్పించి ఇర్వింగ్ అధికార్లకు సమర్పించారు. చివరికి అతికష్టంపై అనుమతులివ్వడం జరిగింది. జఫర్సన్ పార్కులో విగ్రహం నెలకొల్పేందుకు తిరిగి పార్క్ అండ్ రిక్రియేషన్ బోర్డు అనుమతి కావాల్సి వచ్చింది. దానికి మరొక ఏడాది సమయం పట్టింది. బాలారిష్టాలన్నీ తొలగిపోయాయి. ఈ మహా సంకల్పానికి నిధుల సేకరణ అనేది మరో మహాయజ్ఞం. ఇందుకు తోటకూర ప్రసాద్‌తోపాటు,రావ్ కలవలతో కూడిన స్టీరింగ్ కమిటీ ఏర్పడింది. ఇక నిధుల వేటలో నిమగ్నమైపోయారు. మొట్టమొదటగా భారతదేశం నుండి వచ్చి పారిశ్రామిక వేత్తగా నిలదొక్కుకున్న బీహార్‌కు చెందిన రమేష్ భాటియా గడప తొక్కారు. విగ్రహ స్థాపన సంకల్పాన్ని వ్యక్తపరిచారు. భాటియా చెక్‌బుక్ తీసుకొన్నాడు. ప్రసాద్ ఎంత ఇస్తాడు అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నాడు. చెక్‌రాసేశాడు. అది పదివేల డాలర్లుగా ప్రసాద్‌కు తోచింది. మరొక సారి ఎన్ని సున్నాలో లెక్కించారు. తీరా చూస్తే అది పదివేలు కాదు లక్ష డాలర్లు. ఆనాటి మారక రేటు ప్రకారం మన భారత కరెన్సీ లెక్కన దాదాపు 80 లక్షల రూపాయలు. ప్రసాద్ ఆశ్చర్యానికి గురయ్యారు. నోటమాట రాలేదు. భాటియానే సంభాషణ కొనసాగిస్తూ ఇంకా ఏ అవసరమొచ్చినా నన్ను కలవండి అని చెప్పాడు. అలా నిధుల వేటలో శుభం ఎదురైంది. నిధులు సమకూరడం వేగం అందుకొంది. డా॥ చంద్ర, డా॥గీత, సరితా నవీన్‌లు తలో పాతిక వేలు డాలర్లు డొనేషన్ ఇచ్చారు. ఎందరెందరో మహానుభావులు తలో చెయ్యి వేశారు. విగ్రహాన్ని విజయవాడలో చెక్కించి తెప్పించారు. సముద్ర ప్రయాణం ద్వారా విగ్రహం నెల రోజులకు ఇర్వింగ్ సిటీకి చేరింది. 2010లో ఆరంభించిన ఈ మహాయజ్ఞం 2014లో ముగిసింది. అక్టోబర్ 2, 2014లో ఈ విగ్రహం అత్యంత వైభవంగా, ఆడంబరంగా ఆరంభించారు. ఈ విగ్రహం కూడా గాంధీ నిలబడినట్లుగా అద్భుతంగా ఉంది. ఈ విగ్రహ స్థాపనకు ప్రభుత్వం 18 ఎకరాల స్థలం కేటాయించింది. జాఫర్‌సన్ పార్క్‌లో అత్యంత సుందరంగా మన మహాత్ముడు దర్శనమిస్తుంటాడు. ఈ పార్క్ చుట్టు ప్రక్కల దాదాపు 80 శాతం భారతీయులే నివసిస్తున్నారు. భారత దేశం నుండి విదేశాలనుండి వచ్చే టూరిస్టు కూడా మహాత్ముడి విగ్రహాన్ని సందర్శించి నివాళులర్పిస్తుంటారు. తెలుగు రాష్ట్రాల నుండి ప్రముఖులు, రాజకీయ నాయకులు,శాసనసభ్యులు, మంత్రులు ఎవరు టెక్సాస్ వచ్చినా మహాత్ముడి విగ్రహాన్ని విధిగా సందర్శిస్తారు. గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గత ఏడాది తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా సందర్శించిన వారిలో ఉన్నారు. •

# ప్రజావాక్కు



### ఆహార పదార్థాల కల్తీ

తెలుగు రాష్ట్రాలలో ఆహారపదార్థాల కల్తీ విపరీతంగా పెరిగిపోతూ వున్నది.ముఖ్యంగా హోటల్స్, బేకరీలు, ఫ్రై సెంటర్స్‌లో ఎక్కువగా కల్తీపదార్థాలు విక్రయిస్తు వున్నారు. ఆహార పదార్థాలల్లో రుచి కోసం రంగులు కలపడం, మసాలాలు అధికంగా వాడటం వల్ల అవి తిన్న వారికి జీర్ణావస్థలో మార్పులు వచ్చి జీర్ణాశయం దెబ్బ తినడం, అల్సర్ల్,కాలేయ వ్యాధులు సంభవించి మృత్యు వాతపడుతూ వున్నారు. సంబంధిత ఫూడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు లేకపోవడంవల్ల వారు ఇష్టానుసారంపదార్థాలు తయారు చేసి విక్రయిస్తువున్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు వీరి బారిన పడి అనారోగ్య సమస్యలు తెచ్చుకొని డబ్బులు కూడా విపరీతంగా ఖర్చు పెడుతూ వున్నారు. కల్తీ ఆహార పదార్థాల సెంటర్ల మీద దాడులు చేసీ వానిని సీజ్ చేయాలి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

### జీఓలో రిటైర్మెంట్ లేని వారికి రిటైర్మెంటా?

ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్‌వ్యవస్థలో 2000 సంవత్సరంలో ఇంటర్ విద్యార్థులకు తరగతులు బోధించుటకు కాంట్రాక్ట్ అధ్యాపక పోస్టులను ప్రవేశపెట్టి, పి.జి.లో 50 శాతం మార్కులున్నవారు అప్లై చేసుకోవచ్చునని, ఎం.ఫిల్.,పి.హెచ్.డి. ఉన్నవారికి, రిటైర్డ్‌పర్సన్స్‌కు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడునని నోటిఫికేషన్లో ఇచ్చి త్రీమెన్ కమిటీల ద్వారా కాంట్రాక్ట్ అధ్యాపకులను నియమించియున్నారు. రిటైర్మెంట్‌కు ఇంత వయసుండాలని నియమం మాత్రం ఆ జి.ఓ.లో పేర్కొనలేదు.

- డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

### ఉపాధి హామీని అవకాశంగా తీసుకోవాలి

తెలంగాణలో బీడు భూములు దాదాపు 5శాతం ఉన్నాయి. గాలిలో తేమ పెరిగిన నేపథ్యం లో వర్షం కూడా సమృద్ధిగా కురుస్తుంది కావున నీటి పారుదల వసతులు పెరగడం మూలంగా బీడుగా ఉన్న భూములు సాగులోకి తేవడంవల్ల రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. ప్రభుత్వం నుండి వచ్చేసాయం అందుతుంది.అందువల్ల సంపూర్ణ మాగానం తయారు అవుతుంది. దానికి ప్రధాన కారణం ఉపాధి హామీ అని గుర్తు పెట్టుకోవాలి. ఉపాధి హామీలో భూమి అభివృద్ధి కార్యక్రమం చేపట్టాలి.

- భారత అవినాష్, జనగాం

### భారీ వర్షాలతో జాగ్రత్త

హైదరాబాద్ నగరానికి వాతావరణశాఖ హెచ్చరిక జారీచేసింది. ఈ నాలుగు రోజులు సాయంత్రం సమయంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, రానున్న కాలంలో కూడా అడపాదపా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలియజేసింది.ప్రజలకు ఎప్పటికప్పుడు సేవలు అందించడానికి పోలీస్ సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది, హైడ్రా, విద్యుత్ అధికారులు, వైద్య సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, ఇతర అన్ని ప్రభుత్వ శాఖలు సిద్ధంగా ఉన్నాయి. ప్రజలు ఎవ్వరికి వాళ్లు ఖచ్చితమైన జాగ్రత్తలు తీసుకోవాలి. అత్యవసరం అనుకుంటేనే బయటకు రావాలి. వాతావరణ శాఖ అధికారులు ఇచ్చే సూచనలను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలి. మీ వాహనాలు సరైన కండిషన్‌లో ఉన్నాయో లేదా సరిచూసుకోండి. వర్షం నీళ్లు నిలిచి ఉండే ప్రాంతాలకు దూరంగా ఉండాలి.

-డాక్టర్. వై. సంజీవ కుమార్, హైదరాబాద్

### జంప్ జిలానీలకు చెక్ ఎప్పుడు ?

ఇటీవల సుప్రీం కోర్టు తెలంగాణ రాష్ట్ర శాసనసభాధ్యక్షునికి, మరో పార్టీలో చేరిన 10 మంది శాసన సభ్యుల విషయమై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని ఆదేశించడం ఒక చారిత్రాత్మక తీర్పు. ఇదిప్రజాస్వామ్యవ్యవస్థలో నైతిక ప్రమాణాలను కాపాడే దిశగా ఒక బలమైన అడుగు అయినప్పటికీ, ఈ తీర్పు ఒకపెద్ద ప్రశ్నను కూడా లేవనెత్తింది.ఎప్పటికప్పుడు జరుగుతున్న పార్టీ మార్పులను పూర్తిగా అరికట్టేలా బలమైన రాజ్యాంగ నిబంధన ఎందుకు ఉండకూడదు? ఎన్నికల్లో గెలిచిన వెంటనే లేదా పదవీకాలంలో మధ్యలో,చాలామంది ప్రజా ప్రతినిధులు తమ పార్టీలను విడిచి మరొక పార్టీలో చేరుతున్నా రు. ఇది ఓటర్ల నమ్మకాన్ని తుంచడమే కాకుండా, ప్రజాస్వామ్య వ్యవస్థ పునాదులను కదిలించే చర్య.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### బాధ్యతలు చేపట్టాలి

తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకులలోని హై స్కూల్, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలలో ప్రతి విద్యా సంస్థలలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌లకు వేరు వేరు చేసి నియామకాలు చేయాలి. ఈ విధానం వలన పని విభజన జరుగుతుంది. ఎప్పటి కప్పుడు పనులు పూర్తి అవుతాయి. డాక్టరేట్ పట్టా పొందిన వారిని గుర్తించి తగిన గుర్తింపు ఇవ్వాలి. ఇన్చార్జి బాధ్యతలు కూడా ఏర్పాటు చేయాలి. మూడవ ప్రిన్సిపాల్‌గా నియమించాలి.

-రాపాక రవీందర్, జనగాం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# విజయవాడ వార్త

## పునరావాస కేంద్రంలో ఆరోగ్య శిబిరాలు

విజయవాడ కార్పొరేషన్,ఆగస్టు 14,ప్రభాతవార్త
ప్రతి పునరావాస కేంద్రంలో ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం ఆయన తన పర్యటనలో భాగంగా ఆయన ప్రకాశం బ్యారేజ్,హెచ్‌బి కాలనీ,అజిత్‌సింగ్‌నగర్ అన్న క్యాంటీన్,ఒన్‌టౌన్ లోట్రిడ్జి ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒన్‌టౌన్ లో బ్రిడ్జి .జ వద్ద ఉన్న గోడ ప్రమాదకరమైన స్థితిలో ఉందని ఇప్పటికే పలుమార్లు చెప్పినప్పటికీ అధికారులు ఇరిగేషన్ అధికారులతో సమన్వయం చేసుకొని వెంటనే ఆ మరమ్మత్తులు చేపట్టాలని,ప్రజలకు ఎటువంటి



ప్రమాదం జరుగకుండా వెంటనే చర్యలు తీసుకునేలా ఇరిగేషన్ శాఖ వారితో మాట్లాడాలని వెంటనే మరమ్మత్తులు చేయాలన్నారు. ప్రతి పునరావాస కేంద్రంలో ఖచ్చితంగా వైద్య శిబిరం,రిసెప్షన్ ఏర్పాటు చేయాలని,పునరావాస కేంద్రాలను ఆశ్రయించే ప్రజల నమోదు రిజిస్టర్‌ను ఖచ్చితంగా పాటించాలని,పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని,మరుగుదొడ్ల పరిశుభ్రంగా ఉండాలని, లైట్లు,ఫ్యాన్లు,ఎలక్ట్రిసిటీ సంబంధిత వసతుల్లో ఎటువంటి లోపం ఉండరాదని అధికారులను ఆదేశించారు. కొత్త రాజరాజేశ్వరిపేట కేర్ అండ్ షేర్ స్కూలులో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఉన్న ప్రజలకు ఉదయం టిఫిన్సు ఆయన తన చేతుల మీదుగా అందించారు. గురువారం నగర పరిధి లోని పునరావాస కేంద్రాల్లో 660 మందికి ఆహార సౌకర్యం కల్పించామన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కొండవాలు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఎటువంటి ప్రమాదం జరుగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా వారిని సురక్షిత ప్రదేశాలకు తరలించాలని, నగరంలో ఉన్న 40 పునరావాస కేంద్రాల్లో లోతట్టు,వరద ముంపు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను వారి సమీపంలోని పునరావాస కేంద్రాల్లకే తరలించి ఎటువంటి అసౌకర్యం కల్గకుండా సమయానికి అన్ని సౌకర్యాలతో,ఆహారంతో ఎటువంటి ఇబ్బంది కల్గకుండా చూసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. వరద నీరు టేబర్ కాలనీ నివాస స్థలాల్లో చేరుకున్న ప్రదేశాల్లో వారికి ఇంటి వద్దనే ఆహార కల్పించాలని అన్నారు. ఈ పర్యటనలో చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్,డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్,ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు జె.శ్రీనివాస్,వి.శ్రీనివాసరెడ్డి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ అన్నపూర్ణ,డాక్టర్ బాబూ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎటువంటి లోపాలు ఉండకూడదు : కమీషనర్ ధ్యానచంద్ర

విజయవాడ కార్పొరేషన్,ఆగస్టు 14,ప్రభాతవార్త: శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా సిఎం చంద్రాబాబునాయుడు స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్ సైకర్యం కల్గించే పథకం అమలు కార్యక్రమంకు సంబంధించి విఎంసి వసతుల్లో ఎటువంటి లోపం ఉండరాదని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన గురువారం ఉదయం బందరు రోడ్ లోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం,జవహర్‌లాల్ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ ఒన్‌టౌన్ హోల్డింగ్ ఏరియా ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి విచ్చేసే ప్రజలందరికీ నగరపాలక సంస్థ కల్పించే సౌకర్యాల్లో ఎటువంటి అసౌకర్యం కల్గించరాదని,పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండకూడదని,అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని ఆదేశించారు. ఈ పర్యటలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు,చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్,పర్యవేఓణ ఇంజనీర్లు పి.సత్యన్నారాయణ, పి.సత్యకుమారి,డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్,ప్రాజెక్ట్ ఆఫీసర్(యుసిడి) పి.వెంకటనారాయణ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వి.శ్రీనివాసరెడ్డి,జె.శ్రీనివాస్,అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ సిబ్బంది పాల్గొన్నారు.



## భారీ వర్షాలతో జగ్గయ్యపేట ప్రాంతానికి అపారనష్టం

### -వరద నష్టాలను పరిశీలించిన ఎమ్మెల్యే రాజగోపాల్
### -ఆరుగురిని రక్షించిన విపత్తుల నివారణకు ప్రభుత్వ యంత్రాంగం

జగ్గయ్యపేట, ఆగస్టు 14, ప్రభాతవార్త : భారీ వర్షాలు జగ్గయ్యపేట పట్టణం, నియోజకవర్గంలోని పలు గ్రామాలకు అపారనష్టం కలిగించింది. ముక్త్యాల రోడ్‌లో రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద వరద తాకిడికి రహదారి కోసుకుపోయి భారీ గోతులతో ధ్వంసమైంది. గతంలో వరదలు వచ్చిన సందర్భంలో కూడా ఇదే చోట ఇదే రీతిలో రహదారి పూర్తిగా దెబ్బతినగా ప్రభుత్వం దాదాపు రూ.45



లక్షలు వెచ్చించి పునర్నిర్మాణ పనులు చేయించింది. ప్రస్తుతం గతంలో చేసిన పనుల ఆనవాళ్ళను సంపూర్ణంగా పెకలిస్తూ వరద ముంచెత్తింది. పట్టణంలోని వైవై కాలనీ, ఆర్టీసి కాలనీ, దుర్గాపురం, చెరువు అలుగు ప్రాంతం వద్ద కూడా రోడ్లు కోతకు గురయ్యాయి. వరద ప్రభావ ప్రాంతాల్లో పర్యటించిన స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మున్సిపల్ కమిషనర్ డి తులసి వెంకటకృష్ణారావు పలు శాఖల యంత్రాంగం యుద్ధప్రాతిపదికన చేపట్టాల్సిన పనులపై చర్చించారు.

**వరద ముంపులో చిక్కుకున్న ఆరుగురిని రక్షించిన యంత్రాంగం**

స్థానిక సత్యనారాయణపురం రాంబంటు తోట ప్రాంతంలో గల బిసి వసతిగృహం సమీపంలో వరద నీటి ప్రవాహంలో చిక్కుకున్న రెండు కుటుంబాలకు చెందిన ఆరుగురిని ఫైర్, పోలీస్‌శాఖ సిబ్బంది సంరక్షించారు. తాము వరద నీటిలో చిక్కుకుపోయినట్లు బాధితులు సెల్‌ఫోన్



ద్వారా ఎమ్మెల్యే రాజగోపాల్‌కు బుధవారం రాత్రి సమాచారం చెప్పటంతో వెంటనే ఎమ్మెల్యే ఫైర్, పోలీస్ సిబ్బందితో కలిసి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని రిస్కు టీమ్ ద్వారా వారిని ఒడ్డుకు చేర్చి కాపాడారు. ఫైర్ అధికారి కూచిపూడి శ్రీనివాసరావు నేతృత్వంలో సిబ్బంది తాళ్ళసాయంతో బాధితులు గోనెల వెంకటేశ్వర్లు, శ్రీలక్ష్మి, ఉమామహేశ్వరితోపాటు బిసి హాస్టల్ వద్ద అప్పారి రామకృష్ణ, ఈశ్వర్, వంకాయమ్మలను కూడా సంరక్షించారు.

**అధికార యంత్రాంగ నిర్లక్ష్యం వల్లనే 500 ఇండ్లలోకి వరద నీరు**

పూర్తిగా అధికార యంత్రాంగ నిర్లక్ష్యం వల్లనే 500 ఇండ్లలోకి వరద నీరు చేరుకుందని, ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవటంలో ప్రభుత్వం విఫలమైందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి తన్నీరు నాగేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్‌ఖాన్ ఆరోపించారు. గురువారం



వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన పార్టీ నేతలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం వల్లనే 1, 2, 5, 6, 7 వార్డులో ఇండ్లలోకి నీరు చేరుకుందని ఆరోపించారు.

**వరద నీటి ప్రవాహంలో చేపల వేట**

ఒకపక్క వరదలు ముంపు ప్రాంతవాసుల్ని, రైతులను, ప్రయాణీకులను తీవ్ర ఇబ్బందులకు, నష్టాలకు గురిచేస్తుండగా చెరువు అలుగు, పాలేటి తీరాల్లో కొందరు ఔత్సాహికులు చేపలు పట్టటంలో నిమగ్నమయ్యారు. వరద నీటిలోకి వెళ్ళ కూడదని అధికారులు హెచ్చరిస్తున్నా వలలు విసురుతూ చేపలుపట్టే వారు చిందులేస్తున్న దృశ్యాలు కన్పించాయి. కాగా నందిగామ ఆర్‌డిఓ బాలకృష్ణ, ఏసిపి తిలక్, తహసీల్దార్ పెద్ది మనోహర్, సిఐ వెంకటేశ్వర్లు జగ్గయ్యపేట ప్రాంతంలో వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించి చేపట్టాల్సిన, అవసరమైన పనుల గురించి సమీక్షించారు.

## ఆయుర్వేద సూపర్‌ఫుడ్లతో మొటిమలకు వీడ్కోలు

విజయవాడ, ఆగష్టు 14, ప్రభాతవార్త :సరైన చర్మ సంరక్షణతో పాటు ఆహారం ద్వారా చర్మ ఆరోగ్యం మెరుగుపరుచుకోవచ్చని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డా మధుమిత కృష్ణన్ ప్రకటించారు. శరీరాన్ని పునరుత్తేజపరిచడానికి తగిన ఆహారం తీసుకోవాలన్నారు. ముఖ్యంగా బాదం, పసుపు, ఆమ్లా, వేప, వెల్లుల్లి వంటి ఆయుర్వేద సూపర్‌ఫుడ్లను తీసుకోవాలన్నారు.

## ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఏర్పాట్లు

### మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆటోలకు అనుమతి లేదు: సిపి

విజయవాడ క్రైం,ఆగస్టు 14,ప్రభాతవార్త: ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా నేడు ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం కల్గకుండా ఏర్పాట్లు చేసామని సిపి రాజశేఖరబాబు వెల్లడించారు. సిఎం చంద్రబాబు చేతుల మీదుగా పండిట్ నెహ్రూ బస్ స్టేషన్‌లో మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్న దృష్ట్యా ఆయన కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధి లోని పండిట్ నెహ్రూ బస్టాండ్,పరిసర ప్రాంతాలను పరిశీలించి బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. భద్రతాపరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అవాంఛనీయ ఘటనలు జరుగకుండా అన్ని శాఖాధికారుల సమన్వయంతో అప్రమత్తంగా పటిష్ట బందోబస్థు ఏర్పాట్లు,ఇతర ప్రయాణీకులకు వారి ప్రయాణంలో ఎటువంటి



ఇబ్బందులు లేకుండా అవసరమైన ఇతర మార్గాలను నిర్ధేశించే విధంగా,వాహనాల రద్దీ ఏర్పడకుండా పటిష్ట బందోబస్థు ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సలహాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబు చేతుల మీదుగా పండిట్ నెహ్రూ బస్టాండ్‌లో స్త్రీ శక్తి పథకం క్రింద మహిళలకు ఉచిత బస్సులను ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు,విఐపిలు,ఇతర అధికారులు పాల్గొంటారని, పిఎన్‌బిఎస్ పరిసర ప్రాంతాల్లో,వివిఐపిలు ప్రయాణించే మార్గాల్లో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని కట్టుదిట్టమైన భద్రత,పటిష్ట బందోబస్థు ఏర్పాట్లు ఏయడం జరిగిందని, పార్కింగ్ ప్రదేశాలు,పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ అంతరాయం కల్గకుండా ఏర్పాట్లు చేసామన్నారు. నేడు సిఎం చేతుల మీదుగా స్త్రీ శక్తి పథకం క్రింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమం ప్రారంభించడానికి పండిట్ నెహ్రూ బస్టాండ్‌కు విచ్చేస్తున్న నేపథ్యంలో నేటి మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం 5 గంటల వరకు బందరు రోడ్డు,ఏలూరు రోడ్డుల నుండి పాత కంట్రోల్ రూం వరకు ఎలాంటి ఆటోలను అనుమతించమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు కెజివి సరిత,ఎస్‌విడి ప్రసాద్,ఏడిసిపి ఏవిఎల్ ప్రసన్నకుమార్,సౌత్ ఏసిపి పవన్‌కుమార్,ఇతర ఏసిపిలు,ఇతర శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## పులివెందుల-ఒంటిమిట్ట ఓటర్లు ప్రజాస్వామ్యానికి ప్రాణప్రతిష్ట చేశారు :నెట్టెం రఘురామ్

జగ్గయ్యపేట, ఆగస్టు 14, ప్రభాతవార్త :మూడు దశాబ్ధాల కాలంగా ప్రజాస్వామ్య బద్ధంగా పులివెందుల-ఒంటిమిట్టలలో జరిగిన ఎన్నికల్లో ప్రజలు విజ్ఞత ప్రదర్శిస్తూ ప్రజాస్వామ్యానికి



ప్రాణప్రతిష్ట చేశారని కెడిసిసి బ్యాంక్ చైర్మన్, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ ఉప ఎన్నికలతో పులివెందుల కోట బద్దలైందన్నారు. దశాబ్ధాల బానిస సంకెళ్ళను తెంచివేసిన ప్రజలు పులివెందుల గడ్డపై తెలుగుదేశం జెండాను ఆవిష్కరించారన్నారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు రోజే పులివెందుల ప్రజలకు స్వేచ్ఛ లభించిందన్నారు. పులివెందుల, ఒంటిమిట్టలలో గెలుపొందిన అభ్యర్థులను అభినందిస్తూ వారికి రఘురామ్ శుభాకాంక్షలు తెలిపారు.

## తప్పుడు సర్వే నంబర్లలో భూమి ఇచ్చారంటూ టిడిపి గ్రీవెన్స్ లో ఫిర్యాదు

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, ఆగస్టు 14:** కన్నబిడ్డను రూ.5 లక్షలకు విక్రయించిదని కోడలిపై అత్త ఫిర్యాదు అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయం సెక్రటరీ పరుచూరి అశోక్ బాబు, డీసీఎమ్ఎస్ చైర్మన్ వద్రనం హరిబాబు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుపల్నాడు జిల్లా నరసరావుపేట మండలం కాకాని గ్రామానికి చెందిన



గోనుగుండ్ల పూర్ణచంద్రరావు నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. 2006 2015న తన భూమి కొలతలు కొలిచినప్పుడు ఉన్న సర్వే నంబర్ల బదులుగా తప్పుగా సర్వే నంబర్లు ఇచ్చారని, అనంతరం 28072025న ।నీ శీతిజుది12500799791 పేరుతో రూ. 550 చలానా చెల్లించినప్పటికీ ఇప్పటి వరకు తన భూమికి సంబంధించిన రిపోర్టు అందలేదు. ప్రస్తుతం సర్వే నంబర్ 245/తీలో ఉన్న 38 సెంట్ల భూమికి బదులుగా 252/ది,248 వంటి తప్పు సర్వే నంబర్లు ఇవ్వడం జరిగింది. తన భూమికి సంబంధించి సర్వే నంబర్లలో జరిగిన పొరపాట్లు చేసిన వారిపై చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని నేతలు మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయం సెక్రటరీ పరుచూరి అశోక్ బాబు, డీసీఎమ్ఎస్ చైర్మన్ వద్రనం హరిబాబు, పల్లా శ్రీనివాసరావులకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు.ఏలూరు జిల్లాకు చెందిన ముసునూరు మండలం చిల్లబొయినపల్లి గ్రామానికి చెందిన గుడ్డేటి భూలక్ష్మీ గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు

### నేడు స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల సందర్భంగా

## ట్రాఫిక్ మళ్లింపు

విజయవాడ క్రైం,ఆగస్టు 14,ప్రభాతవార్త: నేటి ఉదయం 9 గంటలకు ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో జరిగే 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా సిఎం తో పాటు ఇతర మంత్రులు,ముఖ్య అతిథులు రానున్న సందర్భంగా ప్రజలకు అసౌకర్యం కల్గకుండా ఉండే నిమిత్తం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ట్రాఫిక్‌ను మళ్ళించనున్నామని సిపి రాజశేఖరబాబు వెల్లడించారు.

+ఉదయం 7 గంటల నుండి కంట్రోల్ రూం వైపు నుంచి బెంజి సర్కిల్ వైపుకు వెళ్ళే అన్ని వాహనాలను ఆర్టీసి వై జంక్షన్ నుండి ఏలూరు రోడ్ మీదుగా స్వర్ణ ప్యాలెస్,దీప్తి సెంటర్,చుట్టుగుంట,గుణదల,రామవరపాపడు రింగ్ మీదుగా బెంజి సర్కిల్ వైపుకు మళ్ళించనున్నామన్నారు.

+బెంజి సర్కిల్ వైపు నుండి బందరు రోడ్ లోకి వచ్చే వాహనాలను బెంజి సర్కిల్ నుండి ఫకీర్‌గూడెం-స్క్రూబ్రిడ్జి-నేతాజీ బ్రిడ్జి-బస్టాండ్ వైపుకి మళ్ళించనున్నామన్నారు.

+రెడ్ సర్కిల్ నుండి ఆర్టీఏ జంక్షన్,శిఖామణి సెంటర్ నుండి వెటర్నరీ జంక్షన్ వరకు ఏ విధమైన వాహనాలను అనుమతించమని స్పష్టం చేశారు.

+బెంజి సర్కిల్ నుండి డిసిపి బంగ్లా కూడలి వరకు (యంజి రోడ్ నందు) ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆహ్వానితులను మాత్రమే అనుమతిస్తామని స్పష్టం చేశారు.

ఆర్టీసి బస్సుల మళ్ళింపులు:

+ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆర్టీసి వై జంక్షన్ నుండి బెంజి సర్కిల్ వైపుకు ఆర్టీసి బస్సులను అనుమతించమని స్పష్టం చేశారు.

+ఆర్టీసి వై జంక్షన్ నుండి బందరు రోడ్డు,రూట్ నెం.5లో వెళ్ళే ఆర్టీసి,సిటీ బస్సులు ఏలూరు రోడ్డు మీదుగా రామవరప్పాడు రింగ్ వరకు వెళ్ళి అక్కడి నుండి బెంజి సర్కిల్ వైపుకు వెళ్ళాలని పేర్కొన్నారు.

ఆహ్వానితులకు ప్రత్యేక సూచనలు:

ఎఎ,ఎ1,ఎ2,బి1,బి2 పాస్ కల్గిన ఆహ్వానితుల సౌకర్యార్థం వారి వాహనాలను ఇందిరాగాంధీ స్టేడియంకు వచ్చే మార్గములు,ప్రవేశించాల్సిన మార్గాలు,పార్కింగ్ ప్రదేశాల ఏర్పాట్లు క్రింద విధంగా ఏర్పాటు చేసామని తెలిపారు.

+ఎ1,ఎ2 పాస్ కల్గిన వారు గేట్ నెం.4(మీసేవ వద్ద ఉన్నది) ద్వారా లోపలకి ప్రవేశించి వారి వాహనాలను హ్యాండ్ బాల్ గ్రౌండ్‌లో పార్కింగ్ చేయాలి.

+బి1,బి2,పురస్కార గ్రహీతలు వారి కుటుంబ సభ్యులు,పాస్ కల్గిన వారు గేట్ నెం.2 ద్వారా ప్రవేశించి అచ్చట ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో కాని లేదా స్టేడియంకు ఎదురుగా ఉన్న ఆర్మ్‌డ్ రిజర్వు గ్రౌండ్ నందు పార్కింగ్ చేయాలి.

+ స్కూలు విద్యార్థులు,ఇతర ఆహ్వానితులు వాటర్ ట్యాంకు రోడ్డు లోని గేట్ నెం.6,7 ద్వారా ప్రవేశించాలి.

+మీడియా,పాత్రికేయులు గేట్ నెం.2 ద్వారా స్టేడియం లోపలికి అనుమతించబడతారని, వీరు తప్పనిసరిగా ఫొటో అక్రిడేషన్ కార్డు కాని ఫొటో ఐడీ కల్గిన కార్డ్ కాని ధరించాలని విజ్ఞప్తి చేశారు.

+పాసులు కల్గిన ఆహ్వానితులు ఉదయం 8 గంటల లోపు స్టేడియం వద్దకు చేరుకోవాలి.

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నియమనిబంధనలను అనుసరించి జరుపటానికి ప్రజలు సహకరించాలని కోరారు.

## సిఎం చంద్రబాబుపై జగన్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించే తీరు

విజయవాడ ఆగష్టు 14, ప్రభాతవార్త : ముఖ్యమంత్రిగా ఉన్నావ్ చంద్రబాబు నీ జీవితానికి ఇవే ఆఖరి ఎన్నికలు కావచ్చు పులివెందుల ఒంటిమిట్ట జడ్పీటిసి ఉపెన్నికల్లో అరాచకం దౌర్జన్యం ద్వారా అధికార పార్టీ అక్రమాలకు పాల్పడిందని మాజీ సిఎం జగన్‌రెడ్డి ఆంబోతు రంకెలు వేయడం ప్రజాస్వామ్యంలో తగ్గదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ ఎస్ఎం ఫైజాన్ గురువారం మీడియా



సమావేశంలో తెలిపారు. రామా కృష్ణ అని అనుకుంటే ఈ వయస్సులో పుణ్యం దక్కుతుందని లేకపోతే నరకానికి పోతావ్ ఇప్పటికైనా మార్పు తెచ్చుకో అని జగన్‌రెడ్డి సిఎం చంద్రబాబుకు హితబోధ చేయడం సైతాన్ వేదాలు వల్లించినట్లుగా ఉందని జగన్ రెడ్డి హయాంలో కుప్పంలో ఉప ఎన్నికల్లో జరిగిన అరాచకం బూత్‌ల ఆక్రమణ రిగ్గింగ్ ద్వారా అప్రజాస్వామిక పద్దతిలో గెలిచిన సంగతి మర్చిపోయావా జగన్‌రెడ్డి అంటూ ఫైజాన్ జగన్‌రెడ్డి నియంతృత్వ వైఖరిని విమర్శించారు. ఇకనైనా మాజీ సిఎం జగన్‌రెడ్డి పులివెందుల ఒంటిమిట్టల్లో ప్రజాస్వామ్య పద్దతిలో స్వేచ్ఛాయుత వాతావరణంలో గత 35 సంవత్సరాలుగా లేని పద్దతిలో ఓటింగ్ బ్యాలెట్ పద్దతిలో నిర్వహించడం చంద్రబాబు పరిపాలన దక్షతకు నిదర్శనమని ఇకనైనా సిఎం చంద్రబాబు పెద్దరికాన్ని గౌరవించి నియంతృత్వ పోకడలు మానుకొని రాష్ట్రాభివృద్ధికి ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వానికి సాకారం అందించాలని మాజీ సిఎం జగన్‌రెడ్డి, ఎస్ఎం ఫైజాన్ హితవు పలికారు.

## అజెంక్య డీవై పాటిల్‌తో ఎస్ఎల్జీ హాస్పటల్స్ ఒప్పందం

విజయవాడ, ఆగష్టు 14, ప్రభాతవార్త :తెలంగాణ, ఏపి ప్రజలకు తక్కువ ఖర్చుతో మంచి వైద్యమందించే దిశగా హైదరాబాద్ నిజాంపేటలో 800 పడకల ఆసుపత్రిని నిర్వహించడానికి అజెంక్య డీవై పాటిల్‌తో ఎస్ఎల్జీ హాస్పటల్స్ ఒప్పందం చేసుకున్నట్లు ఇరు సంస్థల ప్రతినిధులు ప్రకటించారు.అత్యవసర చికిత్సతో పాటు కాన్సర్, గుండె వైద్యంకు కూడా అందిస్తామన్నారు. దశలవారీగా ఈ ఆసుపత్రి నిర్మాణం చేస్తామని చైర్మన్ దండు శివరామరాజు, అజెంక్యా పాటిల్ తెలిపారు.

## ముంపు ప్రాంతాల్లో మేయర్, కమిషనర్ పర్యటన

గుంటూరు తూర్పు, ఆగస్టు 14 (ప్రభాతవార్త) : నగరంలో వర్షపు నీటిక ప్రభావితమైన చుట్టగుంటలోని మురికిపేట ప్రాంత ప్రజలకు నగర పాలక సంస్థ అండగా ఉంటుందని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమీషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. గురువారం వర్షపు నీటి ప్రభావిత ప్రాంతాలైన చుట్టగుంట, మురికిపేట ప్రాంతాలలో కమీషనర్‌తో కలిసి మేయర్ పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలో మరియు చుట్టు ప్రక్కన ప్రాంతాలలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఎగువ నుండి వర్షపు నీరు చుట్టుగుంట, మురికిపేట ప్రాంతాలలో భారీగా వరద నీరు చేరి, సదరు ప్రాంతాలలోని గృహ సముదాయాలలోకి వర్షపు నీరు చేరిందన్నారు. దాని కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని, తెలుసుకుని ఆయా ప్రాంతాలలో అధికారులతో కలిసి పర్యటించి ముంపు కారణమైన డ్రైన్ ఆక్రమణలను గుర్తించి వాటిని యుద్ధ ప్రాతిపదికన తొలగించామన్నారు.

## కూటమి పాలన పై నమ్మకంతో పులివెందుల టిడిపి జడ్పిటీసిని ఓటర్లు గెలిపించారు -ఎమ్మెల్యే డా.అరవిందబాబు

నరసరావుపేట, ఆగస్టు 14 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనపై నమ్మకంతో, జరుగుతున్న అభివృద్ధినిచూసి పులివెందుల నియోజకవర్గంలో టిడిపి జడ్పిటీసిలను అక్కడి ఓటర్లు గెలిపించటం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో



ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాస్వామ్యం30సంవత్సరాల తర్వాత అక్కడ గెలిచిందన్నారు. ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునేందుకు సియం చంద్రబాబు ఏర్పాట్లు చేసారని పేర్కొన్నారు. గతంలో ఆ నియోజకవర్గంలో ఎన్నికలలో కనీసం నామినేషన్‌లు సైతం వైఎస్సార్‌సిపి వేయనివ్వ లేదన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నిక నిర్వహించిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులపై అనవసర విమర్శలనుమాజీ సియం జగన్ మోహన్‌రెడ్డి చేస్తున్నారని తెలిపారు. గతంలో వైఎస్సార్‌సిపి వై నాట్ 175 నినాదం ఇచ్చారని తాము ఇప్పుడు వై నాట్ పులివెందుల అని ముందుకు వెళుతున్నామని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకం శుక్రవారం నుండి ప్రారంభంఅవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం నిరంతరం ప్రజల కోసం పని చేస్తుందని తెలిపారు. ఈ సందర్బంగా నియోజకవర్గ ప్రజలకుముందుగా స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు. విలేకరుల సమావేశంలో నాయకులు గుడూరు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కడప జిల్లాలో వైఎస్ కుటుంబం అరాచకాలు, హింసకు తెర: ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, ఆగస్టు 14 ప్రభాతవార్తః కడప జిల్లాలో వైఎస్ కుటుంబ 50 యేళ్ల అరాచకాలు, హింసకు తెరపడిందని గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ 50 యేళ్లుగా ప్రజాస్వామ్యానికి పాతరేసి ఎవరినీ ఓటేయనీయకుడా రిగ్గింగ్ చేసి



గెలిచారన్నారు. హత్యలు, దాడులు, ఆస్థుల ధ్వంసం, అఘాయిత్యాలతో ప్రజాస్వామ్యానికి పాతరేశారన్నారు. గొప్ప కుటుంబం అని చెప్పుకునే వైఎస్ కుటుంబ పులివెందులలో డిపాజిట్ కూడా తెచ్చుకోలేకపోయిందన్నారు. పులివెందుల, ఒంటిమిట్టలో టీడీపీని ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. 2024 ఎన్నికల్లో వైసీపీ 151 నుంచి 11కి పడేశారన్నారు. జగన్‌రెడ్డికి 2024 ఎన్నికలు చివరివన్నారు. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని జగన్‌రెడ్డిని హెచ్చరించారు. ప్రజాస్వామ్యాన్ని బతికించిన పులివెందుల, ఒంటిమిట్ట ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో కూడా ప్రజాస్వామ్యాన్ని బతికించాలని ఎమ్మెల్యే యరపతినేని విజ్ఞప్తి చేశారు.

## మూడు దశాబ్దాల రౌడీ రాజకీయానికి ముగింపు!

### - పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచింది!

### - మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

మాచర్ల, ఆగస్టు 14 ప్రభాతవార్త: పులివెందులలో మూడు దశాబ్దాల రౌడీ రాజకీయానికి కూటమి చెక్ పెట్టిందని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం అన్నారు. 30 ఏళ్లుగా నిరంకుశత్వ ఏకగ్రీవాలకు స్వస్తి చెప్పి, ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టేందుకు పులివెందుల, ఒంటిమిట్ట మండలాలకు జరిగిన జడ్పీటీసీ ఉప ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషన్‌కు కూటమి ప్రభుత్వం పూర్తిగా సహకరించిందని ఆయన పేర్కొన్నారు.



అభ్యర్థులు స్వతంత్ర్యంగా పోటీ పడగా ప్రజలు స్వేచ్ఛగా వారి ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. జగన్ రెడ్డి నియంతృత్వ పోకడలకు గతంలో జరిగిన స్థానిక సంస్థల నిరంకుశ ఏకగ్రీవాలే నిదర్శనం అని మండిపడ్డారు. పులివెందుల, ఒంటిమిట్టలో కూటమి బలపరచిన అభ్యర్థులు ఘన విజయం సాధించారని, అది ప్రజా విజయం అని కొనియాడారు. జగన్‌పై పులివెందుల ప్రజలు ఏ స్థాయిలో అసంతృప్తితో ఉన్నారో ఈ జడ్పీటీసీ ఎన్నికల్లో జరిగిన ఓటింగ్ సరళే నిదర్శనమన్నారు. ఇప్పటికైనా జగన్ నీచ రాజకీయాలు మాని బుద్ధి తెచ్చుకోవాలని హితవు పలికారు.

## నీరు చేరిన పాలాల్లో జాగ్రత్తలు పాటించండి: ఏడీఏ జగదీశ్వరరెడ్డి

మాచర్ల, ఆగస్టు 14 ప్రభాతవార్త: గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షానికి పత్తి చేల్లో అక్కడక్కడా నీరు నిలిచింది. ఈ పరిస్థితి రైతులు తగు జాగ్రత్తలు తీసుకుంటే నష్టపోకుండా ఉంటారని ఏడీఏ వి.జగదీశ్వరరెడ్డి అన్నారు. పత్తిపంటలో అధిక తేమ కారణంగా



కాయ కుళ్లిపోవడం, లింట్ దెబ్బతినే అవకాశం ఉంది. పువ్వు, కాయ రాలడం జరుగుతుంది. నీరు నిల్వ ఉన్న పొలాల్లో వెంటనే నీటిని తొలగించాలి లేకపోతే కలుపు పెరుగుతుంది, సూక్ష్మపోషక లోపాలు తలెత్తుతాయన్నారు. పొలాల నుంచి అదనపు నీటిని వీలైనంత త్వరగా తొలగించి, ఎకరాకు 10 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్ బూస్టర్ మోతాదును పూయడం వల్ల పంట రికవరీ సహాయపడుతుందన్నారు. చేల్లో కాయ కుళ్లిపోకుండా ఉండటానికి తెగులు మందులు పిచికారి చేసి నివారణ చర్యలు తీసుకోవాలన్నారు.

## పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచింది: యాగంటి

మాచర్ల, ఆగస్టు 14 ప్రభాతవార్త: అరాచకాలు, రిగ్గింగులతో ఇప్పటివరకు గెలుస్తూ వచ్చిన వైఎస్ అడ్డాలో మొదటిసారి ప్రజాస్వామ్యం గెలిచిందని మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. పులివెందుల, ఒంటిమిట్ట స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ విజయకేతనం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాచర్ల పట్టణంలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఇప్పటి వరకు ప్రజాస్వామ్యం ఖూనీ జరిగిన పులివెందులలో మొదటిసారి ప్రజాస్వామ్యం గెలవడం పట్ల ప్రజల్లో



హర్షం వ్యక్తం అవుతుందన్నారు. ప్రజలు నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకోవడం వల్ల కనీసం వైకాపాకు డిపాజిట్లు కూడా రాలేదని ఎద్దేవా చేశారు. 30 ఏళ్ల అరాచక పాలనకు అక్కడి ప్రజలు చరమగీతం పాడి జగన్‌కు బుద్ధి చెప్పారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అందిస్తున్న సుపరిపాలనకు తాజా ఎన్నికల ఫలితాలు నిదర్శనమన్నారు. ఓటమి భరించలేక మాజీ ముఖ్యమంత్రి అడ్డగోలుగా విమర్శలు చేయడాన్ని తప్పుబట్టారు. తండ్రి వయసున్న చంద్రబాబును జగన్ ఇష్టమొచ్చినట్లు దుర్భాషలాడటం మానుకోవాలని చెప్పారు. జగన్ సైకోకి ఆనందం పొందడానికి చంద్రబాబుపై విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. గత ఐదేళ్ల పాలనలో జగన్ చేసిన పరిపాలన వల్ల అన్ని వ్యవస్థలు నాశనమయ్యాయని విమర్శించారు. రాష్ట్రంలో ఎప్పుడు ఏ ఎన్నికలు జరిగినా జాతాలా పులివెందులలో వచ్చిన ఫలితాలే వస్తాయని యాగంటి పేర్కొన్నారు. పులివెందుల, ఒంటిమిట్టలో ఓటర్లు భయభ్రాంతులకు చేసింది వైసీపీ అని చెప్పారు. స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకున్న తర్వాత పులివెందుల ఓటర్ల మొహాల్లో కొత్త వెలుగులు నిండాయని అన్నారు. ఇకనైనా జగన్ తన బుద్ధి మార్చుకుని అధికార పార్టీపై విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.

## వైకాపాకు అంతిమయాత్ర తప్పదు: యరమల రామచంద్రారెడ్డి

మాచర్ల, ఆగస్టు 14 ప్రభాతవార్త: వైసీపీకి అంతిమయాత్ర తప్పదని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల ఫలితాలపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ వాడిన భాష దివాలాకోరుగా ఉందని ఎద్దేవా చేశారు. వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్నెన్ని దారుణాలు జరిగాయో



అన్నారు. ప్రజలు, ప్రతిపక్షాలు ఎప్పటికీ మర్చిపోరన్నారు. పులివెందుల, మాచర్ల, శ్రీకాళహస్తి, పీలేరు అసెంబ్లీ స్థానాల్లోకి స్థానిక సంస్థల్లో ఎవరికైనా నామినేషన్ వేయనిచ్చారా అని ప్రశ్నించారు. బీజేపీ ఎన్నికల కమిషన్ కలిసి చేస్తున్న ఓట్ల దొంగతనంపై రాహుల్ గాంధీ తప్పు పట్టడం విడ్డూరంగా ఉంది. నిజంగా ఓట్ల చోరీపై అభ్యంతరం ఉంటే రాహుల్ గాంధీ చేస్తున్న ఆందోళనలో ఎందుకు పాల్గొనలేదు. మీరు బీజేపీ తొత్తు. బీజేపీతో కలవడానికి రాహుల్‌గాంధీపై ఆరోపణలా. రాబోయే రోజుల్లో వైసీపీ అంతిమయాత్ర తప్పదన్నారు. రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డా శ్రీనివాసరావు, గాదె పుల్లారెడ్డి, కొమ్ము కోటేశ్వరరావు, వంగపాటి నాగరాజు, నాయకులు నారాయణరెడ్డి, బ్రహ్మారెడ్డి, వెంకటరెడ్డి, నాసర్‌వలి పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## స్వాతంత్ర్యదినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీలు

నరసరావుపేట, ఆగస్టు 14 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా కలెక్టరేట్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను కలెక్టర్ పి అరుణ్‌బాబు, జిల్లా ఎస్పీ కె శ్రీనివాసరావులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు పలు సూచనలు చేసారు. వర్షం పడే హెచ్చరికల



నేపథ్యంలో అందుకు అనుగుణంగా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని అన్నారు. అదే విధంగా ప్రత్యేకంగా ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న రా ష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటనకు సంబంధించి అధికారులకు వారు సూచనలు చేసారు. దీంతో పాటు వేడుకలలో భాగంగా ప్రభుత్వశాఖల ఆధ్వర్యంలో జిల్లాలో ఏడాది కాలంలో నిర్వహించిన వివిధ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ప్రత్యేక శకటాల ప్రదర్శన జిల్లా అధికారుల పర్యవేక్షణలో ఉండాలని తెలిపారు. వివిపి, వివిఐపి గ్యాలరితో పాటు స్టాల్‌ల ఏర్పాట్లను వారు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ శ్రీనివాసరావుల వెంట జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే, డిఆర్‌ఓ మురళి, ఆర్డీవో మధులత తదితరులు పాల్గొన్నారు.

## కొండవీడు ఈఎన్‌టీ వైద్యశాలలో ఆగస్టు15న ఉచిత మెగా వైద్యశిబిరం

నరసరావుపేట, ఆగస్టు 14 ప్రభాతవార్త : పట్టణంలోని కొండవీడు ఈఎన్‌టి వైద్యశాలలో ఆగస్టు 15న శుక్రవారం మెగా ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసిన్నట్లు ఛైర్మన్ డాక్టర్ కె జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతి ఏడాది క్రమం తప్పకుండా 25సంవత్సరాల నుండి



ఆగస్టు 15తో పాటు రిపబ్లిక్‌డే వంటి జాతీయ పర్వదినాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. చెవి, ముక్కు, గొంతులతో పాటు వినికిడి లోపం ఉన్న వారికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. చెవిటి మిషన్ పై 30శాతం రాయితీ అందిస్తామని పేర్కొన్నారు. వైద్య శిబిరానికి హాజరైన వారిలో ఆరోగ్యశ్రీ ఉన్న లేక పోయిన అపరేషన్లు అవసరమైతే ఉచితంగా నిర్వహించటం జరుగుతుందన్నారు. అదే విధంగా వైద్య శిబిరంలో డాక్టర్ కంజుల శ్రీ వర్షిణి, డాక్టర్ శేఖర్‌రెడ్డి, డాక్టర్ సుధీర్ తదితరులు వైద్యసేవలందిస్తారని డాక్టర్ జగన్ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మేనేజర్ మహేష్, స్వామి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## టిడ్కో కాలనీలో సమస్యలు పరిష్కరించాలి : ఎంఐఎం

నరసరావుపేట, ఆగస్టు 14 ప్రభాతవార్త : చిలకలూరిపేట రోడ్డులోని టిడ్కో కాలనీలో సమస్యలు పరిష్కారించాలని ఎంఐఎం నాయకులు మౌలాలి,మస్తాన్‌వలి అధికారులకు విజ్ఞప్తి చేసారు. గురువారం స్దానికులను కలిసి వారు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత రెండురోజులుగా



కురుస్తున్న వర్షాలకు భారీగా వరద నీరు ఇళ్ళలోకి చేరటంతో పాటు కనీసం నడిచే అవకాశం లేకుండా మోకాళ్ళ లోతు నీరురోడ్ల పై ప్రవహిస్తుందన్నారు. కాలనీలో కనీస మౌళిక వసతులు లేవన్నారు. 10సంవత్సరాల క్రితం కాలనీ ఏర్పాటు చేసిన అధికారులుఎవరూ అక్కడ వసతులు కల్పించే కార్యక్రమాలు చేయలేదన్నారు. వరద నీటితో పాటు పాములు, తేళ్లు వంటివి ఇళ్లలోకి వస్తున్నట్లు వారు తెలిపారు. ఇప్పటికే అనేక మంది అక్కడి సమస్యల వలన నివాసం ఉండలేక మరో చోటికి వెళ్లి పోయారని పేర్కొన్నారు. కనీసం ఇప్పటికైన ప్రజాప్రతినిధులు కళ్ళు తెరిచి సమస్యలను చూసి పరిష్కారించే విధంగా చర్యలు తీసుకోవాలని , తక్షణమే మంచినీరు, రోడ్డు,విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని నాయకులు మౌలాలి, మస్తాన్‌వలి లు విజ్ఞప్తి చేసారు.

## జగనన్న కాలనీలో వివాదాస్పదంగా రాత్రికి రాత్రి ఫెన్సింగ్ రాళ్ళు

నకరికల్లు, ఆగస్టు 14 ప్రభాతవార్త : మండల కేంద్రమైన నకరికల్లులో ఉన్న జగనన్న కాలనీలో రాత్రికి రాత్రి వివాదాస్పదంగా స్దలాలకుకొందరు వ్యక్తులు ఫెన్సింగ్ రాళ్లు ఏర్పాటు చేయటం చర్చనీయంశంగా మారింది. అధికారులు ఈ కాలనీకి చెందిన ప్లాట్లకు సంబంధించి గతంలో



ఆక్రమణలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయితే వారి హెచ్చరికలు ఎంత మాత్రం పట్టించుకోకుండా ఆక్రమణలు కొనసాగించటం విశేషం. తహశీల్దార్ కార్యాలయంకు స్దానికులు సమాచారం ఇవ్వడంతో కార్యాలయం నుండి ఆర్ఐ తమ సిబ్బందితో అక్కడకు వచ్చి ఫెన్సింగ్ వేసి ఆక్రమణలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ప్రజలు పరిసర పరిశుభ్రత పాటించండి

తిరువూరు, ఆగస్టు 14, ప్రభాతవార్త : తిరువూరు కురుస్తున్న వర్షాలకు ప్రజలకు ఎటువంటి డ్రైనేజీ సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు భాగంగా పట్టణంలో పలువార్డుల్లో పర్యటించినట్లు మున్సిపల్ కమీషనర్ కె మనోజ మాట్లాడుతూ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఆదేశాలతో పట్టణ సమస్యలను పరిష్కరించడంలో ముందుంటామన్నారు. వర్షాల వలన డ్రైనేజి సమస్య ఏర్పడితే మా



దృష్టికి తీసుకొచ్చినట్లయితే తక్షణమే చర్యలు తీసుకుని ప్రజలకు ఇబ్బంది కలుగకుండా కదా డ్రైనేజి ఏర్పాటు చేస్తామన్నారు. వర్షాల వల్ల అంటువ్యాధులు వచ్చే అవకాశము ఉన్నందున ప్రజలు చుట్టూ ఉన్న ప్రదేశాలను శుభ్రంగా ఉంచి, తప్పనిసరిగా కాచి చల్లార్చిన మంచి నీరు వేడి పదార్థాలు తీసుకోవాలని ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్త తీసుకోవాలని ప్రజారోగ్య భద్రతలో మున్సిపాలిటి పరిధిలో మేము ప్రతి వార్డులో దోమలు వృద్ది చెందకుండా జాగ్రత్తలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

## పులివెందుల్లో టీడీపీ గెలుపు ప్రజల విజయం: ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ

వినుకొండ,ఆగస్టు14,ప్రభాతవార్త: పులివెందుల్లో జరిగిన జెడ్పిటిసి ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సాధించిన గెలుపు ప్రజాస్వామ్య విజయమని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు అన్నారు. ఈ మేరకు గురువారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. వైకాపాకు డిపాజిట్ కూడా రాలేదంటే జగన్‌పై ఎంత ప్రజా వ్యతిరేకత ఉందో పులివెందుల తీర్పే చెబుతోందన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన ఎన్నికల్లో వైకాపా ఎన్ని కుట్రలు,అక్రమాలు చేసినా ప్రజలు మాత్రం న్యాయం,ధర్మం వైపే నిలబడ్డారని పులివెందుల ప్రజలను అభినందించారు. ప్రజలు కూటమి



ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామన్నారు. వచ్చే ఎన్నికల్లో పులివెందుల కోటను బద్దలు కొడతామన్నారు. విజయం సాధించిన తెదేపా అభ్యర్థి మారెడ్డి లతారెడ్డికి, తెదేపా నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు .

వినుకొండ,ఆగస్టు14,ప్రభాతవార్త: దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంతో మంది మహానుభావుల త్యాగ ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని ప్రతి ఒక్కరు సంతోషంగా వేడుకల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ప్రజాగ్రహం వెల్లుబికితే డిపాజిట్లు గల్లంతేనని జగన్‌కు తెలిసొచ్చింది : ప్రత్తిపాటి



చిలకలూరిపేట,ఆగస్టు14,ప్రభాతవార్త: పులివెందుల, ఒంటిమిట్టలో టిడిపి అభ్యర్థుల్ని గెలిపించి అరాచకశక్తుల ఆటకట్టించిన అక్కడ ప్రజానికానికి మాజీమంత్రి, స్దానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు ధన్యవాదాలు తెలిపారు. గురువారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ జడ్‌పిటిసి ఉప ఎన్నికల ఫలితాలలో జగన్‌కు ఇప్పటినుంచి నిద్రలేని రాత్రుళ్లు పులివెందుల ప్రజానీకానికి నిత్యసంబరాలు అని అన్నారు. నాలుగు దశాబ్దాలుగాత న కుటుంబ ఏలుబడిలో ఉన్న పులివెందుల గడ్డ తన కబంధ హస్తాలనుంచి జారిపోవడంపై జగన్ రగిలిపోతున్నాడని ప్రత్తిపాటి అన్నారు. ఉప ఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా జరగలేదని గొంతు చించుకునే ముందు తన హయంలో జరిగిన ప్రతి ఎన్నికపై జగన్ ఒకసారి ఆత్మావలోకనం చేసుకోవాలని అన్నారు. ఏదో సామెత చెప్పినట్లు తాను చేస్తే సంసారం, ఇతరులు చేస్తే వ్యభిచారం అన్నట్లు మాట్లాడినంతమాత్రన జగన్, వైసిపి నేతలు గత ఐదేళ్లలో చేసిన దారుణాలు మరుగున పడిపోవని ప్రత్తిపాటి తెలిపారు. 30 సంవత్సరాల తరువాత స్వేచ్ఛగా తన ఓటు తాను వేసుకున్నానన్న తన నియోజకవర్గ ఓటర్ మనోగతంపై జగన్ ఏం సమాధానం చెప్తాడని ప్రత్తిపాటి ప్రశ్నించారు. ప్రజలు తలుచుకుంటే తనను రోడ్డుమీదకు చేర్చగలరని, ప్రజాగ్రహం పెల్లుబికితే డిపాజిట్లు గల్లంతవుతాయని జగన్ ఇప్పటికైనా గ్రహించాలని ప్రత్తిపాటి అన్నారు. వైఎస్ కుటుంబం నాలుగు దశాబ్దాలుగా పులివెందులలో రక్తపుటేరులలో నడిపించిన రాజారెడ్డి రాజ్యాంగానికి నేటి ఎన్నికల ఫలితంతో శుభం కార్డు పడిందని అన్నారు. జగన్ బానిసత్వంలో మగ్గిపోతున్న ప్రజానీకానికి కూటమి ప్రభుత్వ సమర్దపాలనతో బానిస సంకెళ్లనుంచి విముక్తి లభించి, స్వేచ్ఛావాయువులు లభించాయని అన్నారు. తాను నియమించిన రాష్ట్ర ఎన్నికల కమీషనర్ నిబంధనల ప్రకారం నిర్భయంగా పనిచేస్తే తనకు పీడకలలే మిగులుతాయని జగన్‌కు బోధపడిందని అన్నారు. మ్మెల్యే ప్రత్తిపాటి

## పేదల జీవితాలకు సంజీవిని - ముఖ్యమంత్రి సహాయనిధి

చిలకలూరిపేట,ఆగస్టు14,ప్రభాతవార్త: అనారోగ్య సమస్యలతో పేదల జీవితాలు అర్దాంతరంగా ముగిసిపోకూడదన్న సదుద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే సంజీవిని వంటి సియంఆర్ఎఫ్(ముఖ్యమంత్రి సహాయనిధి)



పంపిణీని పునరుద్దరించారని మాజీమంత్రి, స్దానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గురువారం తన నివాసంలో పట్టణానికి చెందిన పలువురు లబ్దిదారులకు సియంఆర్ఎఫ్ చెక్కులు అందించారు. మొత్తం 31మంది లబ్దిదారులకు, వాటి కుటుంబసభ్యులకు రూ 28,13,197ల విలువైన చెక్కులను, ఎల్ఓసిలు పంపిణీ చేశారు. చిరుసాయమైనా పెద్ద లబ్ది కలిగిస్తుందనే మాట సియంఆర్ఎఫ్ పంపిణీతో రుజువైందని ప్రత్తిపాటి తెలిపారు. ఎంతటి అనారోగ్య సమస్యలతో బాదపడుతున్నవారైనా తమ వైద్యఖర్చుల కోసం ప్రభుత్వ సాయం పొందవచ్చునని అన్నారు. పేదలు తమ వ్యాధులకు సంబందించిన వివరాలతో ధరఖాస్తు చేసిన వెంటనే ప్రభుత్వం వేగంగా ముఖ్యమంత్రి సహాయనిధి పంపిణీ చేస్తుందని ప్రత్తిపాటి చెప్పారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఈ చిరుసాయాన్ని కూడా నిలిపివేసి, లక్షలాది పేద, మద్యతరగతి కుటుంబాలలో తీరని శోకం నింపాడని ప్రత్తిపాటి తెలిపారు. మానవత్వం ఉన్న ఎవరైనా పేదలకు ఆదుకోవడానికి ముందుకు వస్తారని, అలాంటిది గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ కఠినంగా వ్యవహరించి పేదల జీవితాలలో చీకటి నింపాడని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ, మండల నాయకులు పాల్గొన్నారు.

## కడపజిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ కుమారుడు నిశ్చితార్ధ వేడుకలో ప్రత్తిపాటి

చిలకలూరిపేట,ఆగస్టు14,ప్రభాతవార్త: కడపజిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ కుమారుడు ప్రహర్ష నిశ్చితార్ధ వేడుకలు కావలి పట్టణంలోని గాయత్రి నగర్‌లో ఉన్న ఎస్‌యంకె కళ్యాణమండపంలో జరిగాయి. ఈ వేడుకలలో మాజీమంత్రి, శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు తన



సహచర శాసనసభ్యులు డి వెంకట కృష్ణారెడ్డితో కలసి నూతన జంటను ఆశీర్వదించారు.

## సాతులూరు గ్రామంలో ప్రత్తిపాటి పర్యటన

నాదెండ్ల,ఆగస్టు14,ప్రభాతవార్త: మండలంలోని సాతులూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన రెడ్డమ్మ హోమ్‌ఫుడ్స్ అండ్ బేకర్స్‌ను గురువారం మాజీమంత్రి, స్దానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా దానిని ఏర్పాటుచేసిన నిర్వాహకులకు అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల మండల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, చిలకలూరిపేట, యడ్లపాడు మండలాల టిడిపి అధ్యక్షులు జవ్వాజి మదన్‌మోహన్, కామినేని సాయిబాబు, మండల, గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి హయాంలో వాగులు ఆధునీకరణ, వంతెనల మరమ్మత్తులు లేని కారణంగా ప్రజలకు ఇబ్బందులు : జనసేన నాయకుడు పెంటేల బాలాజీ

చిలకలూరిపేట,ఆగస్టు14,ప్రభాతవార్త: భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో వాగులు పొంగి ప్రమాదాలు పొంచి ఉండే అవకాశం ఉందని, ఆ తరుణంలో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తుఫాన్‌ల కారణంగా వాగులు పరివాహక ప్రాంతాలలోని రైతులు ప్రాణాలు అరచేతులతో పెట్టుకునే పరిస్దితి నెలకొందని, చిలకలూరిపేట నియోజకవర్గంలో పలు



మార్గాలలో వంతెనలు ప్రమాదకరంగా ఉన్నాయని, గత వైసిపి ప్రభుత్వంలో వాగుల ఆధునీకరణ, మరమ్మత్తులు చేయకపోవడంతో ఈ దుస్దితి ఏర్పడిందని ఆరోపించారు. పల్నాడు జిల్లాలో మొత్తం 59 వాగులు ఉన్నాయని, ఆక్రమణల వల్ల వర్షాలు కురిసినప్పుడు వాటి వరద పొలాలలోకి పోటెత్తుతుందని బాలాజీ పేర్కొన్నారు. వైసిపి ఐదేళ్ల కాంలో పూడిక తీయకపోవడంతో మట్టి, ఇసుక బాగా పేరుకుపోయిందని అన్నారు. దీనితోపాటు వాగుల కరకట్టలు కూడా బాగా బలహీనంగా మారాయని, కొన్నిచోట్ల గండ్లు పడ్డాయని గుర్తుచేశారు. నియోజకవర్గంలో నక్కవాగు, కుప్పగంజి, ఓగేరువాగులు, గణపవరం, యడ్లపాడు చిలకలూరిపేట మండలాలల మీదుగా 30 కిలోమీటర్లు ప్రవహిస్తాయని వెల్లడించారు. ప్రతి సంవత్సరం వాగు పరివాహక ప్రాంతాలలో పొలాలు, నివేశనా స్దలాలు ముంపుకు గురై రైతులకు అపార నష్టం మిగులుస్తున్నాయని తెలిపారు. వీటితో పాటు పలు మార్గాలలో వంతెనలు ప్రమాదకరంగా మారాయని వివరించారు.

## ముంపు పొంతాల్లో ఎమ్మెల్యే పర్యటన

ఎ కొండూరు, ఆగష్టు 14, ప్రభాతవార్త :ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు నియోజకవర్గ ప్రజలంటే ధ్యాస శ్వాసగా పనిచేస్తూ నియోజకవర్గ ప్రజలతో మమేకమై ద్యాస శ్వాసగా ప్రజాసేవే ఊపిరిగా పనిచేస్తూ తనదైన రాజకీయ ఉద్యమనేత స్టైల్లో తిరువూరు పట్టణంలోని మున్సిపల్ వీధుల్లో సైకిల్‌పై చక్కర్లు కొడుతూ ఈ రోడ్డు వర్షాల వల్ల అధ్వాన్నంగా తయారైన రహదార్లు డ్రైన్‌లు పారిశుధ్యంపై దృష్టిపెడుతూ అధికారులను సైతం ఉరుకులు పరుగులు పెట్టించడం ప్రజాసేవ పట్ల ఎమ్మెల్యే శ్రీనివాస్‌కు ఉన్న శ్రద్ధకు నిదర్శనం గతంలో వివిధ పార్టీలు ఎమ్మెల్యేగా గెలుపొందగా ఈ విధంగా వార్డుల్లో సైకిల్‌పై చక్కర్లు కొడుతూ ప్రజలను కలుసుకుంటూ సమస్యల పరిష్కారమే ఊపిరిగా ఒక శ్రామికుడిగా పనిచేయడం తిరువూరు రాజకీయ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయమని పట్టణ నియోజకవర్గ ప్రజలు కితాబివ్వడం ఎమ్మెల్యే ఆశ్రిత పక్షపాతం, కులమత వర్గ విచక్షణ పార్టీలకు అతీతంగా సేవ చేయడం నియోజకవర్గ ప్రజలు రైతులు కార్మికులు విద్యార్థిని విద్యార్థులు చేసుకున్న పుణ్యంగా భావిస్తున్నారు.

## శక్తియాప్ .. మహిళల ధైర్యసాహసాలకు రక్షణ కవచం

ఎ కొండూరు, ఆగష్టు 14, ప్రభాతవార్త :ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కంభంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పిఎస్ఐ ఎండి కరీముల్లా ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో కలిసి శక్తియాప్‌పై అవగాహన కల్పించారు. ఈ శక్తియాప్ వినియోగం వల్ల మహిళలకు రక్షణ భద్రత ఇంకా ఇతర నేరాలు ఘోరాల నుండి రక్షణ పొందవర్చని



ఈ యాప్‌ను ప్రతి ఒక్కరు వినియోగించుకుంటూ సంఘ వ్యతిరేక శక్తుల ఆటలు కట్టించి ప్రతి ఒక్క మహిళలు యువతులు వీరనారీమణుల్లా ధీరత్వం చూపించాలని మహిళలు యువతులు ప్రతిఘటనకు ఈ శక్తి యాప్ ఎంతో ధైర్యసాహసాలను నూరిపోస్తుందని పిఎస్సై ఎండి కరీముల్లా తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎ కొండూరు పోలీస్‌స్టేషన్ మహిల కానిస్టేబుళ్లు అజ్మీర జ్యోతి, యార్లగడ్డ త్రివేణి, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఝాన్సీరాణి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల తరపున స్వరంగా వినిపించాలి

**-నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ సభ్యురాలు విజయ భారతి సయాని**

**-విజ్ఞాన్స్ వర్సిటీలో మానవ హక్కులపై నేషనల్ వర్క్‌షాప్**

పొన్నూరు, ఆగస్టు 14,ప్రభాతవార్త: ప్రజల మానవ హక్కులకు భంగం కలిగినప్పుడు బాధితుల తరపున విద్యార్థులు తమ స్వరాన్ని వినిపించాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ సభ్యురాలు విజయ భారతి సయాని అన్నారు.చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ లా, నేషనల్ హ్యూమన్ రైట్స్ కమీషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో రోల్ ఆఫ్ ఎన్‌హెచ్‌ఆర్‌సీ(నేషనల్ హ్యూమన్ రైట్స్ కమీషన్) ఇన్ ప్రొటెక్షన్ ఆఫ్ ఫండమెంటల్ అండ్ హ్యూమన్ రైట్స్ అనే అంశంపై జాతీయస్థాయి వర్క్‌షాప్‌ను గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన న్యూఢిల్లీలోని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమీషన్ సభ్యురాలు విజయభారతి సయాని మాట్లాడుతూ వ్యక్తుల ప్రాణం, స్వేచ్ఛ, గౌరవం, సమానత్వం వంటి మౌలిక హక్కులను కాపాడటంలో ఎన్‌హెచ్‌ఆర్సీ ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. ప్రభుత్వ సంస్థలు, పోలీసు, ఇతర అధికారుల దుర్వినియోగం వల్ల హక్కులు ఉల్లంఘించబడినప్పుడు, బాధితుల నుండి నేరుగా ఫిర్యాదులు స్వీకరించడమే కాకుండా తగిన న్యాయం చేకూరుస్తామన్నారు. హక్కుల రక్షణ కోసం కొత్త




చట్టాలు, విధానాలు, సంస్కరణలపై ప్రభుత్వానికి సలహాలు కూడా ఇస్తామన్నారు. మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, ఖైదీలు, మైనార్టీలు వంటి వర్గాల హక్కులను రక్షించడానికి ప్రత్యేక చర్యలు తీసుకొంటున్నామన్నారు. మానవ హక్కుల ఉల్లంఘనలకు సంబంధించిన ఫిర్యాదులను స్వయంగా, లేదా అర్హత ఉన్నవారి ద్వారా స్వీకరించి, విచారణ చేపట్టి సమస్యలకు పరిష్కార మార్గాలను సూచిస్తామన్నారు. ప్రజలలో హక్కుల గురించి అవగాహన పెంచడానికి సదస్సులు, శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. హక్కుల పరిస్థితి గురించి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు నివేదికలు సమర్పించి, అవసరమైన మార్పులు చేయడం కోసం సూచనలు కూడా అందిస్తామన్నారు. మరో అతిథి విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు గురించి విద్యార్థులకు వివరించారు. ప్రతి హక్కు వ్యక్తి స్వేచ్ఛ, సమానత్వం, గౌరవాన్ని కాపాడటానికి ఉద్దేశించబడిందన్నారు. అందులో సమానత్వ హక్కు, చట్టం ముందు అందరూ సమానులేనని, మతం,జాతి,కులం, లింగం, జన్మస్థలం ఆధారంగా వివక్ష నిషేధం చూపరాదన్నారు. అదే విధంగా స్వేచ్ఛా హక్కు అభిప్రాయం వ్యక్తం చేయడం, సమావేశం, సంఘాలు ఏర్పాటు చేయడం, దేశంలో ఎక్కడైనా నివసించడం, ఎటువంటి వృత్తి లేదా వ్యాపారం చేయవచ్చునన్నారు. చట్టబద్ధమైన ప్రక్రియ లేకుండా ఎవరినీ అరెస్టు చేయరాదన్నారు. 14సంవత్సరాల లోపు పిల్లలను ప్రమాదకరమైన పనుల్లో పనిచేయించడం కూడా నిషేధమన్నారు. అనంతరం విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ లా ప్రత్యేకంగా నిర్వహించబోతున్న లీగల్ లిటెరసీ అండ్ అవేర్‌నెస్ కాంపెయిన్ అండ్ కాంపిటీషన్స్ ఆన్ చైల్డ్ రైట్స్-2025కు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వీసి ప్రొఫెసర్ పి.నాగభూషణ్ ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, డైరెక్టర్లు, లా డిపార్టుమెంట్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిల్లపల్లి శ్రీనివాసరావు కుమార్తె నిశ్చితార్థ వేడుకకు హాజరైన మంత్రి లోకేష్..



మంగళగిరి, ఆగస్టు 14, ప్రభాతవార్త : మంగళగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్, ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు చిన్న కుమార్తె నిశ్చితార్థ వేడుకకు విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. మంగళగిరి పట్టణం గౌతమ్ బుద్ధ రోడ్ లోని చిల్లపల్లి నాగేశ్వరరావు పార్వతిల కల్యాణ మండపంలో జరిగిన నిశ్చితార్థ వేడుకలో పాల్గొని కాబోయే దంపతులు చాముండేశ్వరి, సాయి వివేక్ లను ఆశీర్వదించారు. కాబోయే దంపతులకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## నీట మునిగిన పంట పొలాల పరిశీలన

తాడేపల్లి,ఆగష్టు 14,ప్రభాతవార్త : మంగళగిరి పరిసర ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల ప్రభావంతో పలుపంట పొలాలు నీట మునిగిపోయాయి.రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ జవ్వాది కిరణ్‌చంద్ పంట పొలాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి "పంటకు కలిగిన నష్టంపై సంబంధిత శాఖాధికారులతో చర్చించి నష్టపరిహారం కోసం ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తాము" అని



హామీ ఇచ్చారు.రైతులు తమ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని,ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని వాపోయారు.దీనిపై జవ్వాది కిరణ్‌చంద్ స్పందిస్తూ కూటమి ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడుతుందని తెలిపారు.హైలెవెల్ ఛానల్‌కి సంబంధించిన లాకులను ఎత్తి పంట పొలాల్లో నిల్వఉన్న నీరు బయటకు వెళ్ళేందుకు చర్యలు చేపట్టారు.పంట పొలాలు సందర్శించిన వారిలో మండల వ్యవసాయ అధికారిణి శైలజ, మండల కోఆర్డినేటర్ ..., బీసీ సెల్ అధ్యక్షులు జాలాది సందీప్,నాగళ్ల రామకృష్ణ,పుట్ల శ్రీనివాసరావు,ప్రసాద్,కంచర్ల బుల్లబ్బాయ్,బొర్రా శ్రీకాంత్,ఎల్లయ్య,ఓంకార్, దానియేలు,రత్నరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన కెఎల్ ఫార్మసీ కళాశాల జాతీయ స్థాయి వర్క్‌షాప్

తాడేపల్లి,ఆగష్టు 14,ప్రభాతవార్త : కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో కెఎల్ ఫార్మసీ కళాశాల జాతీయ స్థాయి వర్క్‌షాప్ ఘనంగా ముగిసింది.ఐసిఎంఆర్,డిహెచ్ఆర్ ఆర్థిక సాయంతో ప్రెసిషన్ మెడిసిన్‌ను ముందుకు తీసుకెళ్లడానికి ఫార్మకో జీనోమిక్స్ పై కెఎల్ ఫార్మసీ కళాశాల రెండు రోజుల జాతీయస్థాయి కార్యశాల జరిగింది.కెఎల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ,భారత ప్రభుత్వం,ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్),డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్ రీసెర్చ్(డిహెచ్ఆర్) సంయుక్తఆధ్వర్యంలో క్లినికల్ ప్రాక్టీస్‌లో ఫార్మకో జీనోమిక్స్, ఆప్టిమైజింగ్ డ్రగ్ థెరపీ త్రూ పర్సనలైజ్డ్ మెడిసిన్‌పై నిర్వహించిన రెండు రోజుల కార్యశాలకు వివిధ దేశాల్లోని ఆయా యూనివర్సిటీలకు చెందిన పలువురు ప్రొఫెసర్లు,దేశంలోని పలు యూనివర్సిటీల శాస్త్రవేత్తలు,ప్రొఫెసర్లు పదుల సంఖ్యలో పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు.కార్యశాలకు పుదుచ్చేరికి చెందిన జిపిమర్ నుండి డాక్టర్ జయంతి మథయ్యన్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు.మంగళగిరి ఎన్నారై ఆస్పత్రి నుండి డాక్టర్ జి.శ్రీనివాస్ గౌరవఅతిథిగా హాజరయ్యారు.కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎస్.జగన్నాథరావు,ఆర్ అండ్ డి,లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ ప్రొఫెసర్ బుచ్చి నల్లూరి,కెఎల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.వశ్వర్థ్యలు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ముఖ్యఅతిథి డాక్టర్ జయంతి మథయ్యన్ మాట్లాడుతూ రోగుల జన్యు ఆకారంకు అనుగుణంగా ఔషధ చికిత్సను రూపొందించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ఇతర ప్రముఖ వక్తలు పుదుచ్చేరికి చెందిన జిపిమర్ డాక్టర్ ఉప్పుగుండూరి ఎస్.చక్రధర్‌రావు,ఊటీకి చెందిన జెఎస్ఎస్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ డాక్టర్ కె.పి.అరుణ,మణిపాల్ యూనివర్సిటీ నుండి హాజరైన డాక్టర్ మహదేవ్ రావు,విజయవాడకు చెందిన ఎన్ అమెరికన్ క్యాన్సర్ సెంటర్ నుండి హాజరైన డాక్టర్ రవికిరణ్ బొబ్బా,డాక్టర్ సదిపల్లి శ్రావణి,యుఎస్ఎ టెక్సాస్ నుండి డాక్టర్ రవి రామలింగం,సిజెనే రిపబ్లిక్ పాలక్కు యూనివర్సిటీ నుండి హాజరైన డాక్టర్ అల్లంది చరణ్‌రాజ్ గౌడ్‌లు పాల్గొని నిర్దిష్ట వ్యాధులకు జన్యు పరీక్ష యొక్క ప్రాముఖ్యతను,వ్యక్తికి జన్యు శ్రేణి అవసరాన్ని గురించి వివరించారు.డాక్టర్ రవికుమార్ చిలుకోటి,ఎంజీఎ టెక్ సింగపూర్ ప్రైవేట్ లిమిటెడ్,ప్రెసిషన్ మెడిసిన్,ఫిజిక్స్ లో ఎపిజెన్ ఆధారిత టార్గెటెడ్ ఎన్‌రిచ్‌మెంట్ యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేశారు.డాక్టర్ ఎన్.శ్రావణి,జీన్ టు క్యూర్ పీడియాట్రిక్ క్యాన్సర్‌లో వర్చ్యులైజ్డ్ మెడిసిన్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.వివిధ రాష్ట్రాల నుండి దాదాపు 50మంది పిహెచ్‌డి స్కాలర్లు,పరిశోధకులు విద్యార్థులు,అధ్యాపకులు కార్యశాలలో నమోదు చేసుకొని పాల్గొన్నారు.కార్యక్రమానికి డాక్టర్ చక్రవర్తి అధ్యక్షత వహించగా,డాక్టర్ పి.రజనీకాంత్,డాక్టర్ బి.జీవన్‌కుమార్ కన్వీనర్లుగా వ్యవహరించారు.వర్సిటీ ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్ ప్రకాష్,డాక్టర్ ఎన్.వెంకటరామ్,డాక్టర్ కె.రాజశేఖరరావు,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు,కెఎల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కిమ్స్ శిఖర హాస్పిటల్..లో అవయవదానంపై అవగాహన సదస్సు



గుంటూరు (మెడికల్),ఆగష్టు 14,ప్రభాతవార్త : ప్రపంచ అవయవ దాన దినోత్సవం సందర్భంగా కిమ్స్ శిఖర హాస్పిటల్ గుంటూరు ఆధ్వర్యంలో అవయవదానం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కిమ్స్ శిఖర హాస్పిటల్ గుంటూరు ప్రపంచ అవయవ దాన దినోత్సవం 2025ను 'ఆన్సరింగ్ ది కాల్' అనే థీమ్‌తో నిర్వహించారు.కిమ్స్ శిఖర హాస్పిటల్ వైద్య బృందం అవయవదానంపై ప్రాముఖ్యత మరియు సమాజంపై దాని ప్రభావం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఒక వ్యక్తి అవయవ దానం వల్ల సుమారు 8మంది ప్రాణాలు కాపాడగలమని, అవయవాలను కేవలం దానం ద్వారా మాత్రమే సమకూర్చుకోగలమే కానీ ఎన్ని కోట్లు ఖర్చుపెట్టినా అవయవాలను సృష్టించ లేమని,పుట్టిన శిశువు నుండి 90ఏళ్ల వయస్సున్న వారి వరకూ అవయవ దానం చేయవచ్చున్నారు.అవయవదానం చేయదలచినవారు జీవన్‌దాన్ పోర్టల్‌లో తమ పేరు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని కిమ్స్ శిఖర హాస్పిటల్ వైద్యుల బృందం తెలియజేశారు.కార్యక్రమంలో డాక్టర్ సూరా ప్రదీప్‌కుమార్‌రెడ్డి,డాక్టర్ చిట్టెం లక్ష్మణ్ రావు,డాక్టర్ విష్ణుప్రసాద్,డాక్టర్ ప్రతాప్ మౌళి,డాక్టర్ శరత్ చంద్ర పాల్గొని ప్రసంగించారు.

## ఆంధ్రప్రదేశ్‌ను కరువు రహిత రాష్ట్రంగా చేయడమే లక్ష్యం

బాపట్ల,ఆగస్టు14,ప్రభాతవార్త: ఆంధ్ర ప్రదేశ్ ను కరవు రహిత రాష్ట్రంగా చేయడమే లక్ష్యమని ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. జల వనరులు, నీటిపారుదల అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, సాగునీటి సంఘాల నాయకులతో అమరావతి నుంచి గురువారం



రాష్ట్ర ముఖ్యమంత్రి వీక్షణ సమావేశం నిర్వహించారు. వీక్షణ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ భూగర్భ జలాలు పెంచడానికి అధికారులు, సాగునీటి సంఘాల నాయకులు సంయుక్తంగా కృషి చేయాలన్నారు.. సాగు, తాగునీటి చెరువులు, కాల్వలు అన్నింటిని నీటితో నింపాలన్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న చెరువులు, కాల్వల మరమ్మతు పనులలో ఏపీ ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. జలవనరులను కాపాడుకోవడంలో సాగునీటి సంఘాల నాయకులు భాగస్వామ్యం కావాలన్నారు. భూగర్భ జలాలు పెంచితే పర్యావరణం మెరుగుపడుతుందన్నారు. పూడిక తీత పనులు పూర్తిగా చేయాలని, ఆయకట్టు చివరి భూములకు నీరందించడం లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఆటో మిషన్ మోడ్ లో పని చేయాలన్నారు. వ్యవసాయ, జల వనరులశాఖ అధికారులు కలిసి పనిచేస్తేనే మంచి ఫలితాలు లభిస్తాయన్నారు. రిజర్వాయర్లు, కాల్వలు పొంగి పారితే నష్ట అపారంగా లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, జల వనరుల శాఖ ఎస్సీ అబూతలీమ్, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

బాపట్ల,ఆగస్టు14,ప్రభాతవార్త: బాపట్లలో 79 వ భారత స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. భారీ వర్షాల కారణంతో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాతీయ పండుగను నిర్వహించాలన్నారు. బాపట్ల మహిళా ఇంజినీరింగ్



కళాశాల ఆడిటోరియంలో వేడుకలు నిర్వహిస్తున్న నేపథ్యంలో గురువారం సంబంధిత కళాశాల ప్రాంగణాన్ని కలెక్టర్ పరిశీలించారు. వర్షాలు వచ్చినప్పటికీ జాతీయ పండుగను వైభవంగా జరపాలన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరవుతారని ఆయన తెలిపారు.. కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాలు, స్టాల్స్ ప్రదర్శన నిర్వహించే ప్రాంతాలను ఆయన పరిశీలించారు. త్వరగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు.ఆయన వెంట జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియా, తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల డ్రాపౌట్స్ ను నిరోధించాలి

బాపట్ల,ఆగస్టు14,ప్రభాతవార్త: "ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రామ్‌నుబలోపేతం చేసి డ్రాప్‌ఔట్స్ నిరోదానికి చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి పురుషోత్తం తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్య సాధన మరియు జాతీయ విద్యా విధానం లో బాగంగా గురువారం స్థానిక గౌతమ్ హోటల్‌లో స్కూలింగ్. బిల్డింగ్ బ్లాక్స్ అనే అంశం పై మండల విద్యాశాఖాధికారులు 1. 2 ల తో పాటు వివిధ సంక్షేమ శాఖల అధికారులు తో మరియు సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులతో వర్క్ షాప్ ని జిల్లా




విద్యాశాఖాధికారి శ్రీ.పురుషోత్తమ్ మరియు అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్,సమగ్ర శిక్ష శ్రీ.ఎం.నాగిరెడ్డి గారి సంయుక్త అధ్యర్యము లో గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా డీఈవో పురుషోత్తం మాట్లాడుతూ వర్క్ షాప్ లో పిఎన్ఎల్ ప్రోగ్రామ్ ని బలోపేతం డ్రాప్ ఔట్స్ నిరోధం పై చర్యలకు సూచనలు, సిడబ్ల్యూఎస్ఎన్ బాలిక విద్య, గిరిజన మరియు గ్రామీణ పిల్లలు విద్యార్థులు కి దూర విద్యను సచివాలయ స్థాయి ప్రవేశాల కల్పనను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. సెమి సీజనల్ హాస్టల్స్ ,సెమి కెజిబివి లు ఏర్పాటు , మౌలిక సదుపాయాలు కల్పన, గ్రంథాలయాలు మరియు గ్రంధపాలకులు నియామకం, ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమాల బలోపేతం పై బృంద చర్చలు నిర్వహించారు.వర్క్ షాపులో తీసుకున్న సూచనలను జిల్లా స్థాయిలో మదింపు చేసి తుది ప్రతిపాదనలు ఈ నెల 18వ తేది రాష్ట్ర స్థాయి లో జరగబోయే రాష్ట్ర సమగ్ర శిక్ష పథక సంచాలకులు మరియు రాష్ట్రవిద్య సంచాలకులు, అమరావతి వారికి అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపవిద్యా శాఖాధికారులు గంగాధర్, సురేష్, సెక్టోరల్ అధికారులు బి.మోజెస్ ఎఎంవో, వి.సత్యసాగర్ ఎఎల్ఎస్,జోష్ణ ఐఈ కోఆర్డినేటర్, శ్రీనివాసులు రెడ్డి సిఎంవో, ఎం. చారులత జిడిసివో, శ్రీనివాసరావు ఎఎస్‌వోలు తదితరులుపాల్గొన్నారు.

## వర్సిటీలో విగ్రహాలపై కూలిన చెట్లు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్ట్14, ప్రభాతవార్త: గడిచిన రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వర్సిటీలో పలు ప్రాంతాలు నీటమునిగిన విషయం తెలిసిందే. ఈక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్రంథాలయం వద్ద ఏర్పాటు చేసిన థింకర్స్ పార్క్‌లో కొన్ని చెట్లు విరిగి ఆ విగ్రహాలపై పడ్డాయి. ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్తలు, మేధావుల విగ్రహాలను థింకర్స్ పార్క్‌లో ఏర్పాటుచేశారు. గొప్ప ఆలోచనతో ఏర్పాటుచేసిన థింకర్స్ పార్క్‌లో చెట్లు విరిగిపడ్డా కూడా వాటిని తొలగించలేదు. అలాగే కొన్ని విభాగాల్లోకి వెళ్ళలేని పరిస్థితి వచ్చింది. ప్రిన్సిపాల్స్ కార్యాలయం, నానోటెక్నాలజీ విభాగం, హెచ్ఆర్ఎం భవన్, వాణిజ్య భవన్ వంటి ప్రాంతాల్లో నీరు నిలిచింది. గతేడాది కూడా భారీ వర్షాలు కురవడంతో లైబ్రరీ సెల్లార్‌లోకి వర్షపునీరు చేరడంతో పుస్తకాలు తడిచాయి. అప్పట్లో తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టిన అధికారులు మళ్ళీ వాటిజోలికి పోలేదు. అలాగే వర్షపు నీరు బయటకు వెళ్ళేందుకు గతంలో వేసిన తూములను సరిచేసి, ప్రొక్లెయిన్‌తో కాలువలు తవ్వి నీటిని మళ్ళించారు. అలా తాత్కాలిక పద్ధతిలో రూ.లక్షలు ఖర్చు చేశారనే వాదన వినిపించింది. ఆనిధులను శాశ్వత పరిష్కారం చూపేందుకు వినియోగించినట్లయితే ప్రస్తుతం వర్సిటీకి వర్షం ముప్పు ఉండేదికాదని విద్యార్థి సంఘాలు పేర్కొంటున్నాయి, అధికారులు ముందుచూపుతో ఆలోచించి భారీ నష్టాల జరుగకముందే సరైన చర్యలు తీసుకోవాలని విన్నవిస్తున్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవానికి విస్తృత ఏర్పాట్లు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్ట్14, ప్రభాతవార్త: 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు వర్సిటీ ముస్తాబౌతుంది. శుక్రవారం జరిగే ఈ వేడుకలను వ్యాయామ విద్య కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. వేడుకల ఏర్పాట్లును వ్యాయామ విద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.పి.ఎస్.పాల్‌కుమార్ పర్యవేక్షించారు. విద్యార్థులు, పరిశోధకులు ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంలో ఏర్పాట్లు చేస్తున్నారు. వర్షం వచ్చినా ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసేందుకు అధికారులు ముందస్తు ప్రణాళికలు చేస్తున్నారు. ఉదయం 9గం.లకు జరిగే ఈ వేడుకలకు వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్, కోఆర్డినేటర్‌లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, పరిశోధకులు, ఉద్యోగులు, విద్యార్థులు హాజరుకావాలని పాల్‌కుమార్ కోరారు.

**పీజీ కోర్సుల ఫలితాలు విడుదల**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని బి.ఆర్క్ కోర్సు 5/5 రెండవ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను సిఇ ఆలపాటి శివప్రసాదరావు గురువారం విడుదల చేశారు. 36మందికి 22మంది ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. అలాగే యంఎస్సీ ఫారెస్ట్రీ కోర్సు 4వ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను కూడా విడుదల చేశారు. 21మందికి 21మంది ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు.

**యం.టెక్ పరీక్షల షెడ్యూల్**

వర్సిటీ పరిధిలో యం.టెక్ కోర్సు 4వ సెమిస్టర్ రెగ్యులర్, సప్లమెంటరీ పరీక్షల షెడ్యూల్‌ను సిఇ విడుదల చేశారు. ఈనెల 18వ తేదీలోగా విద్యార్థులు ఫీజు చెల్లించాలని, రూ.100 ఫైన్‌తో 21లోగా చెల్లించవచ్చునన్నారు.

## 24న చిలకలూరిపేట మార్కెట్‌యార్డ్ ఛైర్మన్‌గా షేక్ కరిముల్లా, వైస్ ఛైర్మన్‌గా పిల్లి కోటేశ్వరరావు, డైరక్టర్లు ప్రమాణ స్వీకారం





చిలకలూరిపేట, ఆగస్టు 14, ప్రభాతవార్త: చిలకలూరిపేట వ్యవసాయ మార్కెట్ కమిటి నూతన కార్యవర్గం ఈనెల 24వ తేదిన ప్రమాణస్వీకారం చేయనుంది. ఈ మేరకు ఈనెల 12వ తేదిన ప్రభుత్వం అధికార ఉత్తర్వులు జారీచేసింది. మార్కెట్ కమిటి నూతన ఛైర్మన్‌గా టిడిపి సీనియర్ నాయకులు షేక్ కరిముల్లా, వైస్ ఛైర్మన్‌గా పిల్లి కోటేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. గౌరవ ఛైర్మన్‌గా స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు వ్యవహరించనున్నారు. డైరక్టర్లుగా జాష్టి రవి, పోపూరి హనుమంతరావు, ఆముదాల లీలా కిషోర్, చెన్నంశెట్టి పద్మ, నెల్లూరి శాంతిప్రియ, జి అంజలి, పల్లపు సుమలత, అనంత వీరకుమారి, కూరపాటి మల్లీశ్వరి, మందా దుర్గాభవాని, మొగిలి వెంకటనారాయణ, కాట్రు శ్రీనివాసరావు, షేక్ అబ్దుల్ నబీలు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. వీరితోపాటు ఎక్స్ అఫిషియో సభ్యులుగా యడ్లపాడు, సొలస ప్రాథమిక పరపతి సంఘాల అధ్యక్షులు, నరసరావుపేట అసిస్టెంట్ డైరక్టర్ ఆఫ్ అగ్రికల్చరల్, మున్సిపల్ ఛైర్మన్, జిల్లా వ్యవసాయ వాణిజ్య శాక మార్కెటింగ్ అధికారులు వ్యవహరించనున్నారు.

## నేడు చీఫ్‌విప్ జీ.వీ ఆధ్వర్యంలో ప్రజాదర్బార్

వినుకొండ,ఆగస్టు14,ప్రభాతవార్త: నేడు ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆధ్వర్యంలో పట్టణంలోని కొత్తపేట నందు గల కార్యాలయం వద్ద ప్రజాదర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని కార్యాలయ వర్గాలు గురువారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజా వినతులను జీ.వీ స్వీకరిస్తారని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

## కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యత



బాపట్ల,ఆగస్టు14,ప్రభాతవార్త: విపత్తులు వచ్చిన సమయంలో కష్టాల్లో ఉన్న నిరుపేదలను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆర్డిఓ గ్లోరియా అన్నారు. ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలోని మూడో వార్డు రాజీవ్ గాంధీ కాలనీలో గిరిజన కుటుంబాలకు ఆర్డీవో గ్లోరియా, తహసిల్దార్ షలీమా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి చేతుల మీదగా గురువారం ఆహార పొట్లను అందజేశారు.ఈ సందర్భంగా ఆర్డీవో గ్లోరియా మాట్లాడుతూ ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్నేహితులందరూ కలిసి పేదలను ఆదుకోవడానికి ముందుకు రావడం శుభపరిణామం అన్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులలో ఏటువంటి పనులు చేసుకోలేని పేదలకు ఆహార పొట్లాలు అందించి వారి ఆకలి తీరుస్తున్నారన్నారు. అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆర్గనైజేషన్ సభ్యులను అభినందిస్తున్నామన్నారు. తహసిల్దార్ షలీమా మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి పేదలకు అండగా నిలవాలని పేర్కొన్నారు. మంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు చేదుడుగా నిలుస్తున్నారు.మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ అనేక సేవా కార్యక్రమాలతో పేదలకు అండగా నిలుస్తున్న స్నేహితులను అభినందిస్తున్నామని, తమ చేతుల మీదుగా పేదలకు ఆహార పొట్లాలు అందించడం సంతోషంగా ఉందన్నారు.రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, అధ్యక్షులు బంద్రెడ్డి గోపి, కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్, కోశాధికారి జోగి సువర్ణరాజు, సభ్యులు మద్దిబోయిన గోపి, భీమా కోటేశ్వరరావు, విన్నకోట శ్రీనివాసరావు, బండి శ్రీనివాసరావు, యాలవల శ్రీనివాసరావు, తన్నీరు గోపి,షేక్ సుభాని, సిహెచ్ వెంకటేశ్వరరావు, బంద్రెడ్డి అంకమ్మరావు, శ్రీనివాసరావు, కే రవి,తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా అహంకారానికి ప్రజలు సరైన బుద్ధి చెప్పారు: తూర్పు ఎమ్మెల్యే నసీర్



గుంటూరు తూర్పు, ఆగస్టు 14 (ప్రభాతవార్త) : పులివెందుల కంచుకోటలో సైకిల్ సవారీ చేసిందని తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ ఆనందం వ్యక్తం చేశారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసీ ఫలితాల్లో వైసీపీని మట్టి కరిపించి తెలుగుదేశం పార్టీ విజయం సాధించిన సందర్భంగా స్థానిక తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలకు సీట్లు పంపిణీ చేశారు. కార్పొరేటర్ యల్లావుల అశోక్, జాగర్లమూడి శ్రీనివాసరావు, నిజాం, గొల్ల ప్రభాకర్, కొనగల సత్యనారాయణ, గుడిమెట్ల దయారత్నం, హఫీజ్, వంగర ఏడుకొండలు, పాటిబండ్ల బలరాం, వేల్చూరి కిరణ్, అచ్చి కిరణ్, మాలకొండయ్య, కందుకూరి వెంకట్, జానీ, ప్రభాకర్, రకుమార్, సలీం తదితరులు పాల్గొన్నారు.

## మార్గదర్శకుల సేవలకు అభినందనలు

**--ప్రభుత్వ మహిళా కాలేజీలో అరుణ సహకారంతో నూతన తరగతి గదుల ప్రారంభం**

గుంటూరు తూర్పు, ఆగస్టు 14 (ప్రభాతవార్త) : సమాజంలో ఆర్థిక అంతరాలను చెరిపేస్తూ పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే విధంగా చేపట్టిన పీ-4కార్యక్రమంలో భాగస్వాములైన మార్గదర్శకులందరికీ ధన్యవాదాలని తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. మాజీ మంత్రి డాక్టర్ శనక్కాయల అరుణ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ మహిళా కళాశాలలో పీ-4కార్యక్రమం క్రింద రూ.30లక్షలతో నిర్మించిన మూడు తరగతి గదులను గురువారం ఎమ్మెల్యే నసీర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్



మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పీ-4ద్వారా బంగారు కుటుంబాల జీవన విధానంలో మార్పులు తీసుకొస్తున్నామని చెప్పారు. మార్గదర్శకులుగా తాము విద్యనభ్యశించిన పాఠశాలకు సేవ చేయాలనే సంకల్పంతో ప్రభుత్వ మహిళా కళాశాలలో మూడు తరగతి గదులు నిర్మించిన శనక్కాయల అరుణకి ఎమ్మెల్యే నసీర్ కృతజ్ఞతలు తెలిపారు. సమాజసేవకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

నూనె ట్రస్ట్ ఆధ్వర్యంలో :- నూనెవారి ట్రస్ట్ సేవలు అభినందనీయలని తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. నూనె వారి ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక నాజ్ సెంటర్లోని నూనెవారి సత్రంలో రూ.1.10కోట్ల వ్యయంతో చేపట్టిన నిర్మాణాలను ఎమ్మెల్యే నసీర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూనె వారి ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన బ్లాక్‌లో ఆరు దుకాణాలను, రెండు గోడౌన్ల నిర్మాణాలు చేపట్టారని, ఇవి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జోష్నకుమారి, నరేంద్ర, డాక్టర్ విజయశ్రీ, డివిజన్ అధ్యక్షులు మండవ శ్రీనివాసరావు, బాజీ మాస్టర్, శనక్కాయల ఉమాశంకర్, డాక్టర్ రాజకుమారి, కొనకళ్ళ సత్యనారాయణ, కోటా శేషగిరి, హరి, రాంబాబు, ఈవో దుర్గాప్రసాద్, ఈవో యజ్ఞనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఆర్ చికిత్సపై విద్యార్థులకు అవగాహన అవసరం



గుంటూరు విద్య,ఆగష్టు 14,ప్రభాతవార్త : విద్యార్థి దశలో గుండెపోటు,శ్వాస తీసుకోవడంలో కలిగే ఇబ్బందులపై అవగాహన కలిగి ఉండడం ద్వారా చాలామందికి ప్రాణదానం చేయవచ్చని మెడ్ ఇంపాక్ట్ గ్లోబల్ సంస్థ అసోసియేట్ డైరెక్టర్ రజని మద్ది పేర్కొన్నారు.స్థానిక రైలుపేట కన్నా ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో విద్యార్థులకు "ఎంపవరింగ్ ది యూత్ టు సేవ్ లైవ్స్" అంశంలో భాగంగా కార్డియో పల్మనరీ రెససిటేషన్ (సిపిఆర్) పై అవగాహనతో పాటు రబ్బరు బొమ్మల ద్వారా శిక్షణ పొందిన బేసిక్ కార్డియాక్ లైఫ్ సపోర్టర్స్ మణిదీప్ మువ్వల,ధ్రువన్ రెడ్డిల ద్వారా ప్రాక్టికల్స్ చేయించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ మద్ది రజని మాట్లాడుతూ కార్డియాక్ అరెస్టు,శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడే వారికి తక్షణం గుండెపై రెండు అంగుళాల మేర ఒక నిమిషంలో 100నుంచి 120సార్లు బలంగా ఒత్తిడి ఇవ్వడంతోపాటు నోటితో బలంగా శ్వాస ఇవ్వడం ద్వారా గుండెకు రక్తప్రసరనణ మొదలై మరల కొట్టుకునేలా చేయవచ్చని వివరించారు.కన్నా విద్యాసంస్థల డైరెక్టర్ కన్నా మాస్టారు మాట్లాడుతూ నాలుగున్నర దశాబ్ధాలకు పైగా తమ విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనతో పాటు వారి భవిష్యత్తు జీవితాలకు కావలసిన అన్ని అంశాలపై సామాజిక స్పృహ అందించే కార్యక్రమాలు తరచూ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## విస్తృత స్థాయిలో అవయవదానంపై ప్రచారం జరగాలి

గుంటూరు కల్చరల్,ఆగష్టు 14,ప్రభాతవార్త : అవయవం దొరక్క మన ప్రజలు ప్రాణాలు పోగొట్టుకోవడాన్ని మనం ఎంత మాత్రం సహించరాని సమయం వచ్చేసిందని విస్తృతస్థాయిలో అవయవదానం గురించి చాటి చెప్పాలని అవగాహన ఆరోగ్యసభ ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ అవయవదాన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నవారు విజ్ఞప్తి చేశారు.సంస్థ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నవారు అవయవదానానికి సిద్ధంగా ఉంటామని ప్రతిజ్ఞచేశారు.విశ్రాంత ప్రభుత్వ వైద్యులు డాక్టర్ ఎం.రవీంద్ర కుమార్ మాట్లాడుతూ అవయవమార్పిడికి అవకాశం లేక ఒక వ్యక్తి ప్రాణాలను కోల్పోవటం కన్నా పెనువిషాదం మరొకటి ఉండదని,ప్రాణాలను కాపాడగల అవయవం కోసం ఎదురు చూస్తూ ఏటా దాదాపు ఐదు లక్షలమంది భారతీయులు కన్నుమూస్తున్నారన్నారు.కార్యక్రమంలో ఆరోగ్యసభ కోఆర్డినేటర్ ఏ.వి.సాయిరామ్,డాక్టర్ ఆర్.రామచంద్రరావు,శివశంకరరావు తదితరులు ప్రసంగించారు.

## అలరించిన దేశభక్తి గీతాలాపన

గుంటూరు కల్చరల్,ఆగష్టు 14,ప్రభాతవార్త : అవగాహన మనమూపాడుదాం రండి బృందసభ్యుల ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని దేశభక్తి గీతాలాపన కార్యక్రమం జరిగింది.సంస్థ కార్యాలయంలో ప్రముఖ గాయనీ యార్లగడ్డ లక్ష్మీ అధ్యక్షతన పలువురు గాయనీ గాయకులు దేశభక్తి గీతాలను స్ఫూర్తిదాయకంగా ఆలాపించారు.సంగీత దర్శకులు వి.ఎన్.ఎన్.మల్లేశ్వరరావు




మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమ పోరాట ఉద్యమంలో ప్రాణాలను త్యాగం చేసినవీరులతో పాటు కవులు,రచయితలు,కళాకారులు కూడా తమ వంతు భాధ్యతను స్ఫూర్తిదాయకంగా నిర్వహించారన్నారు.అవగాహన సాంస్కృతిక విభాగ కన్వీనర్ బిళ్ళా అశోక్ మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా భారతీయులందర్ని ఒక్కటి చేసేందుకు కవులు,సాహితవేత్తలు తమకలాలను,గళాలను ఎక్కుపెట్టారన్నారు.గాయనీ గాయకులు ఎ.వి.రత్నాజీ,డిటి సాయిబాబా,వై.లక్ష్మీ,వి.రాజేశ్వరీ,సిహెచ్ రాజ్యలక్ష్మీ,లక్ష్మణ్,పవన్‌కుమార్ తదితరులు దేశభక్తి గీతాలను అద్భుతంగా ఆలాపించారు.

### నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ రైతుకమిటి, ఎస్‌సి సెల్ కార్యవర్గాలు ఏకగ్రీవ ఎన్నిక

చిలకలూరిపేట,ఆగస్టు14,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో బాగంగా పార్టీ నియోజకవర్గ స్థాయి కార్యవర్గాల ఎన్నిక ప్రక్రియను పార్టీ శ్రేణులు ప్రారంభించారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగినసంస్థాగత ఎన్నికలలో నియోజకవర్గ రైతు కార్యవర్గాన్ని, ఎస్‌సి సెల్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గ రైతు కమిటి అధ్యక్షులుగా అంబటి సొంబాబు, ఉపాధ్యక్షులుగా యలగాల సాంబయ్య, దండా వెంకట్రావు, ఉప్పలపాటి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శిగా నల్లూరి బ్రహ్మయ్యలను ఎన్నుకున్నారు. నియోజకవర్గ ఎస్‌సి సెల్ అధ్యక్షులుగా కొండా వీరయ్య, ఉపాధ్యక్షులుగా ఏసురాజు, గుడిమెట్ట రవి, జొన్నలగడ్డ ఫ్రాన్సిస్, ప్రధాన కార్యదర్శిగా జె యాసయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంపిక కాబడిన నేతలు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకు ధన్యవాదాలు తెలియచేశారు. ఎన్నిక కార్యక్రమంలో పార్టీ నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, జవ్వాజి మదన్‌మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, మురకొండ మల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సమాజాన్ని చైతన్యపరిచే 'ఆపద్బాంధవుడు'



**శ్రీ లక్ష్మి** ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్, సంతోష్ ఫిలింస్ బ్యానర్స్ పై పలు బాలల చిత్రాలు రూపొందించి ప్రేక్షకుల ఆదరణతో పాటు ప్రతిష్టాత్మక అవార్డులు దక్కించుకున్నారు దర్శక నిర్మాత భీమగాని సుధాకర్ గౌడ్. ఆయన రచనా, దర్శకత్వంలో తెరకెక్కించిన చిత్రం "ఆపద్బాంధవుడు" శ్రీ పెంచల్ రెడ్డి. డి. లీలావతి నిర్మించారు. ఈ చిత్రంలో పెంచల్ రెడ్డి, సుధాకర్ గౌడ్, ఝాన్సీ, ప్రతిమ, నాగేశ్వరరావు కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రం ప్రెస్ మీట్‌ను ఈ రోజు హైదరాబాద్ ఫిలింఛాంబర్‌లో నిర్వహించారు . ఈ కార్యక్రమంలో దర్శకుడు భీమగాని సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ, వ్యాపారం, కుటుంబం, సమాజ సేవ.. ఈ మూడింటిని సమన్వయం చేసుకుంటూ సేవా రత్నగా గుర్తింపు పొందిన గొప్ప వ్యక్తి శ్రీ పెంచల్ రెడ్డి. ఆయన నాకు ఎంతో కాలంగా తెలుసు. దర్శకులుగా మనం సమాజం నుంచి, మన చుట్టూ ఉన్న వాళ్ల దగ్గర నుంచే స్ఫూర్తి పొందుతాం. అలా మీ జీవితం ఆధారంగా లఘు చిత్రం రూపొందించాలని ఉంది అని అడిగినప్పుడు ఆయన నాకంటే గొప్పవాళ్లు ఎంతోమంది ఉన్నారు, నాకంటే ఎక్కువగా సేవ చేసిన వాళ్లున్నారు అని తిరస్కరించేవారు. చివరిసారి ప్రయత్నం చేసినప్పుడు మాత్రం మోనంగా ఉండిపోయారు. ఆయన మౌనాన్నే అంగీకారంగా తీసుకుని నేను "ఆపద్బాంధవుడు" చిత్రాన్ని రూపొందించాను. ఈ చిత్రంలో ఆయన నటించడం విశేషం. నేనూ ఆయన మిత్రుడిగా నటించాను. ఇది సజీవ పాత్రలతో సాగే ఫిలిం. దీన్ని బయోపిక్ లా, లైవ్‌గా, సరికొత్త పద్ధతిలో తెరకెక్కించాం. నేటి బాలలే రేపటి పౌరులు అని నమ్మే నేను గతంలో ఆదిత్య క్రియేటివ్ జీనియస్, విక్కీస్ డ్రీమ్, డాక్టర్ గౌతమ్, అభినవ్ వంటి చిల్డ్రన్ ఫిలింస్ చేశాను. ఇప్పుడు మాస్టర్ సంకల్ప్ అనే చిల్డ్రన్ ఫిలిం చేశాం. సెప్టెంబర్ 5న ఈ చిత్రాన్ని రిలీజ్ చేసేందుకు సన్నాహాలు జరుపుతున్నాం. వయసైన పెద్దవాళ్లు కుటుంబ సభ్యుల నిరాదరణకు గురై వృద్ధాశ్రమాల్లో గడుపుతున్నారు. వయోధికులు తమ సంపాదనను కేవలం వారసులకే కాకుండా కొంత సమాజ సేవకు ఉపయోగిస్తే ఎంతో ఆత్మసంతృప్తి పొందుతారు. అలాంటి ఆత్మ సాక్షాత్కారం పొందిన వ్యక్తి పెంచల్ రెడ్డి గారు. "ఆపద్బాంధవుడు" చిత్రాన్ని ఎన్నో ఇనిస్టిట్యూషన్స్ లో ప్రదర్శించాం. వాళ్లందరి దగ్గర నుంచి ప్రశంసలు దక్కాయి. ఈ లఘు చిత్రం ప్రేక్షకుల్లో, సమాజంలో చైతన్యం తీసుకొస్తుంది. పెంచల్ రెడ్డి లాంటి సమాజ సేవకులు ముందుకొచ్చినప్పుడే ఈ దేశం బాగుపడుతుంది. ఆయన పేద విద్యార్థులు, అన్నార్థులు, పేద మహిళలు..ఇలా ఎంతోమందిని ఛారిటీ ద్వారా ఆదుకున్నారు. "ఆపద్బాంధవుడు" వంటి సజీవ చిత్రాన్ని ఏపీ, తెలంగాణ, ఇండియన్ గవర్నమెంట్స్ అనుమతి ఇచ్చి వాలెంటరీ ఆర్గనైజేషన్స్ ద్వారా ప్రదర్శిస్తే ఎంతోమందిలో సేవాభావం కలిగించినవారం అవుతాం. విద్యార్థుల్లో, యువకుల్లో కూడా మనమూ పెంచల్ రెడ్డిలా సేవ చేయాలనే స్ఫూర్తి కలుగుతుంది. శ్రీ లక్ష్మి ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్, సంతోష్ ఫిలింస్ బ్యానర్స్ పై ఏవో కమర్షియల్ సినిమా తీయొచ్చు, డబ్బు చేసుకోవచ్చు. కానీ డబ్బు కంటే సమాజానికి ఒక మంచిని చెప్పే సినిమా చేయడం ముఖ్యమని భావించాం అన్నారు. పెంచల్ రెడ్డి మాట్లాడుతూ, చిన్న వ్యవసాయ కుటుంబం నుండి వచ్చాను. జి వి కె కంపెనీ లో చిన్న ఉద్యోగిగా చేరాను. ఆలా నేను అంచాలంచెలుగా ఎదిగాను. నేను సంపాదించిన సంపాదనలో యాభై శాతం విరాళాల రూపంలో చారిటిలకు ఇస్తున్నాను. అదే నాకు సంతృప్తి ఇస్తుంది. స్కూల్స్, కాలేజస్, టెంపుల్స్, సీనియర్ సిటిజన్స్ అందరికి సహాయం చేస్తున్నాను. డైరెక్టర్ సుధాకర్ నా బయోపిక్ ని సినిమా రూపంలో తీస్తానన్నప్పుడు వద్దన్నాను. కానీ అయన వదలకుండా నన్ను ఒప్పించి సినిమా మొదలుపెట్టారు. వారికి ధన్యవాదములు తెలియచేస్తున్నాను అన్నారు.





# సమంత చేతిలో స్టార్ ఆఫర్స్



**సౌత్ స్టార్** హీరోయిన్ సమంత మళ్లీ బిజీ అవ్వబోతుంది. సమంతమొన్నటిదాకామయోసైటిస్‌వల్ల బాధ పడింది. సౌత్ స్టార్ హీరోయిన్ సమంత మళ్లీ బిజీ అవ్వబోతుంది. సమంత మొన్నటి దాకా మయోసైటిస్ వల్ల బాధపడింది. దాని నుంచి పూర్తిగా కోలుకుని ఇప్పుడు మళ్లీ సినిమాలకు బిజీ అవుతుంది. ఈమధ్యనే బాలీవుడ్ లో సిటాడెల్ వెబ్ సీరీస్ చేసింది సమంత. తెలుగులో తన ప్రొడక్షన్ లో శుభం అంటూ ఓ సినిమా చేసింది అమ్మడు. అందులో కూడా సమంత క్యామియో రోల్ కూడా చేసింది. స్టార్ ఛాన్స్ లు రావట్లేదా.. ఐతే సమంత తెలుగు సినిమా ఎప్పుడు చేస్తుంది. స్టార్ ఛాన్స్ లు రావట్లేదా అంటూ ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. లేటెస్ట్ గా ఒక అప్డేట్ సమంత ఫ్యాన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుంది. సమంత గ్లోబల్ స్టార్ రాం చరణ్ తో ఆడిపాడుతుందట. రామ్ చరణ్ చేస్తున్న పెద్ది సినిమాలో సమంత స్పెషల్ సాంగ్ చేస్తున్నట్టు తెలుస్తుంది. పుష్ప సినిమాలో సమంత ఉ అంటావా సాంగ్ తో ఊపు ఊపేసింది. ఇప్పుడు మళ్లీ పెద్ది కోసం అలాంటి ఒక స్పెషల్ ఐటెమ్ కు రెడీ అవుతుందని తెలుస్తుంది. మూవీ రివ్యూ : 'కూలీ' మరోపక్క సమంత కర్తీతో కలిసి సినిమా చేస్తుందని టాక్. కార్తి ఖైదీ 2 లో కూడా సమంత హీరోయిన్ గా నటించే అవకాశాలు ఉన్నాయట. లోకేష్ కనకరాజ్ డైరెక్షన్ లో తెరకెక్కిన ఖైదీ సినిమా సూపర్ హిట్ అయ్యింది. ఆ సినిమాలో కార్తికి హీరోయిన్ లేదే అన్న భావన కూడా రాకుండా చేశాడు లోకేష్. ఇక ఇప్పుడు ఖైదీ 2 సిద్ధం చేయబోతున్నారు. ఈ సినిమాలో కార్తి సరసన సమంత హీరోయిన్ గా నటిస్తుందట. సమంత మళ్లీ టాలీవుడ్ లో బిజీ.. దాదాపు ఈ రెండు ఆఫర్లకు సమంత ఓకే చెప్పేసిందట. అఫీషియల్ గా అనౌన్స్ చేయడమే లేట్ అని తెలుస్తుంది. సమంత మళ్లీ టాలీవుడ్, కోలీవుడ్ లో బిజీ అయితే మాత్రం మిగతా హీరోయిన్స్‌కి టఫ్ ఫైట్ ఇస్తుందని చెప్పొచ్చు. తెలుగులో విజయ్ దేవరకొండతో ఖుషి తర్వాత మరో సినిమా చేయలేదు అమ్మడు. ఐతే తన ఓన్ ప్రొడక్షన్ ట్రాలాలా మూవీస్ బ్యానర్ లోనే సమంత ప్రస్తుతం మా ఇంటి బంగారం సినిమా చేస్తుంది.

# 'సితారే జమీన్ పర్ 'లోఅమీర్‌ఖాన్



**తాజాగా** జవాన్లతో కలిసి సితారే జమీన్ పర్ సినిమా చూసిన అమీర్ ఖాన్..ఈ సందర్భంగా మాట్లాడుతూ, నేనుప్రతి సినిమాకు భయపడతాను. బాలీవుడ్ స్టార్ హీరో అమీర్‌ఖాన్ గురించి వరిచయాలు ప్రత్యేకంగా అవసరంలేదు. అద్భుతమైన నటనతో విలక్షణ నటుడిగా పేరు సొంతం చేసుకు న్నారు. అటు బాలీవుడ్‌లో సినిమాలు చేస్తూనే.. ఇటు సౌత్ హీరోలతోసత్సంబంధాలు కొనసాగిస్తూ మంచి పేరు అందుకున్నారు. ముఖ్యంగా సౌత్ హీరోల సినిమాలలో కూడా నటిస్తూ ఇటు సౌత్ ఆడియన్స్ ని కూడా అలరిస్తున్న విషయం తెలిసిందే. ఇక అందులో భాగంగానే తాజాగా ఆయన రజనీకాంత్ హీరోగాలోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వచ్చిన కూలీ సినిమాలో 15 నిమిషాల క్యామియో పాత్ర పోషించారు. ఇప్పటికే థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టు కుంటున్నట్లు సమాచారం.

'వార్2' మూవీ రివ్యూ ఇదిలా ఉండగా.. ఒకవైపుసౌత్‌సినిమాలలో గెస్ట్ అప్పి యరెన్స్ ఇస్తున్న అమీర్‌ఖాన్ మరొక వైపు బాలీవుడ్లో నటించిన చిత్రం 'సితారే జమీన్ పర్'.అటుఈసినిమాతో మంచి విజయాన్ని సొంతం చేసుకున్నారు..ముఖ్యంగా ఈ సినిమాని ఓటీటీలోకి అందుబాటులోకి తీసుకు రాకుండా యూ ట్యూబ్లో రెంటల్ పద్ధతిలో అందుబాటులోకి తీసుకొచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు అమీర్‌ఖాన్. ఈ సినిమాతో ఇప్పటికే రూ.260 కోట్లకు పైగా కలెక్షన్స్ వసూలు చేసినట్లు సమాచారం. ఇదిలా ఉండగా ప్రతి సినిమాకి భయపడతాను అంటూ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు అమీర్ ఖాన్. మృణాల్ బ్యాడ్ టైం మరీ ఇంతలానా..? తాజాగా జవాన్లతో కలిసి సితారే జమీన్ పర్ సినిమా చూసిన అమీర్ ఖాన్.. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నేను ప్రతి సినిమాకు భయపడతాను. రిస్క్ ఉన్న సినిమాలను అంగీకరించడం అలవాటైపోయింది. అందుకే ప్రతి ప్రాజెక్టుకి కూడా భయం ఉంటుంది.. ఆ భయమే నన్ను మరింత కష్టపడేలా చేస్తోంది. అంటూ తెలిపారు అమీర్ ఖాన్. ప్రస్తుతం అమీర్‌ఖాన్ చేసిన ఈ కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. ఏదేమైనా ప్రేక్షకుడిని మెప్పించి తనకంటూ ఒక గుర్తింపు సొంతం చేసుకోవాలి అంటే హీరోలు ఈ మాత్రం కష్టపడాల్సిందే అని నెటిజన్స్ కూడా కామెంట్లు చేస్తున్నారు. ఇక సితారే జమీన్ పర్ మూవీ విషయానికి వస్తే.. ఏడాది జూన్ 20వ తేదీన విడుదలైన స్పోర్ట్స్ కామెడీ డ్రామా మూవీగా నిలిచింది ఈ చిత్రం. 2018లో విడుదలైన స్పానిష్ సినిమా ఛాంపియన్స్ ఆధారంగా అమీర్ ఖాన్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై అమీర్ ఖాన్, అపర్ణ పురోహిత్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఆర్ఎస్ ప్రసన్న దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అమీర్ ఖాన్ హీరోగా.. జెనీలియా హీరోయిన్‌గా నటించింది. దాదాపు రూ.65 95 కోట్ల బడ్జెట్తో తెరకెక్కిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ప్రపంచవ్యాప్తంగా రూ.262 కోట్లు వసూలు చేసి సంచలనం సృష్టించింది. అంతేకాదు ఈ ఏడాది అత్యధిక కలెక్షన్లు సాధించిన హిందీ మూడవ చిత్రంగా కూడా రికార్డు సృష్టించింది. అలాగే ఈ ఏడాది అత్యధిక కలెక్షన్లు రాబట్టిన చిత్రాలలో నాలుగవ భారతీయ చిత్రంగా కూడా పేరు దక్కించుకుంది. ప్రస్తుతం ఈ సినిమాని ఆగస్టు ఒకటి నుండి హిందీతో పాటు తెలుగులో 100 రూపాయల రెంటల్ పద్ధతిలో అమీర్ ఖాన్ టాకీస్..అనే యూట్యూబ్ ఛానల్ ద్వారా అందుబాటులోకి తీసుకొచ్చారు.

# చీర కట్టులో డ్రాగన్ బ్యూటీ

**డ్రాగన్ బ్యూటీ** సాధారణంగానే హీరోయిన్స్ చీరకట్టులో కనిపిస్తే ఖచ్చితంగా ప్రేక్షకుల గుండె జారి గల్లంతు అవుతుంది. అలాంటిది కయాదు చీర కట్టు ఫోటోలు షేర్ చేయడం ద్వారా మతి పోయినంత పని అయింది. అస్సాంకు చెందిన ముద్దుగుమ్మ కయాదులోహర్. ఒక మారుమూల ప్రాంతం నుంచి వచ్చిన కయాదు ప్రస్తుతం ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును దక్కించుకుంది. అందుకు కారణం కయాదు అందం అనడంలో సందేహం లేదు. అంతే కాకుండా తనకు నటనకు ఆస్కారం ఉన్న పాత్రను ఇస్తే కచ్చితంగా న్యాయం చేస్తుందని పలు సార్లు నిరూపించుకుంది. లక్ కలిసి రాకపోవడం వల్ల ఇండస్ట్రీలో అడుగు పెట్టిన చాలా కాలం పాటు ఎక్కువ ఆఫర్లు దక్కించుకోలేక పోయింది. 2021లో కన్నడ మూవీ ముగిల్పేట సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన కయాదు లోహర్‌కి ఈ ఏడాది వచ్చిన డ్రాగన్ సినిమాతో మంచి గుర్తింపు లభించింది. తమిళ్ మూవీ అయినప్పటికీ అది తెలుగులోనూ కయాదుకు మంచి గుర్తింపును తెచ్చి పెట్టింది. ఆ సినిమా వల్ల ప్రస్తుతం ఆమె చేతిలో పది సినిమాలు ఉన్నాయి. రజనీకాంత్ పెదరాయుడు ఎందుకు చేశాడంటే..? టాలీవుడ్ హీరోలకు కయాదు లోహర్ మోస్ట్ వాంటెడ్ తెలుగులో 2022లోనే అల్లూరి అనే సినిమాను చేసిన కయాదు లోహర్ ఆ సమయంలో పెద్దగా నోటెడ్ కాలేదు. కానీ ఎప్పుడైతే ఈ అమ్మడు డ్రాగన్ సినిమాతో వచ్చిందో అప్పటి నుంచి తెలుగు హీరోలు సైతం ఈమె వైపు చూస్తున్నారు. ముఖ్యంగా తెలుగు టైర్ 2 హీరోలు ఈమెతో రొమాన్స్‌కి ఆసక్తి చూపిస్తున్నారు. అందమైన రూపంతో పాటు, మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం. సినిమాలో ఎలాంటి పాత్ర అయినా ఈమె చేస్తే బాగుంటుంది అనే విధంగా ఈమె హావ భావాలు ఉంటాయి, నటన కూడా ప్రతి సినిమాలోనూ మెరుగు పరుచుకుంటూ విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంటూ వెళ్తుంది. అందుకే కయాదు లోహర్‌కి సోషల్ మీడియాలో ఫాలోయింగ్ విపరీతంగా పెరుగుతుంది. దాదాపుగా మూడు మిలియన్‌ల ఫాలోవర్స్ ఉన్న కయాదు తాజాగా చీర కట్టు ఫోటోలు షేర్ చేసి కన్నుల విందు చేసింది. ఆ తెలుగు డైరెక్టర్లంతా ఏమయ్యారు? కొత్త ప్రాజెక్టులు ఇంకెప్పుడు? చీరకట్టు అందాలతో గుండె జారి గల్లంతు సాధారణంగానే హీరోయిన్స్ చీర కట్టులో కనిపిస్తే ఖచ్చితంగా ప్రేక్షకుల గుండె జారి గల్లంతు అవుతుంది. అలాంటిది కయాదు చీర కట్టు ఫోటోలు షేర్ చేయడం ద్వారా మతి పోయినంత పని అయింది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్‌తో చీర కడితే ఏ స్థాయిలో అందంగా ఉంటారో కయాదును చూస్తే అర్థం అవుతుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. కయాదు లోహర్ యొక్క అందం ముందు ఎంతటి వారు అయినా దిగదుడుపే అంటూ ఈ బ్లూ చీర కట్టులో ఆమెను చూస్తూ ఉంటే అనిపిస్తుందని ఫాలోవర్స్, అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. చీర కట్టులో సింపుల్ మేకోవర్‌తో, డీసెంట్ హెయిర్ స్టైల్‌తో సిగ్గుపడుతున్నట్లుగా ఫోటోలకు ఫోజ్‌లు ఇవ్వడం ద్వారా కయాదు చూపు తిప్పనివ్వడం లేదు. ఈ స్థాయి అందం ఉన్న కయాదు ఇండస్ట్రీలో ఇన్నాళ్లు గుర్తింపు దక్కించుకోలేక పోవడం విడ్డూరంగా ఉందనే కామెంట్స్ వస్తున్నాయి.

# బిగ్‌బాస్ 9 లోకి లక్స్‌పాప..



**తెలుగులో** కొన్నాళ్లు సందడి చేసి అటు బాలీవుడ్ షిఫ్ట్ అయిన అమ్మడు అక్కడ సినిమాలతో పాటు వెబ్ సీరీస్ లు కూడా చేసింది. లక్స్ పాప లక్స్ పాప లంచుకొస్తావా అంటూ బాలయ్యతో ఆడి పాడిన బ్యూటీ ఆశా షైనీ గుర్తుంది కదా.. ఆ అమ్మడు ఇప్పుడు ఫ్లోరా షైనీ గా పేరు మార్చుకుంది. తెలుగులో కొన్నాళ్లు సందడి చేసి అటు బాలీవుడ్ షిఫ్ట్ అయిన అమ్మడు అక్కడ సినిమాలతో పాటు వెబ్ సీరీస్ లు కూడా చేసింది. కొన్ని అడల్ట్ సీరీస్ లతో కూడా అమ్మడు వార్తల్లో నిలిచింది. తెలుగులో ఒక మోస్తారు ఇమేజ్ తెచ్చుకున్న ఫ్లోరా షైనీ మళ్లీ తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈసారి స్మాల్ స్క్రీన్ పై ఒక క్రేజీ రియాలిటీ షోలో అమ్మడు వస్తుందట. మృణాల్ బ్యాడ్ టైం మరీ ఇంతలానా..? బిగ్ బాస్ సీజన్ 9 లో ఫ్లోరా షైనీ.. బిగ్ బాస్ సీజన్ 9 లో ఫ్లోరా షైనీ వస్తుందట. ఇప్పటికే ఆమె ఎంపిక కన్ఫర్మ్ అయినట్టు తెలుస్తుంది. సీజన్ 9 లో సెలబ్రిటీస్ తో పాటుగా కామన్ మ్యాన్ కూడా ఉంటారు. మునుపటి సీజన్లలో లా ఒకరు కాకుండా ఈసారి కామన్ మ్యాన్ కూడా 5 దాకా వస్తారని తెలుస్తుంది. బిగ్ బాస్ సీజన్ 9 లో ఫ్లోరా షైనీ ఎంట్రీ దాదాపు ఫిక్స్ అన్నట్టే చెబుతున్నారు. అందుకోసం ఆమెకు భారీ రెమ్యునరేషన్ అందిస్తున్నారట. తెలుగు ఆడియన్స్ దాదాపు ఆమెను మర్చిపోయారు. ఎప్పుడో 10, 15 ఏళ్ల క్రితమే ఆమె తెలుగు సినిమాలు ఆపేసింది. ఫ్లోరా షైనా రాకతో బిగ్ బాస్ 9 రసవత్తరంగా మారుతుందని చెప్పొచ్చు. ఈ సీజన్ అసలే రణరంగం అంటూ హోస్ట్ నాగార్జున ముందే చెప్పేస్తున్నారు. షో కాన్సెప్ట్ అంతా కూడా కొత్తగా ఉంటుందట. ..

రజనీకాంత్ పెదరాయుడు ఎందుకు చేశాడంటే..? బిగ్ బాస్ అగ్నిపరీక్షలో కామన్ మ్యాన్.. బిగ్ బాస్ కామన్ మ్యాన్ సెలక్షన్ ప్రాసెస్ లో భాగంగా బిగ్ బాస్ అగ్నిపరీక్ష అంటూ ఒక షో మొదలైంది. ఆగస్టు22 నుంచి సెప్టెంబర్ 5 వరకు అది జియో హాట్ స్టార్ లో వస్తుంది. అందులో పాల్గొన్న 15 మంది కామన్ మ్యాన్ నుంచి ఐదుగురు హౌస్ లోకి సీజన్ 9 కంటెస్టెంట్స్‌గా వస్తారు. మరి వీరిలో ఎవరు ఆ ఛాన్స్ అందుకుంటారు అన్నది తెలియాల్సి ఉంది. బిగ్‌బాస్ సీజన్9 షోకి ముందే బిగ్ బాస్ అగ్నిపరీక్ష ఆడియన్స్‌ని ఎంగేజ్ చేస్తుంది. తప్పకుండా సీజన్9 కి జరిగిన 8సీజన్ల కన్నా ఎక్కువ రేటింగ్ తీసుకొచ్చేలా బిగ్‌బాస్ టీం ప్రయత్నాలు చేస్తుంది. సెప్టెంబర్ 6 నుంచి బిగ్ బాస్ సీజన్ 9 మొదలవుతుందని తెలుస్తుంది.




**ఆశ్లీ క్రియేషన్స్** నిర్మిస్తున్న మిస్టీరియస్" చిత్రంలోని లిరికల్ సాంగ్ "అడుగు అడుగునా"ను హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీ.వి. ఆనంద్ గారి చేతుల మీదుగా ఈ రోజు ఆవిష్కరించారు. పోలీసు అధికారుల అంకితభావం, నిబద్ధతను ప్రతిబింబించేలా చిత్రీకరించిన ఈ పాటను వీక్షించిన కమిషనర్ సీ.వి. ఆనంద్ గారు, కోమటిరెడ్డికి, అమెరికాలో స్థిరపడి ఉన్నా ఎన్నో సవాళ్లను అధిగమించి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న నిర్మాత జయ్ వల్లందాస్‌కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

విడుదల కార్యక్రమంలో హీరో రోహిత్ సాహిని, గౌతమ్, దర్శకుడు మహి కోమటిరెడ్డి, నిర్మాత జయ్ వల్లందాస్, సహనిర్మాత రామ్ ఉప్పు (బన్నీ రామ్) తదితరులు పాల్గొన్నారు.


# 'అడగడుగునా 'లిరికల్ సాంగ్ ఆవిష్కరణ

గాయకుడు ఎంఎల్ఆర్ కార్తికేయన్ గాత్రాన్ని, పాటను అద్భుతంగా విజువలైజ్ చేసిన తీరును ప్రశంసించారు. పోలీస్ సేవాస్ఫూర్తిని హృదయానికి హత్తుకునేలా ఆలపించినందుకు ఆయనను అభినందించగా, పాట రచనతో పాటు సంగీత దర్శకుడిగా వ్యవహరించిన ఎంఎల్ రాజాను కూడా మెచ్చుకున్నారు.
కొత్త కోణంలో సస్పెన్స్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి ప్రయత్నించిన దర్శకుడు మహి

మా చిత్రంలోని లిరికల్ పాటను సమయాన్ని కేటాయించి విడుదల చేసిన కమిషనర్ సీ.వి. ఆనంద్ గారికి నిర్మాత జయ్ వల్లందాస్, దర్శకుడు మహి కోమటిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అడుగు అడుగునా" లిరికల్ వీడియో ఈ రోజు నుంచే ఆశ్లీ మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్‌లో అందుబాటులో ఉంది. అందరూ వీక్షించి మా చిత్ర బృందాన్ని ఉత్తేజపరచాలని నిర్మాత జయ్ వల్లందాస్ కోరారు.

# స్టార్ హీరోయిన్‌గాదూసుకుపోతున్న బాలీవుడ్ నటి అలియాభట్

**బాలీవుడ్** బ్యూటీ అలియా భట్ తెలుగు సినీ ప్రియులకు కూడా సుపరిచితురాలే. **బీ టౌన్** లో స్టార్ హీరోయిన్‌గా కొంతకాలంగా దూసుకుపోతున్న ముద్దుగుమ్మ సౌత్ సినిమాల్లో నటించడానికి ఎప్పుడూ రెడీగా ఉంటుందనే చెప్పాలి. ఇప్పటికే తెలుగులో ఆర్‌ఆర్‌ఆర్ మూవీతో సందడి చేసిన విషయం తెలిసిందే. ఎస్ ఎస్ రాజమౌళి దర్శకత్వం వహించిన ఆ సినిమాలోతనయాక్టింగ్ తో సీతగా మెప్పించింది. మూవీలో ఆలియా కనిపించేది కొద్దిసేపే అయినా ఆడియన్స్‌ను ఫిదాచేసిందనే చెప్పాలి. ఇప్పుడు తెలుగులో మరోమూవీ చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. యంగ్ అడల్ట్ మూవీలో నటించనుంది అమ్మడు. వెంకటరమణ నేపథ్యమంతా విశా! 18 ప్లస్ వాళ్లు చూసే కంటెంట్ తో రూపొందే ఆ సినిమా షూటింగ్ అక్టోబర్ లో ప్రారంభం కానుంది. కళాశాల వాతావరణంలో కొత్త క్యాస్టింగ్ తో ఫ్రెష్ గా తీయబోతున్నారని సమాచారం. అమెజాన్ ప్రైమ్ వీడియో ఒరిజినల్ గా రూపొందనున్న ఆ మూవీకి నిర్మాతల్లో ఒకరిగా కూడా ఆలియా భట్ వ్యవహరించనుంది. ఎటర్నల్ సన్ షైన్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మించనుండగా, చాక్ బోర్డు ఎంటర్టైన్మెంట్ బ్యానర్ సహా నిర్మాణ సంస్థగా వ్యవహరించనుంది.
శ్రీతి ముఖర్జీ దర్శకురాలిగా పరిచయం అవ్వనున్నారు. వార్2 డైరెక్టర్ అయాన్ ముఖర్జీ బంధువు అయిన ఆమె.. ఇప్పుడు ఆలియా భట్ తో డెబ్యూ మూవీ చేస్తుండవార్2ఖ మూవీ రివ్యూ అయితే అలియా శ్రీతి కాంబినేషన్ లో రానున్న సినిమా కథ వెనుక ఇంట్రెస్టింగ్ కథ ఉందని తెలిసింది. నిజానికి అలియా భర్త, స్టార్ హీరో రణబీర్ కపూర్ నటించిన వేక్ అప్ సిద్ మూవీ అంటే ఆమెకు చాలా ఇష్టమట. ఆ మూవీ కథను అమ్మాయిల కోణంలో, కాస్త బోల్డ్ గా చెబితే బాగుంటుందని శ్రీతి ముఖర్జీకి చెప్పిందట అలియా. దీంతో ఇంకేముంది.. శ్రీతికి కాన్సెప్ట్ నచ్చి స్టోరీని డెవలప్ చేసినట్లు సమాచారం. ఇప్పుడు అలియా.. ఆ కథతో తీయనున్న సినిమాలో యాక్ట్ చేస్తున్నారు. తెలుగు సహ అన్ని భాషల్లో స్ట్రీమింగ్ అవ్వనుంది ఆ చిత్రం. అదే సమయంలో మరిన్ని మూవీల్లో నటిస్తూ అలియా బిజీగా ఉంది. చాముండా మూవీలో యాక్ట్ చేస్తున్నారు. కల్కి 2లో కూడా నటించనున్నారని టాక్ వస్తోంది. మరి అప్ కమింగ్ మూవీస్ తో ఎలాంటి హిట్స్ అందుకుంటారో వేచి చూడాలి.



15-8Pg9exHNWMJQE_15-8Pg9exHNWMJQE.qxd 8/14/2025 10:47 PM Page 1



# మృతదేహాల ఖననంపై ఆలయం నుంచే ఆదేశాలు!

## ధర్మస్థల తవ్వకాల్లో బయటకు వస్తున్న రోజుకో నిజం



**మైసూరు, ఆగస్టు 14:** ధర్మస్థలి మృతదేహాలకు సంబంధించి రోజుకో కొత్త నిజం వెలుగులోకి వస్తోంది. మృతదేహాల ఖననానికి సంబంధించి నేరుగా ఆలయం నుంచే సూచనలు వచ్చాయని మాజీ పారిశుద్ధ్య కార్మికుడు ఆరోపించాడు. సూపర్‌వైజర్లు బలవంతం చేయగా ఈ రెండు దశాబ్దాల కాలంలో ఎంతోమంది పిల్లలు, మహిళలు, పురుషుల మృతదేహాలను ఖననం చేసినట్లు వెల్లడించాడు. అలాగే, తాను ఎల్లప్పుడూ మృతదేహాలను పాత రోడ్లపై లేదా అటవీ ప్రాంతంలో పాతిపెట్టానని చెబుతున్నాడు. సైట్ నంబర్ 13వద్ద 70-80మృతదేహాలను ఖననం చేశానని పేర్కొన్నాడు. కొన్ని శవాలను కొండల్లో పాతిపెట్టినట్లు తెలిపాడు. ఏ ప్రాంతంలో పాతిపెట్టాలనేది ఆలయానికి సంబంధించిన వ్యక్తులే చెప్పేవారని.. అక్కడేపాతిపెట్టేవాడినని అన్నాడు. అలాగే తాము ఎన్నో మార్లు పగటిపూటే మృతదేహాలను పూడ్చిపెట్టడం స్థానికులు చూశారని కానీ ఎవరూ తమని ఆపలేదని లేదా ప్రశ్నించలేదని ప్రధాన సాక్షి చెప్పాడు. చాలా మృతదేహాలపై లైంగిక వేధింపుల సంకేతాలు స్పష్టంగా కనిపించేవని ప్రధాన సాక్షి వెల్లడిస్తున్నాడు. తనతో పాటు మరికొందరు కలిసి బృందంగా ఏర్పడి దాదాపు 100 మృతదేహాలను ఖననం చేయగా వాటిలో 90 మహిళలవేనని అంటున్నాడు. అయితే, ఆలయ మేనేజర్ ఒక రూం బాయ్ ద్వారా మృతదేహాల ఖననానికి సంబంధించిన పనులను పురమాయించేవాడని పేర్కొన్నాడు. కాగా, ఇప్పటివరకు ఒకే ఒక్క ప్రదేశంలోనే మానవ అవశేషాలు బయల్పడడానికి గల కారణం.. భూమి కోతకు గురవ్వడం, అడవుల పెరుగుదల, నిర్మాణ పనులే అయి ఉండవచ్చని చెప్పాడు. ఆలయ ప్రతిష్ఠను భగ్నం చేసేందుకు ప్రయత్నిస్తున్నాడనే ఆరోపణలను మాజీ పారిశుద్ధ్య కార్మికుడు తీవ్రంగా ఖండించారు. ఆలయం పేరును కళంకం చేయడం ద్వారా నాకేంవస్తుంది నేను షెడ్యూల్డ్ కులానికి చెందిన హిందువును అని వాపోయాడు. అపరాధ భావనకు గురికావడం వల్లే 10 సంవత్సరాల తర్వాత ఈ విషయాలు వెల్లడించానని అన్నాడు. సిట్ నిజాయితీగా దర్యాప్తు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశాడు. కాగా, ఇతడి ఆరోపణలు కర్ణాటక వ్యాప్తంగానే కాదు. దేశవ్యాప్తంగా సంచలనం రేపాయి.ఇప్పటి వరకు15 ప్రదేశాల్లో తవ్వకాలుజరిపారు. అయితే, ఒకేఒక్క ప్రదేశం.. స్పాట్ 6లో మానవ అవశేషాలు లభ్యమయ్యాయి. ధర్మస్థలలో 1995 నుంచి 2014 వరకూ పనిచేసిన ఓ పారిశుద్ధ్య కార్మికుడు జులై 3న పోలీసులను ఆశ్రయించి సంచలన ఆరోపణలు చేశాడు. తాను అక్కడ పనిచేసే సమయంలో అనేకమంది బాలికలు, మహిళలు లైంగిక దాడులకుగురై చనిపోయారని వారి మృతదేహాలను తానే ఖననం చేశానని తెలిపాడు. తన కుటుంబానికే చెందిన ఓ మైనర్ బాలిక పైఅధికారుల లైంగిక వేధింపులకు గురైందని, ఆ ఘోరం తట్టుకోలేకే 2014లో అక్కడ పనిమానేసి వెళ్లిపోయానని పేర్కొన్నాడు. అప్పటి నుంచీ తనను తాను క్షమించుకోలేక పోతున్నానని.. బాధితులకు న్యాయంచేయాలన్న లక్ష్యంతో ఇప్పుడు బయటకు వచ్చానని పేర్కొన్నాడు. ఈ ఆరోపణల ఆధారంగా మంగళూరు పోలీసులు ఫిర్యాదు నమోదు చేశారు. ఈ కేసులో అత్యంత కలకలంరేపిన అంశంఏమిటంటే, మృతదేహాలను త్వరగా కుళ్లిపోయేందుకు కొన్ని నేత్రావతీ నది ఒడ్డు వద్ద ఖననం చేశానని అతడు చెప్పాడు. 2010లో పాఠశాల డ్రెస్‌లో ఉన్న ఓ బాలికను మరోచోట పాతిపెట్టిన విషయాన్ని కూడా వెల్లడించాడు. కొన్ని కేసుల్లో హింస, లైంగిక దాడులకు సంబంధించిన ఆధారాలు స్పష్టంగా కనిపించాయని తెలిపాడు. జులై 11న బెళ్తంగడి న్యాయస్థానంలో విచారణకు హాజరై ఈ మేరకు వాంగ్మూలం కూడా ఇచ్చాడు.



# కన్నడ నటుడు దర్శన్‌కు బెయిల్ రద్దుచేసిన సుప్రీం

**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** అభిమాని హత్య కేసులో కన్నడ స్టార్ నటుడు దర్శన్‌కు భారీ షాక్ తగిలింది. ఈ కేసులో నటుడికి బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు ధర్మాసనం నిరాకరించింది. గతేడాది డిసెంబర్‌లో కర్ణాటక హైకోర్టు ఇచ్చిన బెయిల్ తీర్పును సుప్రీం ధర్మాసనం పక్కన పెట్టింది. ఈ మేరకు జస్టిస్ పార్దివాలా, జస్టిస్ ఆర్ మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. విచారణ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. దర్శన్‌కు బెయిల్ ఇచ్చేందుకు ఎలాంటి చట్టపరమైన కారణాలు లేవని పేర్కొంది. బెయిల్ మంజూరు చేయడం విచారణపై ప్రభావం చూపుతుందని పేర్కొంది. నిందితులు ఎంతటి వాళ్లైనా చట్టానికి అతీతులేం కాదని వ్యాఖ్యానించింది. కస్టడీలో దర్శన్‌కు ఎలాంటి ప్రత్యేక ట్రీట్‌మెంట్ ఇవ్వాల్సిన అవసరం లేదని జైలు అధికారులకు సూచించింది. అంతేకాదు దర్శన్‌ను త్వరగా అదుపులోకి తీసుకోవాలని ఆదేశించింది.

గతేడాది కర్ణాటకకు చెందిన రేణుకా స్వామి అనే యువకుడు అత్యంత దారుణంగా హత్యకి గురైన విషయం తెలిసిందే. ఈ హత్య కేసులో దర్శన్ ప్రధాన నిందితుడిగా ఉన్నారు. రేణుకాస్వామి హత్య కేసులో దర్శన్‌తో పాటు నటి పవిత్రగౌడ సహా 16మందిని పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. పవిత్ర గౌడకు సంబంధించిన అసభ్యకర ఫొటోలు పంపించాడన్న ఆరోపణల్లో దర్శన్ అండ్ టీం రేణుకాస్వామిని బెంగళూరుకు 250 కిలోమీటర్ల దూరంలో ఉన్న చిత్రదుర్గకు తీసుకెళ్లి దారుణంగా హత్య చేసిందని విచారణలో తేలింది. రేణుకా స్వామిని దారుణంగా కొట్టి, కరెంటు షాక్‌లు ఇచ్చినట్లు పోస్టుమార్టం నివేదికలో వెల్లడైంది.

**దర్శన్‌కేసులో నటి పవిత్రా గౌడ అరెస్టు**

దేశవ్యాప్తంగా సెన్సేషన్ క్రియేట్ చేసిన రేణుకా స్వామి హత్య కేసులో తాజాగా కీలక మలుపు చోటు చేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న నటి పవిత్రా గౌడను గురువారం బెంగళూరు పోలీసులు అరెస్ట్ చేశారు. సుప్రీం కోర్టు, కర్ణాటక హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసిన వెంటనే ఆమెను అదుపులోకి తీసుకున్నారు.

అయితే, కర్ణాటక ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ పై గురువారం విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ధర్మాసనం బెయిల్‌ను రద్దు చేస్తూ కీలకవ్యాఖ్యలు చేసింది. హైకోర్టు తీర్పులో స్పష్టమైన లోపాలు ఉన్నాయి. ఆమెకు బెయిల్ ఇవ్వడానికి సరైన న్యాయ కారణాలు లేవు అని జస్టిస్ జేబీ పార్దివాలా,ఆర్ మహాదేవన్ ధర్మాసనం అభిప్రాయపడింది.



# హంటర్ బైడెన్‌పై బిలియన్ డాలర్ల దావా వేస్తా

## యుఎస్ ప్రథమ పౌరురాలు మెలనియా ట్రంప్

**వాషింగ్టన్, ఆగస్టు 14:** అమెరికాలో హైప్రొఫైల్ సెక్స్ కుంభకోణంలోని విషయాలు ఇటీవల మళ్లీ తెరపైకి వస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అమెరికా ప్రథమ పౌరురాలు మెలనియాను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌నకు పరిచయం చేయడంలో ఎప్‌స్టీన్ కీలక పాత్ర పోషించాడంటూ ట్రంప్ జీవిత విశేషాలు రాస్తున్న మైఖెల్ వోల్ఫ్ సంచలన ప్రకటన చేశారు. యుఎస్ మాజీ అధ్యక్షుడు జో బైడెన్ కుమారుడు హంటర్ బైడెన్‌కూడా ఇదే విషయాన్ని ప్రస్తావించారు. దీన్ని తీవ్రంగా పరిగణించిన మెలనియా.. హంటర్‌పై 1 బిలియన్ డాలర్లకు (రూ. 8.7 వేల కోట్లు) దావా వేస్తానని హెచ్చరించారు. మెలనియా తరఫు న్యాయవాది అలెజాండ్రో బ్రిటో ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. హంటర్ వ్యాఖ్యలు మెలనియా పరువుకు భంగం కలిగించేలా ఉన్నాయన్నారు. దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకునే హక్కు ఆమెకు ఉందన్నారు. హంటర్ తన తప్పుడు ప్రకటనలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే మెలానియా ట్రంప్‌నకు కలిగిన పరువు నష్టానికి 1 బిలియన్ డాలర్లు దావా వేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ హెచ్చరికపై హంటర్ ఇప్పటివరకు స్పందించలేదు.

# అమెరికా రెండు నాల్కల ధోరణి

## పాక్‌ను ప్రశంసలతో ముంచెత్తిన మార్కో రుబియో



**వాషింగ్టన్, ఆగస్టు 14:** పహల్గాం ఉగ్రదాడి నెత్తుటి మరకలు ఆరకముందే, పాకిస్థాన్‌పై అమెరికా అనూహ్యంగా ప్రశంసల వర్షం కురిపించింది. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండించిన కొన్ని నెలల్లోనే, అదే పాకిస్థాన్‌కి ఇప్పుడు స్నేహహస్తం చాచడం అంతర్జాతీయ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పాకిస్థాన్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఇస్లామాబాద్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ, ఉగ్రవాద వ్యతిరేక పోరులో పాక్ భాగస్వామ్యాన్ని మెచ్చుకున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ ఘటనను అమెరికా సహా ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయి. దాడికి పాల్పడిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ టీఆర్‌ఎఫ్‌ను ఉగ్రవాద సంస్థగా కూడా అమెరికా ప్రకటించింది. అయితే మే నెలలో అమెరికా పర్యటనకు వెళ్లిన పాక్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్‌కు ప్రవాస పాకిస్థానీల నుంచి తీవ్ర నిరసన సెగ తగిలింది. కొందరు నిరసనకారులు ఆయన్ను గీదడ్ (నక్క) అని నినాదాలు చేస్తూ అవమానించిన వీడియోలు వైరల్ అయ్యాయి. ఇంత జరిగినప్పటికీ, ట్రంప్ ప్రభుత్వం పాకిస్థాన్ వైపు మొగ్గు చూపడానికి బలమైన కారణం కనిపిస్తోంది. బలూచిస్థాన్‌లోని అపారమైన ఖనిజ, హైడ్రోకార్బన్ నిక్షేపాలపై అమెరికా కన్నేసింది. చైనా ఆధిపత్యంలో ఉన్న రేర్ ఎర్త్ మార్కెట్‌కు పోటీగా, తమ సరఫరా గొలుసును బలోపేతం చేసుకోవడంలో భాగంగా పాకిస్థాన్‌తో ఈ ఒప్పందానికి అమెరికా ఆసక్తి చూపుతున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. కీలకమైన ఖనిజాలు, హైడ్రోకార్బన్ల వంటి రంగాల్లో పాకిస్థాన్‌తో కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నాం. ఇది ఇరుదేశాల ప్రజల భవిష్యత్తుకు మేలు చేస్తుందని రూబియో పేర్కొన్నారు. అయితే, అమెరికా పాకిస్థాన్ మధ్య పెరుగుతున్న ఈ సహకారాన్ని బలోచ్ నేతలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ ఒప్పందం వల్ల పాకిస్థాన్ సైన్యం, గూఢచార సంస్థలు మరింత బలపడతాయని, బలూచిస్థాన్ ప్రజల అణచివేత రెట్టింపు అవుతుందని ప్రముఖ బలోచ్ ఉద్యమకారుడు మీర్ యార్ బలోచ్ హెచ్చరించారు. బలూచిస్థాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తారా చంద్ మాట్లాడుతూ, అసిమ్ మునీర్‌ను మానవత్వానికి శత్రువుఅని అభివర్ణించారు. మతతత్వ నాయకత్వం చేతిలో ఉన్న పాకిస్థాన్ అణ్వాయుధాలు ప్రపంచ భద్రతకు పెను ముప్పు అని, వాటిని తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉగ్రవాదం, మానవ హక్కుల ఉల్లంఘనల ఆరోపణలు ఉన్నప్పటికీ, చైనాను నిలువరించే వ్యూహంలో భాగంగా అమెరికా తన ఆర్థిక, భౌగోళిక ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నట్లు ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి.

# మోడీ నియోజకవర్గంలో ఓటరు జాబితా మాయ

## బ్రహ్మచారి సాధువుకు 50 మంది కుమారులు

**లక్నో ఆగస్టు 13:** ప్రధాని నరేంద్ర మోడీ ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి లోక్‌సభ నియోజకవర్గంలో ఎన్నికల కమిషన్‌కు సంబంధించిన మరో విచిత్రం వెలుగుచూసింది. ఓటు చౌర్యం జరిగిందని ఆరోపిస్తూ ప్రతిపక్షాలు కేంద్ర ఎన్నికల సంఘంపై(ఇసిఐ) రాజకీయ పోరాటం సాగిస్తున్న నేపథ్యంలో ఓ బ్రహ్మచారి సాధువుకు 50 మంది కుమారులు ఉన్నట్లు చూపుతున్న ఓటరు జాబితా వెలుగులోకి వచ్చింది. ఆ స్వామీజీకి ఉన్నట్లు చెబుతున్న కుమారులలో అతి పెద్ద వయస్కుడికి 72 ఏళ్లు, అతి చిన్న వయస్కుడికి 28 ఏళ్లు ఉన్నాయి. తీవ్ర వివాదంగా మారిన ఈ వ్యవహారంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ ఇసి నిష్పాక్షికతపై అనుమానాన్ని వ్యక్తం చేసింది. ఓటరు జాబితాలో పేర్కొన్న వివరాల ప్రకారం వారణాసిలోని రామజానకి ఆలయ వ్యవస్థాపకుడు స్వామి రామ్‌కమల్ దవాస్ 50 మంది ఓటర్లకు తండ్రి. ఆయన చిన్న కుమారుడు రాఘవేంద్రకు 28 ఏళ్లు కాగా పెద్ద కుమారుడు బన్వారీదాస్‌కు 72 ఏళ్లు. 50యేళ్ల స్వామి రామ్‌కమల్‌దాస్ అవివాహితులు. 50 మంది పిల్లలకు తండ్రిగా రామ్‌కమల్ దాస్‌ని ఇసి చూపించింది. చిన్న తప్పిదంగా ఇసి కొట్టిపారేస్తుందా, మోసాన్ని అంగీకరిస్తుందా అని కాంగ్రెస్ ప్రశ్నించింది

# సిఎం యోగిపై ఎస్పీ ఎమ్మెల్యే ప్రశంసల వర్షం

## సమాజ్‌వాదిపార్టీ క్రమశిక్షణ వేటు

**లక్నో, ఆగస్టు 14:** ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో ఒక అరుదైన దృశ్యం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌పై ప్రతిపక్ష సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) ఎమ్మెల్యే పూజా పాల్ ప్రశంసల వర్షం కురిపించారు. మాఫియా నేతగా మారిన అతిక్ అహ్మద్‌పై యోగి ప్రభుత్వం అనుసరించిన కఠిన వైఖరిని ఆమె అభినందించారు. తన భర్త హత్య కేసులో నిందితుడైన అతిక్‌ను యోగి ప్రభుత్వం మట్టిలోకలిపిందని ఆమె భావోద్వేగంతో వ్యాఖ్యానించారు. యూపీ అసెంబ్లీలో విజన్ డాక్యుమెంట్ 2047పై జరిగిన సుదీర్ఘ చర్చ సందర్భంగా ఎస్పీ ఎమ్మెల్యే పూజా పాల్ మాట్లాడారు. ఈసందర్భంగా ఆమె సిఎం యోగి ఆదిత్యనాథ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నా భర్తను ఎవరు, ఎలా హత్య చేశారో అందరికీ తెలుసు. నన్ను ఎవరూ పట్టించుకోని సమయంలో సిఎం నామాట విన్నారు. ప్రయాగ్ రాజ్‌లో నాలాంటి ఎందరో మహిళలకు ఆయన న్యాయం చేశారు. నేరస్థులను శిక్షించారని పూజా పాల్‌పేర్కొన్నారు. నా భర్త హంతకు డైన అతిక్ అహ్మద్‌ను ముఖ్యమంత్రి మట్టిలో కలిపే పని చేశారు. ఈ న్యాయపోరాటంలో నేను అలసిపోతున్న తరుణంలో ముఖ్యమంత్రి యోగి నాకు న్యాయం చేశారు. ఈ రోజు రాష్ట్ర ప్రజ లందరూ ముఖ్యమంత్రి వైపు ఎంతో విశ్వాసంతో చూస్తున్నారని ఆమె అన్నారు. 2005 జనవరిలో బీఎస్పీ ఎమ్మెల్యేగా ఉన్న రాజు పాల్‌ను కొందరు దుండగులు కాల్చి చంపారు. ఆయనకు పూజా పాల్‌తో వివాహమైన 9 రోజులకే ఈ దారుణం జరిగింది. అలహాబాద్ వెస్ట్ నియోజక వర్గ ఉప ఎన్నికలో అతిక్ అహ్మద్ సోదరుడు అష్రఫ్ అహ్మద్‌పై రాజుపాల్ గెలుపొందారు. ఈ కేసులో అతిక్ అహ్మద్, అతనిసోదరుడు అష్రఫ్‌ప్రధాన నిందితులుగా ఉన్నారు. వేరే కేసులో దోషులుగా తేలిన వీరిద్దరూ ఏప్రిల్ 2023లో పోలీస్ కస్టడీలో ఉండగానే హత్యకు గురైన విషయం తెలిసిందే.

# పాక్ స్వాతంత్ర్య వేడుకల్లో 'గన్‌ఫైర్' ముగ్గురు మృతి

## వేర్వేరు చోట్ల తుపాకీ కాల్పుల్లో 64 మందికి గాయాలు

**ఇస్లామాబాద్, ఆగస్టు 14:** పాకిస్థాన్‌లో స్వాతంత్ర్య దినోత్సవాలు శ్రుతి మించాయి. కరాచీ నగరవ్యాప్తంగా అనేకచోట్ల 'గన్‌ఫైర్'తో వేడుకలు చేసుకున్నారు. ఈ ఘటనలో ఎనిమిదేళ్ల చిన్నారి సహా ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. నగరంలో వేర్వేరు చోట్ల జరిపిన తుపాకీ కాల్పుల్లో 64 మంది గాయపడ్డారు. బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పాకిస్థాన్‌లో వివిధ వేడుకల సందర్భంగా తుపాకులు చేతపట్టి, గాల్లోకి కాల్పులు జరుపుతూ వీరంగం సృష్టించే ఘటనలు సర్వసాధారణం. గతేడాది స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా చోటుచేసుకున్న తుపాకీ కాల్పుల్లో దాదాపు 95మందికి గాయాలు కాగా, అంతకుముందు సంవత్సరం 80 మందికి తీవ్ర గాయాలయ్యాయి. తాజా వేడుకల్లో కరాచీలోని లియాఖతాబాద్, కోరంగి, మెహబూబాబాద్, అఖ్తర్ కాలనీ, బాల్దియా, ఒరంగీ టౌన్‌తోపాటు అనేకచోట్ల గన్‌ఫైర్ చోటుచేసుకుంది. అజీజాబాద్‌లో తూటా తగిలి ఎనిమిదేళ్లచిన్నారి ప్రాణాలు కోల్పోగా, కోరంగి ప్రాంతంలో ఓ వృద్ధుడు చనిపోయాడు. ఈ ఘటనలకు సంబంధించి ఇప్పటివరకు 20 మంది అనుమానితులను అరెస్టుచేసినట్లు స్థానిక పోలీసులు వెల్లడించారు. అయితే, నిందితుల నుంచి అత్యాధునిక ఆయుధాలు, మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. వీటిని నిర్లక్ష్య, భయభ్రాంతులకు గురిచేసే చర్యలుగా పేర్కొన్న అధికారులు నిందితులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.


# పరువు హత్యకేసులో మృతురాలికి నీట్‌లో బెస్ట్‌ర్యాంక్!

**అహ్మదాబాద్, ఆగస్టు 14:** గుజరాత్‌లోని బనస్‌కాంతా జిల్లాలో పరువు హత్యకు గురైనట్టుగా భావిస్తున్న 18 ఏళ్ల చంద్రిక చౌదరి, ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. భవిష్యత్తులో డాక్టర్ కావాలనుకున్న ఈ యువతిని ఆమె తండ్రి, ఇద్దరు బాబాయిలు హత్య చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. నీట్ కోచింగ్ కోసం పాలన్‌పుర్‌లోని ఒక హాస్టల్‌లో ఉన్న సమయంలో చంద్రిక వివాహితుడైన హరేశ్ చౌదరి అనే యువకుడితో ప్రేమలోపడి సహజీవనం ప్రారంభించింది. ఈవిషయం ఇంట్లో తెలియడంతో కుటుంబ సభ్యులు ఆమెను బలవంతంగా ఇంటికి తీసుకువచ్చి కట్టడి చేశారు. అదే సమయంలో ఒక పాత కేసులో హరేశ్‌ను పోలీసులు అరెస్టు చేసి జైలుకుపంపారు. జూన్ 21న జైలు నుంచి విడుదలైన హరేశ్ చంద్రిక ఆచూకీ కోసం గుజరాత్ హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలుచేశాడు. ఈ పిటిషన్ జూన్27న విచారణకు రావాల్సి ఉంది. అయితే, అంతకుమూడు రోజులముందే, జూన్24న చంద్రిక మృతి చెందింది.ఆమెకు పాలలో నిద్రమాత్రలు కలిపిఇచ్చారు.నిద్రలోకి జారుకున్నాక గొంతునులిమి చంపారని ఏఎస్పీ వివరించారు. హరేశ్‌ఫిర్యాదు మేరకుపోలీసులు కేసునమోదు చేశారు. ఈ కేసులో నిందితులైన ఇద్దరిని అరెస్టు చేశామని, పరారీలో ఉన్న మూడో వ్యక్తి కోసం గాలిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. ఈ కేసుపై దర్యాప్తు కొనసాగుతోందని అన్నారు.

# దశాబ్దాలు గడిచినా కాశ్మీర్‌లో ఆగని హింస

## విభజనలో చిచ్చురేపిన ర్యాడిక్లిఫ్ లైన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** భారత్ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోవడానికి సిద్ధమవుతున్న తరుణంలో, దేశ చరిత్రలో చెరగని విషాదాన్ని మిగిల్చిన 1947 నాటి విభజన గాయాలు మరోసారి గుర్తుకొస్తున్నాయి. లక్షలాది మంది ప్రాణాలను బలిగొని, కోట్లాది మందిని నిరాశ్రయులను చేసిన ఆవిభజన వెనుక ఉన్నది కేవలం ఒక సరిహద్దు రేఖ. దానిపేరే రాడ్‌క్లిఫ్ లైన్. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఈ గీతను గీసిన వ్యక్తికి భారతదేశంతో ఎలాంటి సంబంధం లేదు. విభజన ప్రక్రియ చేపట్టడానికి ముందు ఆయనెప్పుడూ ఇక్కడికి రాలేదు. 1947 జూన్ 3న మౌంట్‌బాటన్ విభజన ప్రణాళిక ప్రకటించాక, బ్రిటిష్ ప్రభుత్వం భారత్ నుంచి నిష్క్రమించే ప్రక్రియను వేగవంతం చేసింది. ఈ క్రమంలో పంజాబ్, బెంగాల్ ప్రావిన్సులను విభజించి భారత్, పాకిస్థాన్ మధ్య సరిహద్దును నిర్ణయించే కీలక బాధ్యతను సిరిల్ రాడ్‌క్లిఫ్ అనే లండన్ న్యాయవాదికి అప్పగించారు. ఆయనకు ఈ పని పూర్తి చేయడానికి కేవలం ఐదు వారాల సమయం మాత్రమే ఇచ్చారు. పాతబడిన జనాభా లెక్కలు, తప్పుదారి పట్టించే నివేదికలే ఆయనకు ఆధారం. క్షేత్రస్థాయి వాస్తవాలు, విభిన్న మతాల ప్రజల మధ్య ఉన్న సామాజిక, ఆర్థిక సంబంధాలను ఆయన ఏమాత్రం పరిగణనలోకి తీసుకోలేదు. రాడ్‌క్లిఫ్ హడావుడిగా గీసిన ఈ సరిహద్దు రేఖ ఇరు దేశాల ప్రజల జీవితాల్లో పెను విషాదాన్ని నింపింది. ముఖ్యంగా పంజాబ్‌లోని సిక్కు సమాజం రెండుగా చీలిపోయింది. ముస్లింలు అధికంగా ఉన్న గురుదాస్‌పూర్ జిల్లాను భారత్‌కు కేటాయించడం పాకిస్థాన్‌కు తీవ్ర ఆగ్రహం తెప్పించింది. స్వాతంత్రం వచ్చిన రెండు రోజుల తర్వాత ఈ విభజన రేఖను అధికారికంగా ప్రకటించడం గందరగోళాన్ని మరింత పెంచింది. దీని పర్యవసానంగా చరిత్రలో కనీవినీ ఎరుగని హింస చెలరేగింది. శరణార్థులతో బయలుదేరిన రైళ్లు సరిహద్దులు దాటేసరికి శవాల దిబ్బలుగా మారాయి. ఈ ఘోరకలిలో మృతుల సంఖ్య అధికారికంగా 2 లక్షల నుంచి 20 లక్షలవరకు ఉంటుందని అంచనా. సుమారు కోటి మందికిపైగా ప్రజలు తమ ఇళ్లు, ఆస్తులను వదిలి నిరాశ్రయులయ్యారు. ఇది 20వ శతాబ్దంలోనే అతిపెద్ద వలసగా నిలిచిపోయింది. ఈ విభజన ప్రక్రియ సృష్టించిన అతిపెద్ద, సుదీర్ఘ



వివాదం జమ్మూ కశ్మీర్. ముస్లిం జనాభా అధికంగా ఉన్న ఈ సంస్థానం మొదట స్వతంత్రంగా ఉన్నప్పటికీ, పాకిస్థాన్ గిరిజనుల దాడితో అక్కడి హిందూ రాజు భారత్‌లో విలీనం కావాలని నిర్ణయించుకున్నారు. ఇది భారత్, పాకిస్థాన్ మధ్య తొలి యుద్ధానికి దారితీసి, నేటికీ ఇరు దేశాల మధ్య అత్యంత సమస్యాత్మక ప్రాంతంగా మిగిలిపోయింది. 79 ఏళ్లు గడిచినా, రాడ్‌క్లిఫ్ గీసిన గీత ఇరుదేశాలమధ్య వైరాన్ని రగిలిస్తూనే ఉంది. సిరిల్ రాడ్‌క్లిఫ్ తనకు అప్పగించిన పని పూర్తిచేశారు కానీ, ఆ గీత వెంబడి నివసిస్తున్న ప్రజలు మాత్రం తరతరాలుగా దాని మూల్యాన్ని చెల్లిస్తూనే ఉన్నారు.

# సంక్షిప్తంగా..

## బిజెపి మహిళా మేయర్‌కు రెండు ఓట్లు



**పాట్నా, ఆగస్టు 14:** బీహార్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ డ్రైవ్‌పై వివాదం కొనసాగుతున్నది. తాజాగా బిజెపికి చెందిన మహిళా మేయర్‌కు రెండు ఓటరు కార్డులున్నట్లు బయటపడింది. దీంతో ఆ నాయకురాలికి ఎలక్షన్ కమిషన్ నోటీస్ జారీ చేసింది. బీహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగునున్నాయి. దీంతో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)ను ఇసి చేపట్టింది. అయితే కొత్తఓటర్లు భారీగాచేరడం, లక్షల్లో ఓటర్లను తొలగించడంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ తరుణంలో ముజఫర్‌పూర్ మేయర్, బిజెపి నాయకురాలు నిర్మలా దేవికి రెండు ఓటరు కార్డులున్నట్లు వెలుగులోకి వచ్చింది. దీంతో ఈనెల 16 లోపు వివరణ ఇవ్వాలంటూ ఇసి నోటీస్ జారీ చేసింది. కాగా, బీహార్ డిప్యూటీ సిఎం, బిజెపి నేత విజయ్ కుమార్ సిన్హాకు రెండు ఓటరు కార్డులు ఉన్నాయని ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ ఆరోపించారు.

## పాక్ రక్షణవ్యవస్థలో కొత్తగా 'రాకెట్ ఫోర్స్'

**ఇస్లామాబాద్, ఆగస్టు 14:** భారత్‌తో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో పాకిస్థాన్ కీలక నిర్ణయం తీసుకుంది. తమ సైనిక సామర్థ్యాన్ని మరింత పెంచుకునే దిశగా, ప్రత్యేకంగా 'రాకెట్ ఫోర్స్'ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రకటించారు. ఇస్లామాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిర్ణయం ప్రకటించారు. అయితే ఈ వ్యవస్థ ఇరు దేశాల మధ్య ఇప్పటికే ఉన్న ఉద్రిక్త వాతావరణాన్ని మరింత తీవ్రతరం చేసేలా ఉంది. అత్యాధునిక సాంకేతికతతో పనిచేసే ఈ దళానికి ప్రత్యేక కమాండ్ ఉంటుందని, యుద్ధ సమయాల్లో క్షిపణుల మోహరింపు, ప్రయోగాన్ని ఇది పర్యవేక్షిస్తుందని పాక్ సైనిక వర్గాలు వెల్లడించాయి. ముఖ్యంగా భారత్‌ను దృష్టిలో ఉంచుకొనే ఈ దళాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఓ సైనికాధికారి ఒక ఆంగ్ల వార్తా సంస్థతో చెప్పడం గమనార్హం. గతంలో జరిగిన 'ఆపరేషన్ సిందూర్' వంటి క్షిపణి దాడులను ఎదుర్కొనే వ్యూహంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

## సిఎం, డిప్యూటీపై కర్ణాటక గవర్నర్‌కు బిజెపి నేత ఫిర్యాదు!

**బెంగళూరు, ఆగస్టు 14:** కర్ణాటక సిఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సిఎం డికె శివకుమార్‌పై ఆ రాష్ట్ర గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్‌కు బిజెపి నేత దేవరాజేగౌడ ఫిర్యాదు చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం డబ్బులు పంచారన్న ఆరోపణల నేపథ్యంలో వారిపై క్రిమినల్ చర్యలు తీసుకునేందుకు అనుమతించాలని కోరారు. హాసన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం డబ్బులు పంచాలని నిర్ణయించామని మాజీ ఎమ్మెల్యే శివలింగగౌడ మాట్లాడిన ఒక ఆడియో క్లిప్‌ను ఈ సందర్భంగా గవర్నర్ దృష్టికి తీసుకొచ్చారు. హాసన్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి శ్రేయాస్ ఎం.పటేల్ విజయం కోసం ఒక్కో ఓటర్‌కు రూ.500 చొప్పున పంచాలని సిఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సిఎం శివకుమార్, రాజ్యసభ సభ్యుడు ఎన్.చంద్రశేఖర్ సమక్షంలో జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని శివలింగగౌడ చెప్పడం ఆ వీడియో క్లిప్‌లో స్పష్టంగా ఉందని దేవరాజేగౌడ తన ఫిర్యాదులో తెలిపారు.

## ఎల్‌ఒసి వెంబడి మూడంచెల భద్రతా వ్యవస్థ



**శ్రీనగర్, ఆగస్టు 14:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని భారత సైన్యం సరిహద్దుల్లో భద్రతను అప్రమత్తం చేసింది. జమ్మూకశ్మీర్‌లోని కుప్వారా జిల్లా తంగ్ధార్ గ్రామం వద్ద ఎల్‌ఒసి వెంబడి చొరబాట్లను పూర్తిగా అడ్డుకునేందుకు మూడంచెల పటిష్ఠ భద్రతా వ్యూహాన్ని అమలు చేస్తోంది. అత్యాధునిక సాంకేతికతతో పాటు మానవ వనరులను సమన్వయం చేస్తూ ఈ కొత్త రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఈ భద్రతా ఏర్పాట్లపై గురువారం ఆర్మీ ఉన్నతాధికారి ఒకరు మాట్లాడుతూ నియంత్రణ రేఖ వెంబడి చొరబాట్లకు ఏమాత్రం ఆస్కారం లేకుండా చూడటమే మా ప్రధాన కర్తవ్యం. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు మేము మూడంచెల వ్యవస్థను క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్నామని ఆయన వివరించారు. మొదటి దశలో అత్యాధునిక నిఘా పరికరాలను వినియోగిస్తు న్నారు. రాడార్లు, థర్మల్ ఇమేజింగ్ సైట్లు, ఆయుధాలుహెల్మెట్లకు అమర్చే కెమెరాలు, మానవ రహిత వాహనాలు (యుఎవిలు లేదా డ్రోన్లు) వంటి టెక్నాలజీతో సరిహద్దును 24 గంటలూ పర్యవేక్షిస్తారు. శత్రువుల కదలికలను ముందుగానే పసిగట్టడం దీని ముఖ్య ఉద్దేశం. రెండోదశలో చొరబాటుదారులను భౌతికంగా నిలువరించేందుకు అడ్డంకుల వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా కీలకమైన ప్రదేశాల్లో వివిధ రకాల మందుపాతరలతో పాటు ఇతర ఆప్టికల్ వ్యవస్థలను అమర్చారు.చివరిగా మూడో దశలో సైనికులు నేరుగా రంగంలోకి దిగి క్షేత్రస్థాయిలో భద్రతను పర్యవేక్షిస్తారు.

# మాజీ సీఎం జగన్‌పై నిప్పులు చెరిగిన మంత్రి ఆనం



నెల్లూరు, ఆగస్టు 14, ప్రభాతవార్త-వైద్యం ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో మొన్న పులివెందుల, ఒంటిమిట్టలో జరిగిన స్థానిక సంస్థల ఉప ఎన్నికల ఫలితాలు చూస్తే, ప్రజలు జగన్ ను ఎలా అర్థుకట్ట వేశారో అర్థం అవుతుంది. ప్రతిపక్ష హోదా లేని నాయకుడు జగన్. భారత రాజ్యాంగం యొక్క విలువ, విశ్వసనీయత గడిచిన ఎన్నికల్లో ఏంటో కూటమి ప్రభుత్వంకు వచ్చిన రిజల్ట్స్ చూస్తే తెలుస్తుంది. జగన్ ఇష్టారాజ్యంగా మాట్లాడటం చూస్తే ఆయన మానసిక స్థితి పై బాధ వేస్తుంది. పట్టుమని 11 సీట్లు ఇచ్చిన జగన్ అండ్ కో టీం లో మార్పు లేదు. వాక్ స్వాతంత్రం ఉంది అని ఎలా బడితే అలా మాట్లాడితే సహించేది లేదు. ఎన్నికల కమీషన్ దగ్గర నుండి చిన్న స్థాయి పోలింగ్ అధికారిని కూడా నిన్న దుమ్మెత్తి పోసిన జగన్. నేడు రిజల్ట్స్ చూస్తే ఆ బాధ ఇంకా ఎక్కువ ఉంది. జగన్ ముఖ్యమంత్రిపై వాడిన పదజాలం నభ్య సమాజం సహించదు. రాజకీయాలలో పదవి, వయసు గెలుపు ఓటమిలతో పోల్చడం అనేది రాజ్యాంగంలో లేదు. ప్రజలు సుపరిపాలన కోరిన అన్ని రోజులు పరిపాలన దక్షిత కలిగిన నాయకులు సేవ చేస్తూనే ఉంటారు. ఒంటిమిట్ట, పులి వెందుల జరిగిన ఎన్నికలు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏమి మార్చవు. కానీ ప్రజాస్వామ్యం విలువలు కాపాడుకునే ఎన్నికలు గతంలో మీరు ఒక్కరూ పోలింగ్ స్టేషన్లకు కూడా రానీయకుండా ఎన్నికలు జరిపిన తీరు సిగ్గుచేటు. గెలుపు ఓటములు ప్రజాస్వామ్యంలో సర్వసాధారణం. చిన్న పెద్ద కూడా తెలియకుండా నీ తండ్రి సామానులు, అలాంటి వ్యక్తిని పట్టుకొని నోటికొచ్చినట్లు, కృష్ణ, రామ అనే పేరు కూడా పలకడం నీకు ఇష్టం లేదు. ఆ పేర్లు పలకడం కూడా ఇష్టపడని కుటుంబం మీది. పులి వెందులలో ఒక మహిళ, నీకు నీ పార్టీకి డిపాసిట్లు కూడా గల్లంతు అయ్యేలా చేసింది. ఏమి ఎన్నికలు నీ కనసున్నల్లో జరగాలని కోరుకుంటున్నావా. గతంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీతో ఎన్నికలు ఎలా జరిగాయో గుర్తు తెచ్చుకో. నామినేషన్ల కూడా వేయకుండా చేసి అభ్యర్థులను కిడ్నాప్ చేసిన ఘనత మీది. 11 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అంటే ప్రజాస్వామ్యంకు మా ప్రభుత్వం ఎంత విలువ ఇస్తుందో తెలుసుకోండి. మాట మర్యాదలో తేడా వస్తే.. జగన్ అయినా ఒకటే, అవినాష్ రెడ్డి అయినా ఒకటే. జాగ్రత్త. సుపరిపాలనలో గడపగడపకు వెళ్ళే 1.20 లక్షల మంది ఇంటికి వెళ్లి గడప తట్టి అడిగాము. మా పాలన గురించి పార్టీలకు అతీతంగా మతాలకు అతీతంగా విచారికి నీకు ఓటు వేసిన వాళ్లు కూడా మాకే మద్దతు తెలుపుతున్నారు. ప్రతి పక్షం హోదా కూడా లేని నువ్వా చంద్రబాబు గురించి మాట్లాడేది. ముఖ్యమంత్రి కంటే ఎక్కువ సెక్యూరిటీ నీకు ఇస్తున్నాము. నీకు సెక్యూరిటీ ఇచ్చే పోలీసుల పైనే ఏదో ఏదో మాట్లాడుతున్నావు. నిన్న జరిగిన ఎన్నికల్లో ఎన్ని దుర్మార్గాలు చూశాం పులివెందుల ప్రజలు.. జగన్ ఆరాచకాలు చూసి టీడీపీ అభ్యర్థి ని గెలిపించారు. నువ్వు ఎలాగో అసెంబ్లీకి రావు, వాళ్ళని పంపవు ఎందుకు ఆ మాత్రండానికి పదవులు, రాజీనామా చెయ్యించు మేము గెలుస్తాం. అభివృద్ధి చేస్తాం: సూపర్ సిక్స్ పథకాలు గడపగడపకి అందిస్తున్నాము. షర్మిలను అడ్డుపెట్టుకుని రాజకీయంగా ఎదిగి ఆమెను పక్కకు నెట్టిన ఘనుడివి నువ్వు. తల్లిని, చెల్లిని మర్యాద ఇవ్వడం చేత కానీ వాడిని నువ్వు. ఒంటిమిట్టపోతే ఒంటరిగా మిగిలిపోతావన్నారు.

## మద్యం స్కాం, అవినీతిపై ప్రశ్నిస్తే జగన్ మౌనంగా ఉన్నారు

### - మాణికం ఠాగూర్

**విజయవాడ,ఆగస్టు 14,ప్రభాతవార్త ప్రతినిధి:** అవినీతి,అక్రమాలకు పాల్పడిన మాజీ సీఎం జగన్ కాంగ్రెస్‌పై విమర్శలు చేయుడం వింతగా ఉందని వైకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు జగన్‌పై కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మాణికం ఠాగూర్ విమర్శలు చేశారు. జగన్ చంద్రబాబు తెలంగాణా సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో రాహుల్‌గాంధీతో టచ్‌లో ఉన్నారని జగన్ విమర్శించడం హాస్యాస్పదమన్నారు. కేంద్రప్రభుత్వం ఆదేశాలతో ఎన్నికల సంఘం ఓట్లు తొలిగించడంపై విజయవాడలో కాంగ్రెస్ ఆందోళన చేపట్టింది.ఈ సందర్భంగా మాణికం ఠాగూర్ మీడియాతో మాట్లాడుతూ 'మోదీ,అమిత్ షా ఓట్ల చోరీ ఆపరేషన్ చేపట్టారు. ఈసీలు,రాజీవ్‌కుమార్,జ్ఞానేశ్వర్‌ను మోదీ,అమిత్ షా ఎంచుకున్నారు. వైఎస్ జగన్ ఈ విషయాలను మర్చిపోయారు. జగన్‌ను చివరిసారిగా అమిత్‌షా ఎప్పుడు ప్రశ్నించారు?మద్యం స్కాం,అవినీతిపై ప్రశ్నిస్తే జగన్ మౌనంగా ఉన్నారు. అమిత్‌షాతో మాత్రమే జగన్ హాట్‌లైన్ అలవాటు చేసుకున్నారు. రాహుల్ గాంధీ పేద ప్రజలతో హాట్‌లైన్ కలిగి ఉన్నారు. ఏపీ జుమ్లాల గురించి ప్రస్తావించే ధైర్యం షర్మిలకు మాత్రమే ఉంది. జుమ్లాలకు భయపడి జగన్ దూరంగా ఉంటారు. సొంత ప్రయోజనాల కోసం మమ్మల్ని నిందిస్తున్నారు'ఠాగూర్ అన్నారు.

## సచివాలయంలో మెప్మాజూట్ బ్యాగ్స్‌స్టాల్స్‌ప్రారంభం

### పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎస్.సురేష్‌కుమార్

**సచివాలయం,ఆగష్టు 14,ప్రభాతవార్త :** రాష్ట్ర సచివాలయంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాగ్స్ స్థానంలో జూట్ బ్యాగ్స్ వినియోగాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జూట్ బ్యాగ్స్ స్టాల్స్‌ను ..రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎస్.సురేష్‌కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహితంగా ఏపి సెక్రటేరియట్ తీర్చి దిద్దాలనే లక్ష్యంలో భాగంగా ఈ జూట్ బ్యాగ్స్‌ను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. వచ్చే ఏడాది జూన్ 5కల్లా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ తీర్చిదిద్దాలనే రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు నాంది పలుకుతూ తొలుత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహితంగా రాష్ట్ర సచివాలయాన్ని తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టడం జరిగిం దన్నారు. ఈ కార్యాచరణ అమల్లో భాగంగా తొలుత రాష్ట్ర సచివాలయం ప్రాంగణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులైన ప్లాస్టిక్ బాటిళ్ళు,ప్లాస్టిక్ కప్పులు,ప్లేట్లు,స్టిక్కర్లు,సాచెట్లు మరియు ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు అమ్మకం, పంపిణీ,వాడకంపై తక్షణ నిషేధాన్ని అమలు చేయడం జరుగు తుందన్నారు. వీటి స్థానంలో పునర్వి నియోగ,బయోడిగ్రేడబుల్ వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించేలా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్ర సచివాలయంలో అన్ని బ్లాకుల్లో తాగునీరు అందుబాటులో ఉండే విధంగా ఆర్ఓ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని,సచివాలయ ఉద్యోగులకు పునర్వినియోగించదగిన స్టెయిన్‌లెస్ స్టీల్ వాటర్ బాటిళ్ళను ఉచితంగా సరఫరా చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సచివాలయ ఉద్యోగులు,సందర్శకులు అందరూ సహకరించాలని ఆయన కోరారు.

## సబ్బవరంలో గృహిణి ని హత్యచేసి కాల్చేసిన దుండగులు

**అనకాపల్లి, ఆగస్ట్ 14, ప్రభాత వార్త :** అనకాపల్లి జిల్లా సబ్బవరంలో దారుణం చోటు చేసుకుంది. సబ్బవరం మండలం బంజరి వద్ద గుర్తు తెలియని గర్భవతిని హత్య చేసి కాల్చివదేసిన సంఘటన స్థానికంగా సంచలనం రేకెత్తించింది. ఎవరీ ఘాతుకానికి పాల్పడ్డారనే విషయం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా స్థలాన్ని అనకాపల్లి జిల్లా!!!ఎస్పీ తుహిన్ సిన్హా!!!పరిశీలించారు. సంఘటన స్థలంలో డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం తనిఖీలు చేశారు. హతురాలి వయసు 32!!35 సంవత్సరాలు ఉంటుందని పోలీసులు!!!చెబుతున్నారు. కాళ్లు చేతులు కట్టేసి!! పీక నులిమి చంపేసిన ఆనవాళ్లు!!!కనిపిస్తున్నట్లు పోలీసులు చెబుతున్నారు. సంఘటన స్థలాన్ని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు!!!పరిశీలించి పోలీసులను వివరాలు అడిగి తెలుసకున్నారు. ఇంత దారుణానికి పాల్పడిన వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని అన్నారు. కాగా సంచలనం రేకెత్తించిన ఈ హత్య కేసును చేదించేందుకు పోలీసు బృందాలు తీవ్రంగా అన్వేష చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు.



# స్వల్పకాలిక విద్యుత్ కొనుగోళ్లకు ఇపిఎంఎసి: సిఎం చంద్రబాబు

**- విద్యుత్ కొనుగోళ్ల వ్యయం తగ్గించేలా కొత్త విధానం**

**- ఎనర్జీ పోర్ట్ ఫోలియో మేనేజ్‌మెంట్ సిస్టంపై సమీక్ష**

**- పిఎం సూర్యఘర్ అమలులో నారావారిపల్లెకు స్కోచ్ అవార్డు**

**విజయవాడ,ఆగస్టు 14,ప్రభాతవార్తప్రతినిధి:** తక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ చేసినప్పుడే వినియోగదారులకు ప్రయోజనం కలుగుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో తక్కువ వ్యయంతో నాణ్యమైన విద్యుత్ సరఫరా లక్ష్యంగా ఎనర్జీ పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సిస్టమ్ అమలుపై సీఎం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. స్వల్పకాలిక విద్యుత్ కొనుగోలుకు సంబంధించి ఈపీఎంఎస్ విధానం సమర్థంగా పనిచేస్తుందని అధికారులు సీఎంకు వివరించారు. తద్వారా విద్యుత్ కొనుగోళ్లలో డిస్కంలు గణనీయంగా ఆదా చేయగలుగుతాయని తెలిపారు. ఇంట్రా డే, బ్లాక్ వైజ్ కొనుగోళ్ల ద్వారా డిస్కంలకు నిధులు ఆదా అవుతాయని సీఎస్ విజయానంద్ పేర్కొన్నారు. దీనిపై స్పందించిన సీఎం ఏఐ ఆధారిత డిమాండ్ ఫోర్‌క్యాస్టింగ్, కెపాసిటీ ప్లానింగ్ టూల్స్‌ను ఉపయోగించి ఖచ్చితమైన అంచనాలు రూపొందించాలని ఆదేశించారు. అలాగే రాష్ట్రంలోని వేర్వేరు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ ప్రణాళికలు రూపొందించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. గత ఏడాది విద్యుత్ కొనుగోళ్లు, వచ్చే ఏడాది అవసరాల అంచనాలను విశ్లేషించి, మార్కెట్ కొనుగోళ్లను సమర్థవంతంగా నిర్వహించాలని సీఎం స్పష్టం చేశారు.

ఈపీఎంఎస్ ద్వారా డిస్కంలు చేసే కొనుగోలు వ్యయంలో భారీగా ఆదా చేసే అవకాశం ఉన్నట్టు అధికారులు వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , మెషిన్ లెర్నింగ్ లాంటి అధునాతన సాంకేతికత పరిజ్ఞానం ద్వారా డిమాండ్ ఫోర్‌కాస్టింగ్, యూనిట్ కమ్మిట్‌మెంట్, ధరల ఫోర్‌కాస్టింగ్, మార్కెట్ విశ్లేషణ, బిడ్ నిర్వహణ వంటి కీలక అంశాలలో ఈపీఎంఎస్ పరిష్కారాన్ని అందిస్తుందని తెలిపారు. భవిష్యత్‌లో గ్రీన్ ఎనర్జీ అత్యంత కీలకంగా మారుతుందని... సౌర, పవన, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మిగులు విద్యుత్ నిల్వ సమస్యను పరిష్కరించడానికి బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టులు కీలకమని, మార్కెట్ కొనుగోళ్లతో పోలిస్తే బ్యాటరీ స్టోరేజ్ కు ఎంత వ్యయం అవుతుందో పరిశీలించాలని సీఎం పేర్కొన్నారు. ఆర్డీఎస్ఎస్ ద్వారా రూ.705 కోట్ల మిగులు సాధించినట్టు అధికారులు వివరించారు. విశాఖలో ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ ద్వారా పరిశోధన, నైపుణ్యం, పరిశ్రమఅకాడెమియా అనుసంధానం ద్వారా వినూత్నమైన మార్గాలను అన్వేషించాలని సూచించారు. డ్రోన్ ఆధారిత డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ మానిటరింగ్, ఆఫ్‌షోర్ విండ్ ప్రాజెక్టుల అవకాశాలను పరిశీలించాలని సూచించారు.

## లంచం తీసుకుంటూ ఎసిబికి పట్టుబడ్డ అనకాపల్లి ఎస్‌ఐ నమోదు కాని కేసుకు లంచం

**డిమాండ్ అనకాపల్లి, ఆగస్టు 14, ప్రభాత వార్త :** సహజంగా పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదులను నమోదు చేసి లంచం డిమాండ్ చేస్తుంటారు. కానీ అసలు కేసు నమోదు లేకుండా లంచం డిమాండ్ చేయడం అనకాపల్లి పోలీసుల ప్రత్యేకతగా చెప్పవచ్చు. గత కొంత కాలంగా అనకాపల్లి పట్టణ పోలీసులపై అనేక ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పట్టణ ఎస్ఐ దాసరి ఈశ్వరరావు 50 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు దొరికిపోవడం విశేషం. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పెందుర్తికి చెందిన బంగారం వ్యాపారి ఎస్ అప్పారావుకు అనకాపల్లిలో ఒక దుకాణం ఉంది. దానిని ఆయన గత మే నెలలో శస్త్రి మండల్ అనే వ్యక్తికి రూ. 2లక్షలు అడ్వాన్సు తీసుకుని అద్దెకు ఇచ్చారు. అయితే శస్త్రి ఒక దొంగ అనే విషయం తెలియదు. ఈ దుకాణం పక్కనే ఒక బంగారం షాపు ఉంది. ముందస్తు ప్రణాళిక తోనే ఈ షాపును అద్దెకు తీసుకున్నారనే విషయం ఇపుడు బయట పడింది. గత నెల 16వ తేదీన షాపు అద్దెకు తీసుకున్న మండల్ తన దుఖానం పక్కన ఉన్న బంగారం దుకాణానికి కన్నం వేసేందుకు ప్రయత్నించాడు. గత కొద్దిరోజులుగా తన షాపు నుంచి రంధ్రం తవ్వి దొంగతనం కు స్కెచ్ వేసాడు. అయితే అది బయట పడడంతో మండల్ పరారైపోయాడు. అయితే తన షాపులో దొంగతనం యత్నానికి ఎవరో యత్నించారని సదరు బంగారు షాపు వర్తకుడు పోలీసులకు నోటి మాటగా ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈ ఫిర్యాదు తీసుకున్న పోలీసులు స్వతంత్ర్య దర్యాప్తు మొదలుపెట్టారు. ఒక దొంగకు దుకాణం అద్దెకు ఇవ్వడమేంటంటూ అప్పారావు ను స్టేషన్ కు పిలిపించుకుని విచారణ చేపట్టారు. ఆయన షాప్ కి పోలీసులు తాళం వేసేశారు. మండల్ ఇచ్చిన అడ్వాన్స్ రూ.2లక్షలు ఇవ్వాలంటూ బేరం మొదలు పెట్టేసారు. ఇందులో నేను చేసిన తప్పిదం ఏమిటని అప్పారావు ప్రాదేయపడిన ఫలితం లేకపోయింది. గంటల కొద్దీ స్టేషన్ లో పోలీసులు కూర్చోబెట్టడంతో అప్పారావు విసుగు చెందాడు. దీంతో తనకు తెలిసిన ఒక న్యాయవాది ద్వారా ఈ నెల 2న ఎస్ఐ ఇంటికి వెళ్లి మరీ అప్పారావు అభ్యర్ధించాడు. తనకు లక్ష లంచం ఇస్తే దుకాణం తెరిచేందుకు అనుమతి, తాళాలు ఇవ్వడంతో పాటు ఈ చోరీ యత్నం కేసులో అప్పారావు ప్రమేయం లేదంటూ చేస్తానని ఎస్ఐ ఈశ్వరరావు స్పష్టం చేసినట్లు తెలిసింది. లాయర్ మధ్యవర్తిత్వం వలన ఆ మొత్తాన్ని రూ.50వేలకు ఎస్ఐ ఈశ్వరరావు కుదించారు.

## గిరి బలిజ గా దొమ్మర పేరు మార్పు

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** బిసి జాబితాలోని దొమ్మర్ల పేరును దొమ్మర (గిరి బలిజ)గా మార్పు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు బిసి సంక్షేమ శాఖ గతంలో ఇచ్చిన ఉత్తర్వులను సవరిస్తూ ఆ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ తాజాగా గురువారం ఉత్తర్వులు ఇచ్చారు. 1970లో ఇచ్చిన ఉత్తర్వుల్లో బిసి జాబితాలోని కేటగిరి ఏ లో ఉన్న దొమ్మర్ల పేరును దొమ్మర (గిరి బలిజ)గా సవరణ చేశారు. దొమ్మర అనే పదాన్ని దుర్భాషలాడేందుకు ఉపయోగిస్తున్న కారణంగా ఆ వర్గానికి చెందిన వ్యక్తుల మనోభావాలు దెబ్బతింటున్నట్లు, ఆత్మగౌరవాన్ని దిగజార్చే విధంగా ఉన్నట్లు ఆ వర్గానికి చెందిన కొందరు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంతో, ఈ అంశాన్ని పరిశీలించి పేరులో మార్పు చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



## వరదముంపు ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి నాదెండ్ల

**తెనాలి ఆగస్ట్ 14 (ప్రభాతవార్త):** భారీ వర్షాల కారణంగా, ముంపునకు గురైన ప్రాంతాల్లో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గురువారం పర్యటించారు. నీట మునిగిపోయిన పొలాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడిన అనంతరం అక్కడే అధికారులకి దిశానిర్దేశం చేశారు.నియోజకవర్గం లోని కొల్లిపర మండలంలోని కరకట్ట సమీప లంక గ్రామాలకు చేరుకొని అక్కడ వరద ముంపు ప్రాంతాలను పరిశీలించారు.అనంతరం అత్తోట,ఐతానగర్ సమీప గోలిదొంక ప్రాంతాల్లో నీట మునిగిన వరి పంట పొలాలను పరిశీలించి అధికారులతో మాట్లాడారు.ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ రైతులతో మాట్లాడుతూ,కృష్ణానది పరివాహక ప్రాంతాలు,లంకగ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,నదిలో చేపలు పట్టడం,ఈతకు వెళ్ళటం, నదిలో ప్రయాణం వంటివి చేయవద్దన్నారు.అత్యవసర సహాయం కోసం 1070,112,18004250101 టోల్ ఫ్రీ నంబర్లకు ఫోన్ చేయాలన్నారు.సబ్ కలెక్టర్ సంజనా సిన్హా,కొల్లిపర తహసీల్దార్ సిద్ధార్థను వరద సహాయక చర్యలు అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు ఇబ్బంది లేకుండా సహాయకచర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## ప్రయాణికుల, రక్షణ మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

### రైల్వే జీఎం ఎస్‌కె శ్రీవాత్సవ



**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 14,ప్రభాతవార** రైలు ప్రయాణికుల భద్రతా, రక్షణ,మౌలిక సదూపాయాల కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ తెలిపారు. భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన రైల్వే సిబ్బందికి తన సందేశాన్ని పంపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సంతృప్తికరమైన పనితీరుతో దక్షిణ మధ్య రైల్వే అభివృద్ధి పయనంలో నడుస్తోందని చెబుతూ.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తొలి నాలుగు మాసాల్లో ఏప్రిల్-జూలై మధ్య రూ.6,960కోట్ల స్థూల ఆదాయాన్ని తమ జోన్ అర్జించిందన్నారు. 49మిలియన్ టన్నుల సరుకు రవాణాను నమోదు చేయడం ద్వారా రూ.4601కోట్ల ఆదాయం అర్జించడంతో పాటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దూర ప్రాంతాలకు 96మిలియన్ల ప్రయాణికులను వారి వారి గమ్యస్థానాలకు చేర్చడం ద్వారా రూ.1.990కోట్ల ఆదాయాన్ని అర్జించామన్నారు. ఇప్పటివరకు 283కి.మీల మేర రైలు మార్గాలను పునర్నిర్మించామని, 364కి.మీల సెక్షనల్ వేగాన్ని 130కి.మీలు పెంచామన్నారు.

# కూటమి ప్రభుత్వ పాలనలో రైతులు సంతోషంగా ఉన్నారు

**- సుపరిపాలనకు సంఘీభావంగా రైతుల ట్రాక్టర్ల ర్యాలీలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

**కోవూరు (నెల్లూరు), ఆగస్టు 14, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతు సంక్షేమ పాలన కొనసాగుతుందన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి . ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి సంఘీభావం తెలుపుతూ కోవూరు నియోజకవర్గ రైతులు చేపట్టిన ట్రాక్టర్ల ర్యాలీలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అన్నదాత సుఖీభవ, వరికి గిట్టుబాటు ధర తదితర ప్రభుత్వ రైతు సంక్షేమ విధానాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వందలాదిగా రైతులు తరలివచ్చి కొడవలూరు నుంచి రాజుపాలెం వరకు భారీ ట్రాక్టర్ల ర్యాలీ చేపట్టారు. రైతులు చేపట్టిన ట్రాక్టర్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ గతంలో అస్తవ్యస్తమైన సాగునీటి కాలువల వల్ల ఆయకట్టు చివరి భూములకు నీటిపారుదల కష్టతరంగా మారిందన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాక సాగునీటి కాలువలు బాగా లేవని రైతుల నుంచి ఫిర్యాదు రాగానే ప్రభుత్వ నిధులు అందుబాటులో లేకుంటే విపిఆర్ ఫౌండేషన్ ద్వారా సాగు కాలువల్లో పూడిక తీసి రైతులను ఆదుకున్నామన్నారు. గతంలో రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు దక్కడమే గగనమైన పరిస్థితుల నుంచి రైతులు పండించిన ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు కొనడమే కాకుండా 24 గంటల్లో రైతుల ఖాతాలో జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా ఎన్నికల ముందు చేసిన అన్నదాత సుఖీభవ హామీ అమలుతో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. పరిపాలన దక్షత కలిగిన చంద్రబాబు నాయుడు ముందుచూపు కారణంగా రాష్ట్రంలోని ప్రధాన జలాశయాలన్ని జలకళతో కళ కళ లాడుతున్నాయన్నారు. పొలంబడి కార్యక్రమం ద్వారా రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులను తెలియజేస్తూ వ్యవసారంగాన్ని చంద్రబాబునాయుడు లాభసాటిగా మార్చారన్నారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన సాగునీటి సంఘాలను పునరుద్ధరించే పునరుద్ధరించడంతో పాటు రైతులకు సబ్సిడీ ధరపై స్ప్రేయర్లు, స్ప్రింక్లర్లు డ్రోన్లు అందిస్తూ వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తున్నారన్నారు. ఎన్నికల సందర్భంగా వాగ్దానం చేసిన సూపర్ సిక్స్ లోని దాదాపు అన్ని హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ చంద్రబాబు నాయుడు మాట నిలబెట్టుకుంటున్నారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ సమస్య నిర్మూలించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళాలు నిర్వహిస్తున్నారని కోవూరులో ఈరోజు జరిగిన జాబ్ మేళా గురించి ప్రస్తావించారు.



రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసే దిశగా బడ్జెట్లో 42 వేల 340 కోట్ల రూపాయలు కేటాయించి తాను రైతు పక్షపాతినని చంద్రబాబు చాటుకున్నారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి చెముకుల కృష్ణ చైతన్య, టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, కొడవలూరు మండల టిడిపి అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, ఇందుకూరుపేట టిడిపి అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, విడవలూరు టిడిపి అధ్యక్షులు పాల్గొన్నారు.

# దమ్ముంటే.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్!

**- పార్టీ అనుమతులతో ఇద్దరం బరిలోకి దిగుదాం..**

**- అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ఫైర్**



**అనంతపురం, ఆగస్టు 14 ప్రభాతవార్తబ్యూరో** అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్‌పై అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పార్టీని భ్రష్టు పట్టించావని, పార్టీ కార్యకర్తలను ఫోన్లు చేసి బెదిరించాడని, నాపై అసత్య ప్రచారం చేస్తావా అంటూ టిడిపి నేత, అనంతపురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, తెలుగుదేశం పార్టీకి చెందిన అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌పై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. గురువారం అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ విలేకర్లతో మాట్లాడుతూ.. అనంతపురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరిపై వివిధ ఆరోపణలు చేశారు. సొసైటీ ఆస్తులను కాజేశారని, తాళిబొట్లు తెంచారని, అనంతపురం నగరంలో తనకు చెడ్డపేరు వచ్చే విధంగా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాడని తదితర ఆరోపణలు తీవ్ర స్థాయిలో చేశాడు. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి టిడిపి నేత, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి కూడా తనదైన శైలిలో స్పందించారు. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, ఇలాగే వ్యవహరిస్తే, అసత్య ప్రచారాన్ని కొనసాగిస్తే నేను కూడా తగిన రీతిలో స్పందించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలోనే అనంతపురం నగరంలో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ పార్టీని భ్రష్టు పట్టించాడని, అనంతపురం ఎమ్మెల్యే వ్యవహార శైలి వల్ల జిల్లాలో ఇతర నియోజకవర్గాల్లో చెడ్డపేరు వస్తోందని, ఆయన ఆరోపించారు. టిడిపి నాయకుడు రహంతుల్లా మరణానికి కారణం నేనంటావా..ఎందరో తాళి బొట్లు తెంచానంటావా..సొసైటీ స్థలాలను ఆక్రమించావంటావా, ఏం మాట్లాడుతున్నావంటూ ప్రభాకర్‌చౌదరి తీవ్రస్థాయిలో ఎమ్మెల్యేను ప్రశ్నించారు.

## ఇబ్రహీంపట్నం ఎపిహెచ్‌ఎంఇఎల్‌ను సందర్శించిన తెలంగాణ డిప్యూటీ సిఎం

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంతో పోటీ పడే స్థాయికి ఆంధ్ర ప్రదేశ్ హెవీ మిషనరీ ఇంజనీరింగ్ లిమిటెడ్(ఏపీహెచ్ఎంఇఎల్ )ఎదగాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ పట్టణానికి సమీపంలో ఉన్న ఇబ్రహీంపట్నంలోని సింగరేణి అనుబంధ సంస్థ ఏపీహెచ్ఎంఇఎల్‌ను సింగరేణి సిఎండి బలరాం తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులతో తదుపరి మీడియాతో మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా కొత్త పరిశ్రమల విడిభాగాలు తయారీ, పాత విడిభాగాలను మరమ్మతు చేసి సరఫరా చేస్తున్న ఇంజనీరింగ్ సంస్థలకు ఏపీహెచ్ఎంఇఎల్ కన్నా మించి మిషనరీ, మానవ వనరులు లేవని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సంస్థలో పనిచేసే అధికారులు, కార్మికులకు కావాల్సింది ఒక నిబద్ధత, ప్రపంచంతో పోటీ పడగలం అన్న ఆలోచన, ఉన్న వ్యవస్థను సక్రమంగా వాడుకోవడం ఎలా అన్న తపన ఉంటే చాలని, మనం కూడా ప్రపంచంతో పోటీ పడగలమని డిప్యూటీ సీఎం భరోసా కల్పించారు. ఈ సంస్థను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు త్వరలోనే ఒక కన్సల్టెన్సీ ని నియమిస్తాం వారు స్థానిక పరిస్థితులను అధ్యయనం చేసి నివేదిక ఇస్తారని తెలిపారు. ఆ నివేదిక ఆధారంగా ఏ తరహాలో ముందుకు పోవాలో ఆలోచన చేసి నిర్ణయం తీసుకుంటాం అన్నారు. అధికారులు, సిబ్బంది ఎంత బాగా పనిచేస్తే అంత బాగా లాభాలు సాధిస్తాం, స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయి, రాష్ట్రాల ప్రగతికి దోహదపడవచ్చు అని తెలిపారు. సంస్థను, ఉన్న మిషనరీని పరిశుభ్రంగా ఉంచాలి, యంత్రాలకు ఓవరాలింగ్ చేయాలి, రంగులు వేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. పనిచేసే సిబ్బంది తప్పకుండా భద్రతా చర్యలు పాటించాలని ఆదేశించారు. కార్మికుల శ్రమ, ఉన్నత ఆలోచనలతోనే ఈ పరిశ్రమ ముందుకు పోతుందని తెలిపారు.

# రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి 779.74 కోట్లు

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పలు దేవాలయాల అభివృద్ధిపై దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ప్రత్యేక దృష్టి సారించారు. వాటిని అభివృద్ధి చేయ డమే కాకుండా తద్వారా ఒకవైపు భక్తుల సంఖ్యను పెంచడంతో పాటు టూరి జంను అభివృద్ధి చేయడం ద్వారా కూడా ఆదాయాన్ని పెంచేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని పలు దేవాలయాల అభివృద్ధికి మొత్తం రూ.779.54 కోట్లను వ్యయం చేయనున్నారు. వీటిలో సుమారు రూ.200 కోట్లను 9 ప్రముఖ ఆలయాలపై వెచ్చించనుండగా మరో రూ.579.74 కోట్లను రాష్ట్రంలోని 502 చిన్న దేవాయలకు వెచ్చించ నున్నారు. వీటి ద్వారా ఆలయాల అభివృద్ధికి నిధులివ్వ డమే కాక.. దేవాలయాల భూములను కాపాడేందుకు డిజిటలైజేషన్ మొదలు పెట్టారు. ఈ సంస్కరణలు దేవస్థానాల పరి పాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచుతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలోని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉన్న దేవాలయాల అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభు త్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ క్రమంలో.. రాష్ట్రంలోని తొమ్మిది ప్రముఖ దేవాలయాల కోసం ఒక సమగ్ర మాస్టర్ ప్లాన్‌ను రూపొందించింది. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు.సిజిఎఫ్, ఇతర నిధుల నుంచి మొత్తం రూ. 779.74 కోట్లతో ఈ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. తెలంగాణలో 48 ఆలయాల్లో ఎస్డీఎఫ్ పనులకు రూ.64 కోట్లకు పైగా నిధులు కేటాయించ నున్నారు. ఆర్ అండ్ బీ వర్క్ కింద 24 దేవాలయాల్లో రూ.7.86 కోట్లు ఇవ్వనున్నారు. వీటితో పాటు..తెలంగాణలో చిన్న చిన్న ఆలయాలకు రూ.502 కోట్లను సీజీఎఫ్ నిధుల కింద కేటాయించనున్నారు. ఈ మాస్టర్ ప్లాన్‌లో చేర్చిన తొమ్మిది ముఖ్య దేవాలయాలు ఇలా ఉన్నాయి. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం, భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయం, బాసర జ్ఞానసరస్వతి దేవస్థానం, కొండగట్టు ఆంజ నేయస్వామి ఆలయం, కొడంగల్ లక్ష్మీవెంకటేశ్వర స్వామి దేవస్థానం, ఆలంపూర్‌లోని జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయం, కీసరగుట్ట రామ లింగేశ్వరస్వామి ఆలయం, ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం, చెర్వుగట్టు పార్వతిజడల రామలింగేశ్వరస్వామి ఆలయం.ఈ దేవాలయాల అభివృద్ధి కోసం ఇప్పటికే వేములవాడకు రూ. 111.25 కోట్లు, బాసరకు రూ. 50 కోట్లు, భద్రాచలానికి రూ. 34 కోట్లు, కొడంగల్‌కు రూ. 30 కోట్లు వంటి నిధులు కేటాయించారు. ఇది ఆలయాల్లో మౌలిక వసతులను మెరుగు పరచడమే కాకుండా, పర్యాటక రంగానికి కూడా ఊతమిస్తుంది. దేవాదాయ భూముల పరిరక్షణ.. దేవాలయాల అభివృద్ధిపై దృష్టి సారించడంతో పాటు, దేవాదాయ భూముల పరిరక్షణకు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.హైదరాబాద్ లోని బొగ్గులకుంట ఎండోమెంట్ కార్యాలయంలో జరిగిన బోనాల వేడుకల్లో పాల్గొన్న సందర్భంగా మంత్రి సురేఖ, కద్దాల్ గ్రామంలో ఎండోమెంట్ ల్యాండ్స్ డిజిటలైజేషన్ ప్రక్రియను ప్రారంభి

15-08Pg5bz 11_15-08Pg5bz.qxd 8/15/2025 12:04 AM Page 1



# ప్రజాస్వామ్యం గెలిచింది

## టిడిపి అభ్యర్థుల ఘన విజయం..



### మంత్రులు సవిత, రాంప్రసాద్, ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, టిడిపి నేత వాసు

**కడప కార్పొరేషన్ ఆగస్టు 14 ప్రభాతవార్త:** ఉమ్మడి కడప జిల్లాలో జరిగిన పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల్లో ప్రజాస్వామ్యం గెలిచిందని.. టిడిపి అభ్యర్థులు భారీ మెజార్టీ సాధించారని మంత్రులు సవిత, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, టిడిపి నేత శ్రీనివాస్ రెడ్డి లు పేర్కొన్నారు. గురువారం కడప హరిప్రియలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందులలో 40 ఏళ్లుగా స్థానిక ఎన్నికల్లో వైయస్ కుటుంబం దోచుకోవడం దాచుకోవడం ద్వారా భయపెట్టి గెలిచేదని ఆరోపించారు. పులివెందులలో మారెడ్డి లతారెడ్డి ధైర్యంగా ఎన్నికల్లో పోటీ చేశారన్నారు. అదే నమ్మకంతో కూటమి సహకారంతో ఆమె భారీ మెజార్టీతో గెలిచిందని పేర్కొన్నారు. అలాగే ఒంటిమిట్టలో కూడా టిడిపి అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి గెలవడం జరిగిందన్నారు. ఇంటింటికి వెళ్లి ధైర్యంగా ఓట్లు వేయమని ప్రజలకు చెప్పడంతో వారు ధైర్యంగా వచ్చి ప్రజాస్వామ్యబద్ధంగా ఓటును మొదటిసారి వేశారని తెలిపారు. అవినాష్ రెడ్డి ఇంటింటికి వచ్చి ఓటు వేయమని సేవ్ డెమోక్రసీ అడుగుతుంటే ప్రజలు నవ్వుకున్నారని గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి, అవినాష్ రెడ్డి గెలవమని తెలుసుకుని 4 రోజులు నుంచి డ్రామాలాడుతూ ఎన్నికలు రద్దు చేయాలంటున్నారని విమర్శించారు. రెండు స్థానాలు రీపోలింగ్ అన్నారు, మళ్లీ రీపోలింగ్ జరిపారని పేర్కొన్నారు. ఇప్పుడు ఎన్నికలను రద్దు చేయాలని అంటున్నారని తెలిపారు. ప్రజలే వైసిపి ప్రభుత్వాన్ని బైకాట్ చేస్తున్నారనే విషయం జగన్ మోహన్ రెడ్డి తెలుసుకోవాలని చెప్పారు. పులివెందులలో గెలిచిన జగన్మోహన్ రెడ్డి ఏ రోజు కూడా పులివెందులను పట్టించుకున్న పాపానపోలేదని విమర్శించారు. పులివెందులలో క్రూయల్ డెమోక్రసీ నుంచి రియల్ డెమోక్రసీ వచ్చిందని తెలిపారు. వైసిపి అరాచక పాలన, నిధుల దోపిడీతో మా కూటమి పోరాట ఫలితం చంద్రబాబు, మోడీ అభివృద్ధి వల్లే పులివెందుల విజయం అన్నారు. అవినాష్ రెడ్డి, భారతి దగ్గరుండే వివేకానంద రెడ్డిని హత్య చేయించి, పోలీసులను నోరు మూయించిన విషయం బయటకు వచ్చాయని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో ఓడిపోయిన వైయస్ కుటుంబానికి సిగ్గుండాలని పేర్కొన్నారు. మళ్లీ మా ప్రభుత్వం వస్తుంది ఏదో పొడుస్తానని విర్ర వీగుతున్నారని, కలలో కూడా జరగదన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు సుపరిపాలన అందిస్తున్న కారణంగానే పులివెందుల, ఒంటిమిట్టలో ప్రజలు టిడిపికి ఓటు వేశారని చెప్పారు. వైయస్ కుటుంబం దారుణంగా పులివెందులను పట్టిపీడిస్తోందని విమర్శించారు.

వచ్చే ఎన్నికల్లో కూడా ప్రజలు స్వేచ్ఛగా ఓట్లు వేసి వైసిపిని ఓడిస్తారని జోష్యం చెప్పారు. వైసిపి రాష్ట్రంలో కనుమరుగడం ఖాయమని చెప్పారు.

పులివెందుల జడ్పిటిసి గా ఎన్నికైన లతా రెడ్డి మాట్లాడుతూ అందరి సహకారంతో విజయం సాధించానని పేర్కొన్నారు. అనంతరం లతారెడ్డిని అభినందించారు. సమావేశంలో ఎమ్మెల్యే పుత్త చైతన్య రెడ్డి, పుత్తా నరసింహారెడ్డి, హరిప్రసాద్, రిత్విక్ రెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## విజన్ 2047 అమలుపై మంత్రి నారాయణ సమీక్ష

**తిరుమల,ఆగస్ట్ 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల విజన్ 2047 అమలు విధానం, మౌళిక సదుపాయాలు అంశాలపై రాష్ట్రమంత్రి నారాయణ గురువారం సాయంత్రం తిరుమలలో టిటిడి ఛైర్మన్ బిఆర్నాయుడుతో సమీక్షించారు. ఛైర్మన్ క్యాంప్ కార్యాలయంలో టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరితో కలసి ఈ సమీక్ష నిర్వహించారు. తిరుమలలో పచ్చదనం పెంపు, టౌన్ప్లానింగ్ విధానం తదితర వాటిపై చర్చించారు. భక్తులకు దర్శనం విధానం, సౌకర్యాల మెరుగు వంటివాటిపై చర్చించారు.

## వరుస సెలవులతో తిరుమల కొండ కిటకిట

**తిరుమల,ఆగస్ట్ 14 ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం,వరుసగా మూడురోజులు సెలవులు రావడంతో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి భక్తులు తిరుమలకు చేరుకుంటున్నారు. గురువారం ఉదయానికి కొండ కిటకిటలాడుతోంది. వైకుంఠం-2 క్యూ కాంప్లెక్స్ లో 28కంపార్టుమెంట్లు భక్తులు చేరారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, పాలు, టీ శ్రీవారిసేవకులు పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం వరకు 41వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.



నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న మాజీ సీఎం వైఎస్.జగన్మోహన్రెడ్డి

## విశ్వేశ్వరరెడ్డి కుమారుడి వివాహానికి హాజరైన మాజీ సిఎం వైఎస్ జగన్

**అనంతపురం, ఆగస్టు 14 ప్రభాతవార్తబ్యూరో** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ గురువారం అనంతపురంలో పర్యటించారు. ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తనయుడు ప్రణయ్ రెడ్డి వివాహానికి ఆయన హాజరయ్యారు. ముందుగా హెలీప్యాడ్ వద్ద వైఎస్సార్సీపీ శ్రేణులు వైఎస్ జగన్కు ఘన స్వాగతం పలికాయి. అనంతరం రుద్రంపేట సర్కిల్ మీదుగా ఇంద్రప్రస్థ కళ్యాణ వేదిక దాకా వైఎస్ జగన్కు ప్రజలు నీరాజనాలు పలికారు. జై జగన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం కల్యాణ వేదికకు చేరుకున్న జగన్ నూతన వధూవరులు ప్రణయ్ రెడ్డి-సాయి రోహితలకు అభినందనలు తెలిపి వారిని ఆశీర్వదించారు. వివాహ వేడుకకు పలువురు మాజీ మంత్రులు, మాజీ ఎమ్మె ల్యేలు, ప్రముఖులు, జిల్లా వైస్సార్సీపీ, కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ, సిపిఎం నేతలు ఉన్నారు.

# శ్రీశైలంలోని పురూరవ వంశ నిత్యాన్నదాన చారిటబుల్ ట్రస్ట్లో అక్రమాలు

### విచారణ జరిపించాలని సిఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేసిన ట్రస్టు అధ్యక్ష, కార్యదర్శులు



**హైదరాబాద్,ఆగస్టు 14 ప్రభాతవార్త:** శ్రీశైలంలోని పురూరవ వంశ (ముదిరాజ్ కోలి) న్యితాన్నదాన చారిటబుల్ ట్రస్టులో జరిగే అక్రమాలపై విచారణ జరిపించాలని ట్రస్టు అధ్యక్ష,కార్యదర్శులు కాశిబోయిన పూర్ణచంద్రరావు,మాచినేని ప్రకాశ్ ముదిరాజ్లు ఏపి సిఎం చంద్రబాబునాయుడుకుకి విజ్ఞప్తి చేశారు.గురువారం వారు ఈ మేరకు సిఎంను కలిసి వినతి పత్రం సమర్పించారు.శ్రీశైలంలో 8 కులాలకు సత్రాల కోసం ముదిరాజ్ల విజ్ఞప్తి మేరకు 65 సెంట్లు కేటాయించినట్లు తెలిపారు.1992లో కాశిబోయిన జానకి రామయ్య ముదిరాజ్ చారిటబుల్ ట్రస్టు కమిటీ అధ్యక్షుడిని ఉన్న ఆయన 2013 చనిపోయారని తెలిపారు.ఆయన మరణాంతరం అతని కుమారుడు పూర్ణచంద్రరావును అద్యక్షునిగా,ఉపాధ్యక్షునిగా వెంకటాచలం, ప్రకాశ్ను ఎన్నుకున్నట్లుగా తెలిపారు.ఈ నేపథ్యంలో పులివెందుల నివాసి బెస్తసామాజికి కులానికి చెందిన గువ్వల గంగాధరం 2008లో సదరు సత్రానికి వచ్చి తప్పడు కులదృవీకరణ పత్రం సమర్పించి అన్నదాన సత్రానికి రూ.1.60 వేలు ఇచ్చి అన్ని సౌకర్యాలు పొందాడని తెలిపారు. ఇదే విధంగా అదే బెస్తకులానికి చెందిన మరో వ్యక్తి కొద్దిమంది రాజకీయ పలుకుబడిని ఉపయోగించి వారి సహకారంతో సదరు సత్రంలో ముదిరాజ్ భక్తులకు రూమ్లు ఇవ్వకుండా,అన్నదానం చేయకుండా ట్రస్టుకు చెందిన రూమ్లను అద్దెకు ఇస్తూ రూ.500 నుంచి 2 వేల వరకు అద్దెకు ఇస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు.అంతే కాకుండా ముదిరాజ్ భక్తులపై బైండోవర్ కసులు పెట్టి దైవదర్శనానికి వచ్చి ట్రస్టులో ఉండే ముదిరాజ్ భక్తులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు.అంతే కాకుండా సత్రానికి చెందిన డాక్యుమెంట్లను ఫోర్జరి చేశారని ఇదే అంశంపై పోలీస్టేషన్లో ఫిర్యాదు చేయగా డిఎస్పి విచారణ నిర్వహించి వారిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేసినట్లు తెలిపారు.ఇదే అంశంపై విద్యాశాఖ మంత్రి లోకేష్తో పాటు దేవదాయశాఖ మంత్రికి,ఇతర ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఈ అశంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి కబ్జాదారుల నుంచి సత్రానికి విముక్తి కలిగించి ముదిరాజ్భక్తులకు న్యాయం చేయాల్సిందిగా సిఎం చంద్రబాబునాయుడికి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.సిఎంను కలిసివారిలో ట్రస్టు సభ్యులు శ్రీనివాసులు మదిరాజ్,మేకల లక్ష్మయ్య,ఎల్లబోయిన మల్లయ్య తదితరులు ఉన్నారు.

## రైల్వేలో ఘనంగా తిరంగా ర్యాలీ



బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న డిఆర్ఎం సిఎస్ గుప్తా

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 14,ప్రభాత వార్త** దేశసమగ్రత కు,సౌభ్రాతృత్వానికి త్రివర్ణపతాకం స్ఫూర్తిదాయకమని డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా అన్నారు. భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరంగా బైక్ ర్యాలీని డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, అదనపు డిఆర్ఎం సుధాకర్, సిఎంఎస్ డాక్టర్ జివి గోపాల్ రెడ్డిలు జెండా ఊపి ప్రారంభించారు. తిరంగ బైక్ ర్యాలీ స్థానిక డిఆర్ఎం కార్యాలయం నుంచి పట్టణపుర వీధుల మీదుగా రైల్వే స్టేషన్ భవనం వరకు తిరంగ బైక్ ర్యాలీని ఆనందోత్సహాలతో సాగింది. గాంధీచౌక్ వద్ద జాతిపిత మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్బంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ త్రివర్ణ పతాకం విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో డిఎస్సి ఆకాష్ కుమార్, జైశ్వాల్, డిపిఓ కోఆర్డినేషన్ హెచ్ఎల్ఎన్ ప్రసాద్, మనోజ్, శ్రీనివాస్, మంగాచార్యులతో పాటు పలువురు ఉన్నతాధికారులు, పట్టణ సిఐలు మనోహర్, మస్తాన్వలి, ఆర్పిఎఫ్సిఐ వసంతరావు ఎస్ఐలు అనిల్ కుమార్,ఎం వీరేష్,సెక్యూరిటీ,పర్సనల్ తదితర విభాగాలకు చెందిన రైల్వే అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## సోలార్ విద్యుత్ షాక్కు యువకుడు మృతి



సోలార్ విద్యుత్ షాక్కు గురై మృతి చెందిన శ్రీరామ్ షణ్ముగం(ఫైల్ఫోటో)

**సత్యవేడు, ఆగస్టు 14 ప్రభాతవార్త:** మండలంలోని మదనంబేడు గ్రామంలో సోలార్ విద్యుత్ షాక్కు గురై యువకుడు శ్రీరామ్ షణ్ముగం(32) మృతి చెందాడు. ఈ ప్రమాద సంఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలు ఇలా....తిరుపతి జిల్లా సత్యవేడు మండలం మదనంబేడులో నివసిస్తున్న నాధముని కుమారుడు శ్రీరామ్ షణ్ముగం సాగులో ఉన్న పంటకు నీరు పారేందుకు పొలాల వద్దకు బుధవారం సాయంత్రం వెళ్లారు. ఈ నేపథ్యంలో నీటి పంపింగ్ కోసం సోలార్ని ఆన్ చేయడానికి దగ్గరకు వెళ్ళగానే అనుకోకుండా సోలార్ పెన్సింగ్పై పడ్డాడు. దీంతో సోలార్ పెన్సింగ్లో చిక్కుకుని సోలార్ విద్యుత్ షాక్కు గురై యువకుడు షణ్ముగం మృతి చెందాడు. ఈ ప్రమాద సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో షణ్ముగం మృత్యువాత పడ్డాడు. కాగా 3,4 గంటలు గడిచినా పొలాల వద్దకు వెళ్లిన షణ్ముగం ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలాల వద్దకు వెళ్లారు. సోలార్ పెన్సింగ్పై పడి ఉన్న షణ్ముగంను గుర్తించారు. మృతి చెందిన షణ్ముగంకు ఒక కుమారుడు ఉన్నట్టు బంధువులు తెలిపారు.

## దసరాకు 10 రోజుల ముందుగా తాత్కాలిక ఏర్పాట్లు చేయాలి

### దేవదాయ శాఖ కమిషనర్ కె రామచంద్ర మోహన్



కృష్ణానదికి పూజలు నిర్వహిస్తున్న ఇఒ

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 14, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహించబోయే దసరా ఉత్సవాలకు పదిరోజుల ముందుగానే ఇపుడు నిర్మాణంలో వున్న భవనాల్లో తాత్కాలిక వసతులను సిద్ధం చేయాలని రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ కె రామచంద్ర మోహన్ ఆదేశించారు. గురువారం ఇఓ వికె శీనా నాయక్తో కలిసి ఆయన నిర్మాణంలో వున్న లడ్డూపోటు, అన్నదాన భవనం, ఎలివేటెడ్ క్యూకాంప్లెక్స్, నూతన బిటిరోడ్డు, మరమ్మత్తులు నిర్వహిస్తున్న ఘాట్రోడ్డు లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లు పకడ్బంధీగా ముందుగానే పూర్తి చేయాలన్నారు. శివాలయం మెట్ల నుండి కనకదుర్గానగర్ ప్రవేశ ద్వారం వరకు నూతన బిటి రోడ్డు నిర్మాణం, ప్రస్తుతం వున్న ఘాట్రోడ్డు మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఈఓ వివరిస్తూ దసరా ఏర్పాట్లను ఒక పథకం ప్రకారం భక్తుల కావాల్సిన ఏర్పాట్లన్నింటిని సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రతిరోజు సుమారుగా 1లక్ష మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని, మూల నక్షత్రం రోజున 1.5 లక్షల మంది వస్తారని అంచనాతో ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. క్యూలైన్లు, లడ్డూ ప్రసాదం, అన్నప్రసాదం, తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్యం ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహిసు_న్నామన్నారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, ఇంజనీర్లుపాల్గొన్నారు.

## 18న ఆన్లైన్లో నవంబర్ నెల ఆర్జిత సేవా టిక్కెట్లు

### -21న వర్చువల్ సేవా టిక్కెట్లు

### -23న అంగప్రదక్షణ టోకెన్లు

**తిరుమల,ఆగస్ట్ 14ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి సేవాటిక్కెట్లు తిరుమల తిరుపతి దేవస్థానం విడుదల చేస్తోంది. రానున్న నవంబర్నెలకు సంబంధించి ఈ సేవా టిక్కెట్లు ఆన్లైన్ డిప్ విధానంలో,కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన ఆన్లైన్విధానంలో భక్తులు నేరుగా బుక్చేసుకునే సదుపాయం కల్పిస్తున్నారు. 18వతేదీ ఉదయం 10గంటలకు ఆన్లైన్లో ఆర్జితసేవా టిక్కెట్లు విడుదల చేస్తే 20వతేదీ ఉదయం 10గంటల నుండి నమోదు చేసుకోవచ్చు. ఈ టిక్కెట్లు పొందిన భక్తులు 22వతేదీ మధ్యాహ్నం 12గంటలలోపు సొమ్ముచెల్లించి టిక్కెట్లు మంజూరవుతాయి. వర్చువల్ సేవా టిక్కెట్లను 21వ తేదీమధ్యాహ్నం 3గంటలకు విడుదలవుతాయి. 23వతేదీ అంగప్రదక్షణ టోకెన్లు ఉదయం 10గంటలకు , శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు కోటా రోజుకు 500 లెక్కన ఉదయం 23న 11గంటలకు విడుదల చేస్తారు. వృద్దులు దివ్యాంగులు దర్శన కోటా ఆగస్ట్ 23న మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేస్తారు. 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్ల కోటా 24న ఉదయం 10గంటలకు ఆన్లైన్లో విడుదల చేస్తారు. 25వతేదీ ఎస్ఇడి ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్ల కోటా ఆన్లైన్లో విడుదలవుతుంది.

## తమిళనాడు భక్తుల కారులో చోరీ

**తిరుమల,ఆగస్ట్ 14 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి దర్శనానికి తిరుమలకు వచ్చిన తమిళనాడు భక్తులు పార్కుచేసిన కారులో చోరీజరిగింది. భక్తులు కారును నారాయణగిరి కారుపార్కింగ్లో నిలిపివేసి బుధవారం రాత్రి ఎస్ఇడి దర్శనానికి వెళ్ళారు. భక్తులు తిరిగి వచ్చేలోపు కారు అద్దాలు పగలగొట్టిన దుండగులు అందులోని 40గ్రాముల బంగారాన్ని చోరీ చేసుకెళ్ళారు.

# తిరుమల సమాచారం

## బ్రహ్మోత్సవాలకు ముందే అలిపిరిలో అదనంగా మరో 12 స్కానర్లు

### - వివిధ భాషల్లో సైన్, సూచిక బోర్డులు



**తిరుమల,ఆగస్ట్ 14ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు ముందే అలిపిరి తనిఖీ కేంద్రంలో అదనంగా మరో 12 స్కానర్లు ఏర్పాటు చేయాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు అన్ని భాషల్లో అర్థమయ్యేలా ఏ దారి ఎటు వెళుతుంది, ఆలయానికి ఎలా చేరుకోవాలి, వాహనాల పార్కింగ్ ప్రాంతాలను సూచించే సైన్ బోర్డులు, సూచిక బోర్డులు ఏర్పాటుచేయాలన్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, భద్రత, అలిపిరిలో వాహనాలు సాఫీగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై గురువారం సాయంత్రం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి(వర్చువల్గా), సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, విఎస్ఒలు ఎస్టీవిరామ్కుమార్, సదాలక్ష్మితో కలసి సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ శ్యామలరావు మాట్లాడుతూ తిరుమలలో సెప్టెంబర్ 24నుండి అక్టోబర్ 2వతేదీ వరకు సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయని, విచ్చేసే భక్తులకు భద్రత, సౌకర్యాల కల్పన పటిష్టంగా ఉండాలన్నారు. టిటిడి విజిలెన్స్,పోలీసుశాఖలు సమన్వయంగా పనిచేయాలన్నారు. గత బ్రహ్మోత్సవాల అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సారి బ్రహ్మోత్సవాల్లో టిటిడి విజిలెన్స్ ,పోలీస్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వాహనసేవలు వీక్షణ, గ్యాలరీల్లో సౌకర్యాలు, భద్రత, ట్రాఫిక్కు అసౌకర్యం లేకుండా పార్కింగ్ స్థలాలు ఎంపికచేయాలన్నారు. అన్నీ ముందస్తుగా పరిశీలించాలని అధికారులకు నిర్ధేశం చేశారు.

## 20వతేదీ నుండి పుష్కరిణి హారతి పునరుద్ధరణ

**తిరుమల,ఆగస్ట్ 14ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో దేవదేవుని ఆలయానికి ఉత్తరం వైపు ఉన్న పవిత్రపుష్కరిణి బ్రహ్మోత్సవాలకు ముందు జోరుగా సాగుతున్నాయి. పుష్కరిణిని నెలరోజులు మూసివేసి మరమ్మతులు, శుద్ధి పనులు చేపడుతున్నారు. సాధారణంగా ప్రతి ఏడాది ఏడుకొండల స్వామి బ్రహ్మోత్సవాలకు ముందు నెలరోజులు పాటు పుష్కరిణి మూసివేసి నీటిని పూర్తిగా తొలగిస్తారు. పుష్కరిణిలోపల ఉన్న పైపులైన్ల మరమ్మతులు, పుష్కరిణి సివిల్ పనులు చేపడతారు. ఈ ఏడాది సెప్టెంబర్ 23నుండి వెంకన్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు మొదలుకానున్నాయి. అంతకంటే ముందే పుష్కరిణి మరమ్మతులు, శుద్ధి చేసే పనులు చేపట్టేలా టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఇంజనీరింగ్, వాటర్వర్క్స్ విభాగం అధికారులకు ఆదేశాలిచ్చారు. గతనెల 19వతేదీ నుండి ఈనెల 20వతేదీ వరకునెలరోజుల పాటుపూర్తిగా స్వామివారి పుష్కరిణి మూసివేశారు.

నెలరోజులు పుష్కరిణి హారతి ఉండదు. భక్తులను కూడా అనుమతించరు. భక్తులకు స్నానాలకోసం వరాహస్వామి ఆలయం సమీపంలోనే స్నానఘట్టాలు,

నీటికొళాయిలు ఏర్పాటు చేయడంతో సాఫీగా భక్తులు స్నానాలా చరిస్తున్నారు. 20వతేదీ నుండి పుష్కరిణి హారతి పునరుద్ధరణ జరగనుంది.

## వెంకన్న దర్శనంతో మనసు సంతోషం

### - శ్రీవారి సేవలో ప్రముఖులు



**తిరుమల,ఆగస్ట్ 14ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడంతో మనసు ఎంతో సంతోషంగా ఉంటుందని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్రెడ్డి తెలిపారు. శ్రీవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. గురువారం ఉదయం జస్టిస్ సుదర్శన్రెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి విఐపి బ్రేక్లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. టిటిడి ఛైర్మన్ బిఆర్నాయుడు స్వామివారి తీర్థప్రసాదాలు బహుకరించారు. ఆలయంలోపల భక్తిభావం ఉండేలా టిటిడి చక్కటి ఏర్పాట్లు చేయడం సంతోషం వ్యక్తం చేశారు.

## గోవిందుని సన్నిధిలో రేపు గోకులాష్టమి ఆస్థానం

### - ఎల్లుండి ఉట్లోత్సవం



**తిరుమల,ఆగస్ట్ 14ప్రభాత వార్తప్రతినిధి:** ద్వాపరయుగంలో శ్రీకృష్ణభగవానుడుగా ఆనాడు తన జన్మదినాన్ని గోపికలు,ద్వారకవాసుల మధ్య వేడుకగా జరుపుకున్నట్లు, కలియుగ వైకుంఠం తిరుమలలో శ్రీవేంకటేశ్వర స్వామి చెంత గోకులాష్టమి ఆస్థానం అత్యంత కన్నులపండువగా జరగనుంది. 16వతేదీ శనివారం (రేపు)శ్రీకృష్ణజన్మాష్టమి సందర్భంగా ఆలయంలో గోకులాష్టమి ఆస్థానం నిర్వహించనున్నారు. గోగర్భమ్డ్యామ్ సమీపంలోని ఉద్యానవనంలో కాళీయమర్ధనుడికివిశేష అభిషేకాలు జరిపిస్తారు. అదేరోజు రాత్రి వెంకన్న ఆలయంలోని బంగారువాకిలిలో ముఖమండపంలో రాత్రి 8గంటల నుండి 10గంటల వరకు గోకులాష్టమి ఆస్థానం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆరోజు బంగారుసర్వభూపాల వాహనంపై శ్రీకృష్ణస్వామిని వేంచేపుచేసి నివేదనలు సమర్పిస్తారు. ఉగ్రశ్రీనివాసమూర్తికి,శ్రీదేవిభూదేవి అమ్మవార్లకు శ్రీకృష్ణస్వామికి ఏకాంత తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం ద్వాదశారాధనం చేస్తారు. - ఎల్లుండి ఉట్లోత్సవం: గోకులాష్టమి మరుసటిరోజు ఉట్లోత్సవం అత్యంత వేడుకగా జరిపిస్తారు. ఆలయ నాలుగుమాఢవీధుల్లో ఉట్లను ఏర్పాటుచేస్తారు. స్థానికులతోబాటు ఆలయ అర్చకులు, శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి, శ్రీకృష్ణస్వామి వేర్వేరు తిరుచ్చిలపై తిరుమాఢవీధుల్లో విహరిస్తారు. యువకులు ఎంతో ఉత్సాహంతో 17వతేదీ ఆదివారం మధ్యాహ్నం నుండి ఆలయ మాఢవీధుల్లో ఏర్పాటుచేసిన ఉట్లను కొడుతూ స్వామికి ఆనందం కలిగిస్తారు.


pnb Housing Finance Limited

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష్ భవన్, 22 K.G. మార్గ్, న్యూఢిల్లీ-110001, ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్సైట్: www.pnbhousing.com

బ్రాంచ్ చిరునామా: 2వ అంతస్తు, RK ప్లాజా, ఇ.నం.39-3-2, మజీద్ వీధి, ఆంజనేయులు జ్యూయలర్స్ ప్రక్కన, లబ్బీపేట్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఇది ఇలా ఉండగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం 2002 యొక్క ఎన్ఫోర్స్మెంట్ యొక్క నిబంధన 8(1) యొక్క అనుగుణంగా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి అయిన క్రింది సంతకందారుడు ప్రతీ ఖాతాకు ఎదురుగా పేర్కొన్న తేదీ(లు)న సంబంధిత రుణగ్రహీత/లు ప్రతీ ఖాతా ఎదురుగా పేర్కొన్న రుణ బాకీ సొమ్మును సదరు నోటీస్/లు అందిన తేదీ నోటీస్(లు) నుండి 60 రోజులలో తిరిగి చెల్లించవలసినదిగా పిలుపునిస్తూ డిమాండ్ నోటీసు(లు) జారీ చేసారు. రుణగ్రహీత/లు రుణ బాకీ సొమ్ము తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారుడు ప్రతీ ఖాతాకు ఎదురుగా పేర్కొనబడిన తేదీ(లు) ప్రకారం సదరు నిబంధనల యొక్క నిబంధన 8తో చదువబడే సదరు చట్టం యొక్క 13(4) సెక్షన్ల క్రింద అతనికి/ఆమెకు సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ నోటీసులో వివరించబడిన ఆస్తి(లు) స్వాధీనం చేసుకున్నారని ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. రుణగ్రహీత(లు) ప్రత్యేకంగాను మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తి(లు)తో ఎటువంటి లావాదేవీలు నిర్వర్తించరాదు. ఎటువంటి లావాదేవీలు నిర్వర్తించినా రుణం ఒప్పందం ప్రకారం మొత్తం సొమ్ముకు దాని వడ్డీతోసహా PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉండునని తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులు తిరిగి పొందడానికి లభ్యమయ్యే సమయానికి సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) యొక్క ఏర్పాట్లను రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది.

| రుణ అకౌంట్ నం. | రుణగ్రహీత పేరు/సహ రుణగ్రహీత/హామీదారు | డిమాండ్ నోటీసు తేది | బకాయి మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది | తనఖా ఆస్తి యొక్క వివరణ |
| --- | --- | --- | --- | --- | --- |
| HOU/VJWD/0416/282444 B.O.: విజయవాడ | శ్రీ V S నారాయణ మూర్తి తిరుపతి S/o చినవెంకటరావు తిరుపతి, ఇ.నం. 21-10/2-49, KL రావు కాలనీ, బుడమేరు మధ్యకట్ట, సత్యనారాయణపురం,కృష్ణా, ఆంధ్రప్రదేశ్-520011. వద్ద కూడా అందుబాటులో: ఇ.నం.40-7-28, మొదటి అంతస్తు, అమ్మచెట్టు సెంటర్ దగ్గర, మొగల్రాజపురం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010, శ్రీమతి తిరుపతి చైతన్య S/o V S నారాయణ మూర్తి తిరుపతి, ఇ.నం. 21-10/2-49, KL రావు కాలనీ, బుడమేరు మధ్యకట్ట, సత్యనారాయణపురం, కృష్ణా, ఆంధ్రప్రదేశ్- 520011. వద్ద కూడా అందుబాటులో: KL యూనివర్సిటీ, వడ్డేశ్వరం పోస్ట్ ఆఫీస్, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522502. అందరూ అందుబాటులో వద్ద: ఫ్లాట్ నం.1, ఇ.నం.42-2/1-207/E, సలాం రెసిడెన్సీ, రామకృష్ణాపురం, దేవీ నగర్, 6వ సందు, ముత్యాలంపాడు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520008. | 12.05.2025 | రూ. 16,82,360.41 (రూపాయలు పదహారు లక్షల ఎనభై రెండు వేల మూడు వందల అరవై మరియు పైసలు నలభై ఒక్కటి మాత్రమే) 12.05.2025 నాటికి | 11.08.2025 (సింబాలిక్) | కృష్ణా జిల్లా, రిజిస్ట్రార్ విజయవాడ, విజయవాడ జిల్లా, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, దేవీ నగర్, ముత్యాలంపాడు గ్రామం, R.S. నం.32/1, ఇ.నం. 42-2/1-212, దగ్గరలో ఉన్న అక్కడి అన్ని ఈజ్మెంట్ హక్కులతోసహా, 700 చ.అ. యొక్క ప్లింత్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్లోని ఫ్లాట్ నం.1 కలిగిన అందులోని ఒక ఫ్లాట్తోసహా స్థలం యొక్క 295 చ.గ. (246-65 చ.మీ.) యొక్క మొత్తం విస్తీర్ణంలో అవిభాజ్య వాటా యొక్క 29 చ.గ. (24-247 చ.మీ.) యొక్క విస్తీర్ణం సరిహద్దులచే, స్థలం సరిహద్దులచే: తూర్పు: 33 అడుగుల వెడల్పు రోడ్, దక్షిణం: రేపుమసుగుల వెంకటేశ్వరరావు యొక్క ఆస్తి, పడమర: P. రాము మరియు ఇతరుల ఆస్తి, ఉత్తరం: N. ప్రమీల యొక్క ఆస్తి ఫ్లాట్ సరిహద్దులు: గ్రౌండ్ ఫ్లోర్లోని ఫ్లాట్ నం.1, సరిహద్దులు ఈ విధంగా: తూర్పు: మునిసిపల్ రోడ్, దక్షిణం: రేపుమసుగుల వెంకటేశ్వరరావు యొక్క ఆస్తి, పడమర: సెంటర్ మెట్ల వరుస మరియు జాయింట్ దారి, ఉత్తరం: కామన్ పార్కింగ్. |

ప్రదేశం:- విజయవాడ, తేదీ:- 14.08.2025 సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



# వరల్డ్ గేమ్స్‌లో.. స్కేటింగ్‌లో ఆర్యకు పతకం మిస్

**న్యూఢిల్లీ:** వరల్డ్ గేమ్స్ 2025లో ఇన్‌లైన్ స్కేటింగ్‌లో ఆర్యన్‌పాల్ 4వ స్థానంలో నిలిచి చారిత్రాత్మక పతకాన్ని కోల్పోయాడు. అంతకు ముందు పూల్ హేబాల్ మిక్స్‌డ్ ఈవెంట్ కాంస్య పతక మ్యాచ్‌లో క్యూయిస్ట్ శివమ్ అరోరా వైఫల్యం చెందిన తర్వాత భారత్ వరుసగా ఓటమి చెంది నాల్గవ స్థానంలో నిలవడం ఇది రెండవసారి. చైనాలోని చాంగ్డులో గురువారం జరిగిన ఇన్‌లైన్ స్కేటింగ్ ప్రోగ్రామ్‌లో ఆర్యన్‌పాల్ సింగ్ ఘుమాన్ ఓటమిపాలై స్వల్ప దూరంలో పతకాన్ని సాధించడంలో విఫమయ్యాడు. పురుషుల 200 మీటర్ల డ్యూయల్ టైమ్ ట్రయల్స్ ఈవెంట్‌లో ఆడుతున్న ఆర్యన్‌పాల్, క్వాలిఫైయింగ్ రౌండ్‌లో 17.818 సెకన్ల సమయంతో 8వ స్థానంలో నిలిచి ఫైనల్‌కు చేరుకున్నాడు. అతను ఫైనల్స్‌లో తన సమయాన్ని గణనీయంగా 17.664 సెకన్లకు పెంచుకున్నాడు, కానీ కొలంబియాకు చెందిన జాన్ ఎడ్వర్ టాస్కాన్ హోల్గుయిన్ చేతిలో 0.083 సెకన్ల తేడాతో పతకాన్ని కోల్పోయాడు. ఆర్యన్‌పాల్ ఇంకా ట్రాక్‌లో మరో రెండు ఈవెంట్‌లు ఉన్నాయి, పురుషుల స్ప్రింట్ 500 మీటర్లు + డి మరియు పురుషుల స్ప్రింట్ 1000 మీటర్ల ఈవెంట్లలో ఆర్యన్ పతకం సాధించడానికి మరో అవకాశం పొందుతాడు. కాగా రాకెట్‌బాల్‌లో జరిగిన మహిళల, పురుషుల వ్యక్తిగత ఈవెంట్లలో భారతదేశానికి చెందిన శిపా దేవి మరియు జ్యోతికళ్యాణ్ కోసెట్టి మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించారు.

## మహిళల టి20లో 0 రన్‌కే

# 10 మంది ఔట్

### నాలుగు పరుగులకే ఆలౌట్

### 2 బంతుల్లోనే మ్యాచ్ గెలుపు






**న్యూఢిల్లీ:** క్రికెట్‌లో రికార్డులు బద్దలు కొట్టడం, తక్కువ స్కోరుకే ఆలౌట్ అవ్వడం సాధారణమే. అసలు టీ20 క్రికెట్ అంటేనే ఉత్కంఠ భరితమైన మ్యాచ్‌లు, భారీ స్కోర్లు, సిక్సర్ల వర్షం. కానీ, కొన్నిసార్లు క్రికెట్ అనూహ్యమైన పరిస్థితులను సృష్టిస్తుంది. అలాంటి ఒక అద్భుతమైన సంఘటన క్రికెట్ చరిత్రలో తాజాగా జరిగింది. రాజస్థాన్‌లో జరిగిన ఒక మహిళల టీ20 మ్యాచ్‌లో ఇంతవరకు ఎవరూ చూడని ఒక అసాధారణమైన సంఘటన జరిగింది. ఒక జట్టులోని 10 మంది బ్యాట్స్‌మెన్‌లు డకౌట్ కావడం, ఆ జట్టు మొత్తం 4 పరుగులకే ఆలౌట్ అవడం, ప్రత్యర్థి జట్టు కేవలం రెండు బంతుల్లోనే మ్యాచ్ గెలుచుకోవడం జరిగింది. ఇది క్రికెట్ చరిత్రలోనే ఒక వింతైన రికార్డు. ఈ మ్యాచ్ క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యంలో ముంచెత్తింది. రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ సీనియర్ మహిళల టీ20 టోర్నమెంట్ నిర్వహించింది. జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో సికర్, సిరోహి జిల్లాల మధ్య ఈ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన సిరోహి జట్టు బ్యాటింగ్ పేకమేడలా కూలిపోయింది. ఒకరి తర్వాత ఒకరు పెవిలియన్ బాట పట్టారు. 9వ స్థానంలో వచ్చిన బ్యాట్స్‌మెన్ మాత్రమే 2 పరుగులు చేశాడు. మిగిలిన 10 మంది బ్యాట్స్‌మెన్‌లు ఒక్క పరుగు కూడా చేయకుండా డకౌట్ అయ్యారు. ఎక్స్‌ట్రాల ద్వారా మరో 2 పరుగులు రావడంతో, సిరోహి జట్టు మొత్తం స్కోరు కేవలం 4 పరుగులకు ఆలౌట్ అయింది. సిరోహి జట్టు ఇచ్చిన 5 పరుగుల లక్ష్యం సికర్ జట్టుకు చాలా సులువుగా మారింది. సికర్ జట్టు ఓపెనర్లు కేవలం 2 బంతుల్లోనే లక్ష్యాన్ని ఛేదించారు. ఇలా కేవలం 2 బంతుల్లో మ్యాచ్ గెలిచి, 10 వికెట్ల తేడాతో సికర్ జట్టు ఘన విజయం సాధించింది. ఈ రికార్డు పురుషుల క్రికెట్‌లో ఇప్పటివరకు జరగలేదు. ఈ మ్యాచ్ టీ20 క్రికెట్ చరిత్రలో ఒక విచిత్రమైన, మరచిపోలేని సంఘటనగా నిలిచిపోయింది.

## పురుషుల హండ్రెడ్ లీగ్‌లో

# సూపర్ ఛార్జర్స్ థ్రిల్లింగ్ విక్టరీ

### చివరి బంతికి సిక్సర్‌తో గెలుపు



**న్యూఢిల్లీ:** పురుషుల హండ్రెడ్ లీగ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీకి చెందిన నార్తన్ సూపర్ ఛార్జర్స్ సంచలన విజయం సాధించింది. నరాలు తెగే ఉత్కంఠ నడుమ సధరన్ బ్రేవ్‌తో జరిగిన మ్యాచ్‌లో చివరి బంతికి గెలుపొందింది. గెలుపునకు 5 పరుగులు కావాల్సిన తరుణంలో గ్రహం క్లార్క్ నమ్మశక్యం కాని రీతిలో ఆఖరి బంతిలో సిక్సర్ బాది సూపర్ ఛార్జర్స్‌ను గెలిపించాడు.

తైమాల్ మిల్స్ వేసిన స్లో డెలివరీని క్లార్క్ అద్భుతంగా అందిపుచ్చుకున్నాడు. ఈ సిక్సర్‌తో సధరన్ బ్రేవ్ వరుసగా విజయాలకు బ్రేక్ పడింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన సధరన్ బ్రేవ్ లారీ ఇవాన్స్ (53), జేమ్స్ కోల్స్ (49 నాటౌట్) రాణించడంతో నిర్ణీత 100 బంతుల్లో 5 వికెట్లు నష్టానికి 139 పరుగులు చేసింది.

సూపర్ ఛార్జర్స్ బౌలర్లలో జేకబ్ డఫీ 3, మిచెల్ సాంట్నర్ 2 వికెట్లు తీశారు. అనంతరం ఓ మోస్తరు లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన సూపర్ ఛార్జర్ ఆది నుండి క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోతూ గెలుపు కష్టమన్నట్లుగా సాగింది. అయితే గ్రహం క్లార్క్ మ్యాచ్ స్వరూపానేనన మార్చేశాడు. కీలక తరుణంలో 24 బంతుల్లో 3 ఫోర్లు, సిక్సర్ సాయంతో అజేయమైన 38 పరుగులు చేసి తన జట్టును విజయ తీరాలకు చేర్చాడు. అతడికి మిచెల్ సాంట్నర్ (24) సహకరించాడు.

అంతకు ముందు జాక్ క్రాలే (29), హ్యారీ బ్రూక్ (24) ఓ మోస్తరు స్కోర్లు చేసి సూపర్ ఛార్జర్స్‌ను మ్యాచ్‌లో ఉంచారు. బ్రేవ్ బౌలర్లలో ఓవర్టన్ 3, జోఫ్రా ఆర్చర్, తైమాల్ మిల్స్ తలో 2 వికెట్లు తీశారు.

## సిన్సినాటి ఓపెన్‌లో క్వార్టర్స్‌లోకి

# సబలెంకా, స్వియాటెక్

**న్యూఢిల్లీ:** సిన్సినాటి ఓపెన్ క్వార్టర్ ఫైనల్‌కు ప్రపంచ నంబర్ 1 అరినా సబలెంకా, నంబర్ 3 సీడ్ ఇగా స్వియాటెక్ దూసుకెళ్లారు. గురువారం జరిగిన టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ సబలెంకా స్పెయిన్‌కు చెందిన జెస్సికా బౌజాస్ మనెరోను 6-1, 7-5 తేడాతో ఓడించింది. ఈ సీజన్‌లో ఇది ఆమెకు 50వ విజయం. 1 గంటా 35 నిమిషాల్లో సొరానా సిర్‌స్టియాపై 6-4, 6-3 తేడాతో ఓటమి పాలైన స్వియాటెక్ వరుసగా మూడో సిన్సినాటి ఓపెన్ క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. స్వియాటెక్ మ్యాచ్‌ను మెరుపు వేగంతో ప్రారంభించి, తక్షణ బ్రేక్‌కి దారితీసే క్రమంలో ముగ్గురు క్లీన్ విన్నర్లను ఓడించింది మొదటి సెట్ అంతా ఆమె ఆధిక్యాన్ని కొనసాగించింది. సిర్‌స్టియా చేసిన రెండు డబుల్ ఫాల్ట్‌లు పోల్‌కు రెండవ సెట్‌లో కూడా ఆధిక్యాన్ని అందించాయి. తరువాతి గేమ్‌లో స్వియాటెక్ తన సొంత రెండు ఫాల్ట్‌లతో ముందుకెళ్లింది. స్వియాటెక్ రెండవసారి సర్వ్‌ను వదులుకునే ముందు 4-1 ఆధిక్యాన్ని సాధించింది. ప్రస్తుత క్యాలెండర్‌లో స్వియాటెక్ ఇంకా ఫైనల్‌కు చేరుకోకుండా ఆడిన మూడు జూగితి 1000 ఈవెంట్‌లలో సిన్సినాటి ఒకటి. గత రెండు సంవత్సరాలలో ఆమె ఇక్కడ సెమీఫైనలిస్ట్‌గా నిలిచింది, 2023లో ఆ దశలో కోకో గౌఫ్ చేతిలో, గత సంవత్సరం సబలెంకా చేతిలో ఓడిపోయింది. ఆమె తదుపరి 12వ సీడ్ ఎకటెరినా అలెగ్జాండ్రోవాను 3-6, 7-6 (75), 6-1తో ఓడించిన అన్నా కాలిన్స్కయాను ఎదుర్కొంది.

## సెయింట్ లూయిస్ రాపిడ్ బ్లిట్జ్‌లో..

# గుకేష్ వరుస విజయాలు

**న్యూఢిల్లీ:** సెయింట్ లూయిస్ రాపిడ్ బ్లిట్జ్ టోర్నమెంట్‌లో భారత్ గ్రాండ్ మాస్టర్ గుకేష్ కరువానాను ఓడించాడు. చివరి రెండు రాపిడ్ గేమ్‌లలో గుకేష్ వరుసగా రెండు విజయాలను నమోదు చేశాడు. అమెరికాలోని మిస్సోరిలో జరిగిన 2025 సెయింట్ లూయిస్ రాపిడ్ బ్లిట్జ్ టోర్నమెంట్‌లో గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేష్ ర్యాపిడ్ ప్రోగ్రామ్ చివరి రౌండ్‌లో టోర్నమెంట్ లీడర్ ఫాబియానో కరువానాను ఓడించి ఆశ్చర్యపరిచాడు. వరుసగా మూడో రోజు, గుకేష్ తన మొదటి మ్యాచ్‌లో 43వ ఎత్తుగడలో కేవలం 2 సెకన్ల వ్యవధిలో రెండు పాన్‌లను తప్పుదారి పట్టించి, యుఎస్‌ఎకు చెందిన లీనియర్ డొమింగ్యూజ్ చేతిలో ఓటమిని ఎదుర్కొన్నాడు. అయితే, తదుపరి అతను బలంగా పుంజుకుని, తరువాతి రౌండ్లలో అమెరికా కు చెందిన వెస్లీ సో, చివరి రౌండ్లో లీడర్ ఫాబియానో కరువానాపై వరుసగా రెండు విజయాలను నమోదు చేశాడు.

గుకేష్ కరువానా నాలుగు మ్యాచ్‌ల విజయ పరుగుకు బ్రేక్ వేసి టోర్నమెంట్‌లో అతనికి తొలి ఓటమిని అందించాడు.


एनएचपीसी NHPC

**NHPC Limited**
(A Government of India Navratna Enterprise)
Power Behind Green Power
Regd. Office: NHPC Office Complex, Sector-33, Faridabad-121003 (Haryana)
CIN No.-L40101HR1975GOI032564
Advertisement No: NH/Rectt./FTB/04/2025-26

Discover your Passion....Shape your career with NHPC

**Recruitment of Experienced Medical Officer / Field Engineers on Fixed Tenure Basis**

NHPC Limited (A Government of India Navratna Enterprise) is the largest hydropower development organization in India, with capabilities to undertake all the activities from conceptualization to commissioning of hydro projects. NHPC has also diversified in the field of Solar & Wind energy development etc. For a better overview of the Company, you are always welcome to visit our website: www.nhpcindia.com

NHPC Limited invites applications from willing and qualified Medical professionals / Field Engineers to be engaged on Fixed Tenure Basis for a period of 01 year with the provision for extension on yearly basis up to additional 02 years as per the policy. The details of vacancies and reservation requirements are as below:

| Sl. No. | Posting Location | Post | No. of Posts |
|---|---|---|---|
| 1 | Dibang Multipurpose Project, Roing, Arunachal Pradesh | Field Engineer (Civil) | 06 |
| 2 | | Field Engineer (Elect) | 02 |
| 3 | Rangit PS, Rangit Nagar, South Sikkim, Sikkim | Medical Officer | 01 |
| | | Total | 09 |

Candidates can view the detailed advertisement with post and category wise vacancy position, eligibility conditions and instructions for filling online applications by visiting Careers Section of NHPC website: http://www.nhpcindia.com. Only Online mode of application is accepted.
cbc34128/12/0004/2526

Date of Opening of online portal : 18.08.2025 (10:00 AM)
Last date of Closing of online portal : 08.09.2025 (05:00 PM)

@nhpcltd @NHPCIndiaLimited nhpclimited NHPC Limited NHPC Limited







Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14